# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

బుధవారం, జూన్ 19, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- IV నంబరు --
2

శక సంవత్సరం – 1935, జ్యేష్టం – 29

**WEDNESDAY, THE 19th JUNE, 2013**

**13 L.A. XII - II SESSION, VOL— IV No. - 2**

**29 - Jyeshtha, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీ నాదెండ్ల మనోహర్

ఉప సభాపతి : శ్రీ మల్లు భట్టి విక్రమార్క

అధ్యక్షుల పేర్ల పట్టిక : శ్రీ పి. కిష్టా రెడ్డి

శ్రీ జి. వెంకట శేషు

శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగా

రావు

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్

కార్యదర్శి : శ్రీ ఎస్. రాజ సదారాం

ఉప కార్యదర్శులు : శ్రీమతి వి.గిరిజాసుందరి

శ్రీ కె. సత్యనారాయణ రావు

శ్రీ జి. వెంకటకృష్ణ

శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు

శ్రీమతి వై. వెంకట రమణమ్మ

సహాయ కార్యదర్శులు : శ్రీ వి. నరసింహాచార్యులు

శ్రీమతి టి. సుశీల

శ్రీ జె. రామలింగేశ్వర రావు

శ్రీ హెచ్. ఎ. షఫీ

శ్రీ ఎం. విజయ రాజు

శ్రీ వి. రమేష్ కుమార్

శ్రీ పి. వి. సుబ్బారెడ్డి

శ్రీ టి. బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

శ్రీమతి టి. సత్యవేద కుమారి

శ్రీమతి ఎ. చంద్రభాగ

శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి

శ్రీమతి పి. శివదీక్ష

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(12వ సమావేశపు రెండవ సమావేశము : ఎనిమిదవ రోజు)

... ....బుధవారం, జూన్ 19, 2013

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

3. సంతాప తీర్మానాలు

4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

5. ప్రభుత్వ బిల్లు

2013, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

6. సభా కార్యక్రమము

7. ప్రకటన

సెంట్రల్‌హాల్‌లో ఇక్రిశాట్ సంస్థచే అవగాహనా సదస్సు

8. ప్రభుత్వ బిల్లు

2013, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జాతుల కమీషన్ బిల్లు (ప్రవేశపెట్టబడినది)

9. సభా కార్యక్రమము

10. ప్రభుత్వ తీర్మానము

తెలుగుదేశం సభ్యులను సభ నుంచి ఒక రోజు సస్పెండ్ చేయుట గురించి

11. సభా కార్యక్రమము (కొనసాగింపు)

12 . ప్రభుత్వ బిల్లు

2013, ఆంధ్రప్రదేశ్ బంగారుతల్లి బాలికాభ్యుదయ మరియు సాధికారత బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.11/2013) (ఆమోదించబడినది)

13. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 97 మరియు 98 నిబంధనలను తొలగించుట గురించి

14. ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

2012, ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.12/2012)

మరియు

2013, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.4/2013) (ఆమోదించబడినవి)

2013, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తి సాధకుల నమోదు (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.5/2013) (ఆమోదించబడినది)

2013, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల మరియు అనుసూచిత జాతుల కమీషన్

(సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.10/2013)

మరియు

2013, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జాతుల కమీషన్ బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం. /2013) (ఆమోదించబడినవి)

-------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**బుధవారం, జూన్ 19, 2013**

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

* * *

MR. SPEAKER: First, let me read out the different notices given for Adjournment Motions. **ఈనాటి వాయిదా తీర్మానాలు ః**

(1) రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితుల గురించి శ్రీమతి ఎ.ఉమా మాధవ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం ;

(2) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఈటెల రాజేందర్, ఇతరులు మరియు డా. నాగం జనార్దన్ రెడ్డి ఇచ్చిన వాయిదా తీర్మానం ;

(3) ఐ.ఎం.జి భారత్‌కు భూ కేటాయింపుల గురించి శ్రీమతి వై.ఎస్.విజయమ్మ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం ;

(4) ప్రాణహిత – చేవెళ్ళ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించుట గురించి శ్రీ గుండా మల్లేషు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం ;

(5) సౌదీ అరేబియాలో ఉన్న రాష్ట్ర యువతకు పునరావాసం కల్పించుట గురించి శ్రీ ఎండ్ల లక్ష్మీ నారాయణ ఇచ్చిన వాయిదా తీర్మానం ;

(6) రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రాంథాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విశ్వవిద్యాలయాలలో ఉన్న తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి శ్రీ జూలకంటి రంగారెడ్డి ఇచ్చిన వాయిదా తీర్మానం.

**పై వాయిదా తీర్మానాలన్నింటినీ తిరస్కరించడమైనది.**

ప్రస్తుతం మనం ప్రశ్నోత్తరాల సమయంలోకి వెళ్దాం.

(టిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు 'జై తెలంగాణ – జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేయసాగారు. "తెలంగాణ మంత్రులారా ఉద్యమకారుల నిర్బంధాన్ని ప్రశ్నించండి", "తెలంగాణ ఏర్పాటుకై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి", "అరెస్టులతో తెలంగాణ ఉద్యమాన్ని ఆపలేరు" "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేయాలి", "పార్టీలన్నీ తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేబూని, 'తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి' అంటూ నినాదాలు చేయసాగారు.)

(ఆ సమయంలో టిడిపి సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి "మహిళలపై దాడులు/వేధింపులు అరికట్టండి", "రాష్ట్రంలో పెరుగుతున్న బలవంతపు వసూళ్ళు, కిడ్నాపులు", "మహిళలపై పెరుగుతున్న లైంగిక వేధింపులు", "నేరాల రేసులో అగ్రస్థానంలో ఆంధ్ర ప్రదేశ్ " అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు.)

I request the Members to kindly co-operate. సభ సజావుగా జరగడానికి దయచేసి సహకరించండి. ప్లకార్డులు లోపలికి తేకూడదండి.

(టిఆర్ఎస్ సభ్యులతో పాటు బిజెపి సభ్యులు కూడా పోడియం వద్దకు వెళ్ళి "సౌదీ అరేబియాలోని నితాఖత్ బాధితులను రప్పించండి", "గల్ఫ్ బాధితులకోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి", "సౌదీ అరేబియా బాధితులకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు.)

(అదే సమయంలో వైఎస్ఆర్కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "చంద్రబాబు అక్రమాలపై విచారణ జరపాలి", "ఐఎంజి కుంభకోణంపై విచారణ జరపాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేబూని 'ఐఎంజి కుంభకోణంపైన విచారణ జరిపించాలి', 'చంద్రబాబు గారి భూభాగోతం బయట పెట్టాలి' అంటూ నినాదాలు చేయసాగారు.)

I can only appeal to the Members to kindly co-operate. This is not the way to run the august House. సభని సజావుగా జరుపుకోవడానికి దయచేసి మీరందరూ సహకరించాలి. లేకపోతే ఏ విధంగా జరుపుకోవచ్చో చెప్పండి?

(నినాదాల కొనసాగింపు)

మీ స్థానాలకు మీరు వెళ్ళి కూర్చోండి. కొద్దిసేపు నిరసన తెలిపారు, సరిపోతుంది కదా. Please go back to your respective seats.

(అంతరాయం)

I am urging all the Members to kindly show some restraint. Please resume your seats. Let us now conduct the business of the House. దయచేసి మీరందరు సహకరిస్తేనే సభా సమయాన్ని మనమందరం ఉపయోగించుకో గలుగుతాము. అనేక అంశాల పైన మాట్లాడవచ్చు. మీరు సభా సమయాన్ని ఉపయోగించుకోండి.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డిః (మైకు లేకుండా) సర్, మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః మాట్లాడండమ్మా. మీరు అనేక అంశాలపైన తప్పకుండా మాట్లాడవచ్చు. విస్తృతంగా మాట్లాడడానికి పద్దులపైన చర్చ జరుగుతోంది. ఆ సమయాన్ని ఉపయోగించుకోండి.

(టిఆర్ఎస్ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

(పోడియం వద్దనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ సభ్యులు 'విచారణకు - భయమెందుకు', 'ఐఎంజి కుంభ కోణాలపై విచారణ చేయాలి' అంటూ నినాదాలు చేయసాగారు.)

Now, the House is adjourned for half an hour.

**(ఉదయం గం.09.08 ని.లకు సభను గౌరవ సభాపతి అరగంట పాటు వాయిదా వేశారు.)**

ఉ.10.10

(విరామనంతరం సభ తిరిగి ఉ. 10.10 ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'చంద్రబాబు అక్రమాలపై విచారణ జరపాలి', 'ఐఎంజి కుంభకోణంపై విచారణ జరపాలి', 'ఐఎంజి వ్యవహారం బయట పెట్టాలి', అని వ్రాసి ఉన్న ప్లకార్డులతో పోడియం వద్దకు వచ్చి 'బాబు జమానా అవినీతి ఖజానా', 'దొంగలైన మంత్రులు దొంగలు కాకపోరు', 'ఐఎంజి వ్యవహారం బయట' పెట్టాలి అంటూ నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: You can not obstruct like this. Please don't obstruct like this.

(అదే సమయంలో టిఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు చేబూని 'జై తెలంగాణ, జై జై తెలంగాణ' అంటూ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేసారు.
'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి', 'అరెస్టులతో తెలంగాణ ఉద్యమాన్ని ఆపలేరు', 'పార్టీలన్నీ తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలి',
'తెలంగాణ మంత్రులారా ఉద్యమకారుల నిర్బంధాన్ని ప్రశ్నించండి', 'అణిచివేత, సాచివేత, దాటివేత, ఇవేనా మీ మూడు రంగుల పార్టీ విధానం' 'అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి, 'జై తెలంగాణ, జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేయసాగారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం –1)

MR.SPEAKER: All the questions are deemed to have been answered (101 (6402), 102 (5850), 103 (5923), 104 (6122), 105 (6196), 106 (6016), 107 (6330), 108 (6298), 109 (6385) & 110 (6369) ) and, papers included in the agenda also have been laid.

## సంతాప తీర్మానాలు

1. This House places on record its deep sense of sorrow at the demise of Sri Majji Narayana Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

2. This House places on record its deep sense of sorrow at the demise of Sri Pinnamaneni Koteswara Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

3. This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Anji Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

4. This House places on record its deep sense of sorrow at the demise of Sri Ch. Vittal Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

5. This House places on record its deep sense of sorrow at the demise of Smt. P.J. Amrutha Kumari, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

6. This House places on record its deep sense of sorrow at the demise of Sri Kinjarapu Yerran Naidu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy of the 12th Annul Report of the Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2011-12, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.

2. A copy in each of the 52nd and 53rd Annual Reports and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the years 2009-10 and 2010-11, as required under Section 31 (1) of the Warehousing Corporation Act, 1962.

(టిఆర్ఎస్ సభ్యులతోపాటు బిజెపి సభ్యులు కూడా పోడియం వద్దకు వచ్చి 'సౌదీ అరేబియాలో నితాఖత్ బాధితులను రప్పించండి', 'గల్ఫ్ బాధితులకోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి', 'సౌదీ అరేబియా నుంచి బాధితులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి', అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాలు చేయసాగారు)

(కొందరు బిజెపి సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి 'తెలంగాణ విద్యార్థులు, యువత బలిదానాలకు పాల్పడవద్దని అసెంబ్లీలో తీర్మానం చేస్తే బలిదానాలు చేసుకున్న వారి ఆత్మశాంతికి నివాళులర్పిస్తూ రెండు నిమిషములు మౌనం పాటించాలని స్పీకర్ గారికి, ముఖ్యమంత్రి గారికి, ప్రధాన ప్రతిపక్షం నేతలకు సభలోని గౌరవసభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము' అని వ్రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించసాగారు.)

(అదే సమయంలో టిడిపి సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి 'మహిళలపై పెరుగుతున్న దాడులు/వేధింపులు', 'రాష్ట్రంలో పెరుగుతున్న బలవంతపు వసూళ్ళు, కిడ్నాపులు, 'రాష్ట్రంలో మహిళలకు

రక్షణ కల్పించాలి' 'నేరాల రేసులో అగ్రస్థానంలో ఆంధ్ర ప్రదేశ్' అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ, 'చెట్టుమీద కొంగలు *** • 'కుంభకోణాలపై విచారణ జరిపించాలి' అంటూ నినాదాలు చేయసాగారు.)

SPEAKER: I can only appeal to all the members, సభ సజావుగా జరగడానికి సహకరించండి, అనేక అంశాలపైన విస్తృతంగా చర్చించుకోవచ్చు. పద్దుల చర్చలపై పాల్గొని అనేక అంశాలపైన మాట్లాడవచ్చు. దాన్ని ఉపయోగించుకోండి. I request the Minister for Cooperation to move the Government Bill.

## ప్రభుత్వ బిల్లు

## 2013, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

**(ప్రవేశపెట్టబడినది)**

SRI KASU VENKATA KRISHNA REDDY: I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2013"

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2013"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

(Interruptions)

All the Members are requested to cooperate with the Chair. Now, I request the Floor Leaders of all the Parties to please attend the meeting in my chamber.

Now the House is adjourned for half an hour.

(The House then adjourned at 10.19 a.m. to meet again after half an hour)

• Expunged as ordered by the Chair

ఉ.11.40

(The House re-assembled at 11.46 a.m. with the Hon’ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమము

(Members belonging to YSRCP and TRS Party started raising slogans and rushed to the podium)

(పోడియం వద్ద ఉన్న ‘ వైఎస్ఆర్‌సిపి’ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని ‘ ఐఎంజి కుంభకోణంపై విచారణ జరపాలి ’ అంటూ నినాదాలు చేయసాగారు )

(పోడియం వద్ద ఉన్న ‘ టిఆర్ఎస్ ’ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని ‘ అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి ’ అంటూ నినాదాలు చేయసాగారు )

MR.DEPUTY SPEAKER: I have a small announcement to make. I request all of you to resume your seats.

(పోడియం వద్ద ఉన్న సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

I have a small announcement to make. Please co-operate and resume your seats. Let me make an announcement. దయచేసి కోఆపరేట్ చేయండి.

(పోడియం వద్ద ఉన్న ‘ టిఆర్ఎస్ ’ సభ్యులు ‘ అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి ’ అంటూ నినాదాలు చేయసాగారు )

I request all the Members to please co-operate with the Chair. I request all the Members to resume your seats. I have a small announcement to make.

(INTERRUPTIONS)

Minister for Legislative Affairs, please make an appeal. దయచేసి అందరూ తమ తమ సీట్లలో కూర్చోండి.

(INTERRUPTIONS)

ఉ.11.50

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులందర్నీ కోరేదేమంటే, రెండు రోజుల్లో డిమాండ్స్‌పై చర్చను పూర్తి చేసుకొని అప్రాప్రియేషన్ బిల్‌ని పాస్ చేసుకోవాల్సి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులను ఏ విధంగా కేటాయించడం జరిగిందో మనందరికీ తెలుసు. ఈ శాసనసభలో ఒక కొత్త ఒరవడి

తీసురావాలన్న ఉద్దేశ్యంతో స్థాయీ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీలు ఇచ్చిన నివేదికలపై చర్చించడానికి అవకాశం ఇవ్వకుండా ప్రతిపక్షాలు ఈ విధంగా చేయడం చాలా బాధాకరం. ఇంత పెద్ద బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టాం. సభ్యులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోడానికి, వారు తగిన సూచనలను ఇవ్వడానికి ఈ ప్లాట్‌ఫామ్‌ని ఉపయోగించుకోకుండా, కేవలం రాజకీయ పరంగా వారు చేస్తున్న ఈ కార్యక్రమాలను ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.

భారతీయ జనతా పార్టీ వారు నితాఖత్ యాక్ట్ గురించి 'సౌదీ అరేబియా' చట్టం గురించి చెప్పారు. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో చర్చించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం గానీ సౌది అరేబియాలో ఉంటున్న మన రాష్ట్ర వాసుల గురించి చర్యలు తీసుకొంటోంది. మీరు ఇచ్చిన ఆదేశానుసారం, శాసన సభ జరుగుతున్న తరుణంలో రేపు ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశాన్ని తప్పకుండా ఏర్పాటు చేసి, దానిపై చర్చించి మేము తీసుకొంటున్న చర్యలేమిటో చెప్పి, వారు ఇచ్చే సూచనలను కూడా తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. 7 డిమాండ్స్‌ని ప్రజంట్ చేయడం జరిగింది, 8వ సెట్ ఆఫ్ డిమాండ్స్ రేపు రెయిజ్ కాబోతోంది. వీటి విషయమై తప్పకుండా చర్చ జరగాలని కోరుతున్నాను. అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : గౌరవ సభ్యులంతా దయచేసి ఆలోచించండి. మన రాష్ట్రానికి సంబంధించినటువంటి కొన్ని లక్షల మంది ప్రజానీకం గల్ఫ్‌లో ఉన్న వారు ఇబ్బంది పడడం జరుగుతోంది ఈ విషయాలను గుర్తు పెట్టుకోండి. గౌరవ సభాపతి గారి ఛేంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కోరిన మేరకు ప్రభుత్వం స్పందించినట్లు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు మాట్లాడారు. దయచేసి సహకరించండి. నేను ఒక ప్రకటన కూడా చేయాల్సి ఉంది. దయచేసి సహకరించండి. I request all the Members to co-operate.

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ (కార్మిక మరియు ఉపాధి కల్పనా శాఖా మంత్రి): అధ్యక్షా, నేను అప్పీల్ చేస్తాను. తెలుగుదేశం, టి.ఆర్.ఎస్. సభ్యులను కోరేదేమంటే, సభలో ప్రధానమైన అంశాలు చర్చకు రావాల్సి ఉంది. 'ఐ.ఎమ్.జి ' అంటే తెలుగుదేశం పార్టీ వారు ఎందుకు భయపడుతున్నారో నాకు తెలియడం లేదు. ఐ.ఎమ్.జి.పై వారు డిమాండ్ చేస్తున్నారు. సభలో చర్చించుకొందాం. తెలుగుదేశం పార్టీ వారు వారిని (వై.ఎస్.ఆర్.సి.పి), వై.ఎస్.ఆర్.సి.పి వారు వీరిని (తెలుగుదేశం) అనుకొంటున్నారు. 'చేపల మార్కెట్‌లో ఏమనుకొంటారంటే, నేను బెటర్ వీరి కంటే' అని అనుకొంటారు. అందుకని నేను చెప్పే విషయం ఏమంటే, ఐ.ఎమ్.జి.పై ఏదైనా ఉంటే చెప్పండి. 'ఐ.ఎమ్.జి ' అంటే తెలుగుదేశం పార్టీ వారు ఎందుకు భయపడుతున్నారు?

తెలంగాణా విషయమ్మై మీటింగ్స్ జరుగుతున్నాయి. తెలంగాణా విషయమ్మై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందని చెపుతున్నారు. నిర్ణయం తీసుకొనే వరకు అందరూ ఓపికతో ఉండాలి. సభ సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని సభ్యులందర్ని మీ ద్వారా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: I once again request all of you to please co-operate.

(INTERRUPTIONS CONTINUED)

Now, the House is adjourned to meet at 1.00 p.m.

(The House then adjourned at 11.54 a.m.)

**మ. 1.30**

(విరామానంతరం సభ మరల మధ్యాహ్నం 1.35 గంటలకు సమావేశమయింది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

## సభా కార్యక్రమము

సభ ప్రారంభం కాగానే తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్లకార్డులు పట్టుకుని "జై తెలంగాణా......... " జై తెలంగాణా........... " అని గట్టిగా నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు.

అదే సమయంలో కొంత మంది వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులు ప్లకార్డులు పట్టుకుని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి "ఐఎమ్‌జి *** • బైట పెట్టాలి........" "ఐఎమ్‌జి *** బైట పెట్టాలి............ " అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు.

తెలుగు దేశం పార్టీ సభ్యులు కూడా కొంత మంది "2006లోనే రద్దైన ఐఎమ్‌జి భూములు" అని రాసివున్న ప్లకార్డులను తమ స్థానాలలో నిలబడి ప్రదర్శించారు.

MR. DEPUTY SPEAKER: Please resume your seats. I request the Members to please resume their seats దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి. సభలో ఈ రోజు చర్చించాల్సిన అంశాలు, చేపట్ట వలసిన కార్యక్రమాలు చాలా వున్నాయి. I request all the Members to please resume their seats.

---

• Expunged as ordered by the Chair

(పోడియం వద్ద వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ మరియు వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులచే నినాదాలు కొనసాగింపు.........)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగానికి వుపయోగపడే ఒక ప్రకటన సభలో చేయవలసి వుంది. సభ్యులను దయచేసి సహకరించాలని కోరుతున్నాను. సభ్యులంతా దయచేసి కూర్చోవలసిందిగావిజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి వుపయోగపడే అంశాలకు సంబంధించిన ఒక ఫోటో ఎగ్జిబిషన్‌ను గౌరవ సభాపతి గారు ఇక్రిశాట్ వారి ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యులు దయచేసి సహకరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

## ప్రకటన

### సెంట్రల్‌హాల్‌లో ఇక్రిశాట్ సంస్థచే అవగాహనా సదస్సు

వ్యవసాయ రంగంలో నూతన పద్దతులు, భూ సంరక్షణ మరియు శాస్త్రీయ నీటి వినియోగం అనే అంశాలపై ఇక్రిశాట్‌కు సంబంధించిన వ్యవసాయ శాస్త్రవేత్తలచే గౌరవ సభ్యులకు అవగాహనా సదస్సు ఈ రోజు అనగా 19.06.2013 మధ్యాహ్నం ఈ సభ వాయిదా పడిన వెంటనే సెంట్రల్ హాలులో ఏర్పాటు చేయబడినది. గౌరవ సభ్యులందరూ దయచేసి ఈ కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా కోరుతున్నాను.

I request the Minister for Finance to move the motion for leave to introduce the A.P. State Commission for Scheduled Tribes Bill, 2013.

## ప్రభుత్వ బిల్లు

### 2013, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జాతుల కమీషన్ బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI ANAM RAMNARAYAN REDDY (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

" That leave be granted to introduce the A.P., State Commission for Scheduled Tribes Bill, 2013 "

MR.DEPUTY.SPEAKER: Motion moved. The question is:

" That the A.P. State Commission for Scheduled Tribes Bill, 2013 be introduced"

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

(పోడియం వద్ద వున్న వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు. )

The House is adjourned to meet again at 5.00 pm today.

(The House then adjourned at 1.38 p.m., to meet again at 5.00 p.m.)

(సభ తిరిగి సా.5.00 గంటలకు ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

(ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అసెంబ్లీలో తెలంగాణా తీర్మానం ప్రవేశ పెట్టాలి అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ జై తెలంగాణా, జై జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(వైఎస్ఆర్సిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి బిల్లీ – ఎలకా ***• ఐఎమ్జి కేసుల్లో చంద్రబాబుపై విచారణ చేయాలి అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(టిడిపి సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి 2006లోనే రద్దు అయిన ఐఎమ్జి భూములు, ఐఎమ్జిపై కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్లు వేసిన కేసులను హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేసింది, రాష్ట్రంలో విఫలమైన శాంతిభద్రతలు అనే ప్లకార్డులు సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః It is very sad. దయచేసి సహకరించండి. ప్రభుత్వం సాయంత్రం సభ జరపడానికి మంచి అవకాశం కల్పించిందని సభ్యులుగా సహకరించాలి. రాష్ట్ర ప్రజలందరి తరపున చర్చించవలసిన బాధ్యత సభ్యులందరిపై ఉంది.

(వైఎస్ఆర్సిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి బిల్లీ –ఎలకా బాబు చోర్, ఐఎమ్జి కేసుల్లో చంద్రబాబుపై విచారణ చేయాలి అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(అంతరాయం.)

దయచేసి సభా సాంప్రదాయాన్ని కాపాడండి. సభా సమయాన్ని వృధా చేయకండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

• Expunged as ordered by the Chair

( అంతరాయం)

I am appealing to all the Members to please resume your seats. ఇది సరైన సాంప్రదాయం కాదు. Please cooperate with the Chair to execute the business of the House.

(Interruptions)

The House is adjourned for half an hour.

(The House then adjourned at 5.07 p.m. to meet again after half an hour)

సా 5.40

(విరామానంతరం సభ సాయంత్రం 5.46 గంటలకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

(సభ ప్రారంభమవగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి ***• "ఐయంజి బాబు - చంద్రబాబు",*** "జై తెలంగాణా, "జై, జై, తెలంగాణా" అంటూ నినాదాలు చేశారు)

MR. SPEAKER: Please resume your seats. ఇది మంచి సాంప్రదాయం కాదు. దయచేసి సహకరించండి. సభాగౌరవాన్ని కాపాడుదాం. Please co-operate.

(ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు "అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి" అంటూ నినాదాలు చేశారు)

ఇది మంచి సాంప్రదాయం కాదు. దయచేసి సహకరించండి. Please go back to your seats. I am appealing to all the Members.

(INTERRUPTIONS)

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను అన్ని పక్షాల నాయకులకు, సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభ సజావుగా జరగడానికి అందరూ సహకరించాలి. అనేక సమస్యలపై చర్చించాలని మనం బిఏసిలో అనుకున్నాము. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నా ఈ విధంగా

• Expunged as ordered by the Chair

అడ్డుతగలడం, సభాసమయాన్ని వృధా చేయడం సరైనది కాదు. అనేక సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉంది. వాళ్ల దగ్గర నుండి సలహాలు, సూచనలు తీసుకోవాలనుకున్నాము. సభ సజావుగా జరగడానికి అందరూ సహకరించాలి. ప్రభుత్వానికి సంబంధించిన అనేక బిల్లులపై చర్చ జరగవలసి ఉంది. నిన్న సాయంత్రం 7 బిల్లులపై చర్చించుకొని పాస్ చేసుకున్నాము. మరొక అయిదు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వాటిపై చర్చించి పాస్ చేసుకోవలసిన అవసరం ఉంది. దయచేసి సహకరించాలని అందరినీ కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దయచేసి సభాసమయాన్ని ఉపయోగించుకోండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Please go back to your seats.

(INTERRUPTIONS)

సా.5.50

(ఐఎమ్‌జి కుంభకోణంపై విచారణ జరపాలి, ఐఎమ్‌జి బాబు-చంద్రబాబు, చోర్ చోర్- బాబూ చోర్ అని వైఎస్ఆర్‌సిపి సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు జై తెలంగాణా అని నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

## ప్రభుత్వ తీర్మానము

### తెలుగుదేశం సభ్యులను సభ నుంచి ఒక రోజు సస్పెండ్ చేయుట గురించి

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, సభను సజావుగా జరపడానికి ప్రభుత్వ పరంగా అనేక విజ్ఞప్తులు తమరి ద్వారా చేసినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజానీకానికి సరైన పరిపాలన ద్వారా అందించాలనే ఉద్దేశంతో బాధాకరమైనప్పటికీ ఈరోజు తప్పని పరిస్థితుల్లో ఈ మోషన్ మూవ్ చేయవలసి వస్తున్నది.

MR. SPEAKER: Now, I request the Minister for Finance to move the motion.

SRI ANAM RAMA NARAYANA REDDY: Sir, I beg to move:

"That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the Service of the House for one day."

**Sarvasri/Smt.**

1) A.Amarnath Reddy
2) Golla Babu Rao
3) Mekapati Chandrasekhar Reddy
4) Bhumana Karunakar Reddy
5) Dharmana Krishna Das
6) N. Prasanna Kumar Reddy
7) Kapu Ramachandra Reddy
8) Pinnelli Ramakrishna Reddy
9) Bhuma Shobha Nagi Reddy
10) G.Srikanth Reddy
11) Balineni Srinivasa Reddy
12) Sri K.Srinivasulu
13) G. Aravinda Reddy
14) M. Bikshapathy
15) K. Eashwar
16) Gampa Goverdhan
17) Tanneru Harish Rao
18) Jupalli Krishna Rao
19) N.Odelu
20) Dr.T.Rajaiah
21) Jogu Ramanna
22) Chennamaneni Ramesh
23) P.Srinivasa Reddy
24) K. Taraka Rama Rao
25) K.Vidyasagar Rao

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker may be suspended from the Service of the House for one day."

**Sarvasri/Smt.**

1) A.Amarnath Reddy
2) Golla Babu Rao
3) Mekapati Chandrasekhar Reddy
4) Bhumana Karunakar Reddy
5) Dharmana Krishna Das
6) N. Prasanna Kumar Reddy
7) Kapu Ramachandra Reddy
8) Pinnelli Ramakrishna Reddy
9) Bhuma Shobha Nagi Reddy
10) G.Srikanth Reddy
11) Balineni Srinivasa Reddy
12) Sri K.Srinivasulu
13) G. Aravinda Reddy
14) M. Bikshapathy
15) K. Eashwar
16) Gampa Goverdhan
17) Tanneru Harish Rao
18) Jupalli Krishna Rao
19) N.Odelu
20) Dr.T.Rajaiah
21) Jogu Ramanna
22) Chennamaneni Ramesh
23) P.Srinivasa Reddy
24) K. Taraka Rama Rao
25) K.Vidyasagar Rao

(Pause)

The Motion was adopted and the Members named were suspended from the service of the House for one day.

MR. SPEAKER: I request the suspended Members to please leave the House. I request the Members named to please leave the House. Yes, please leave the House. I request the Members to please co-operate.

(At that juncture, the Hon'ble Members who were suspended from the service of the House were carried out by the Marshals.)

(విచారణ జరపమంటే సస్పెండ్ చేస్తారా, దొంగల్ని పట్టుకోమంటే సస్పెండ్ చేస్తారా, ప్రభుత్వ ద్వంద్వ వైఖరి నశించాలి, ప్రభుత్వ కుమ్మక్కు రాజకీయాలు నశించాలి అని వైఎస్ఆర్‌సిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

సా.6.00

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

SRI P ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, with anguish, I would like to make a submission to you.

Sir, the indignity of suspension has been used against our Members. My question is; why is it that the same action has not been initiated in the morning itself? Sir, we have to run this House in a civilized manner. Sir, despite personal allegations levelled against me, I was not given an opportunity to make my submission. I was not given an opportunity despite the fact that some Members used my name.

Sir, we want probity in public life. When probity in public life is not there, this whole exercise becomes an exercise in futility. Sir, I should have been given an opportunity to explain my stand. Sir, I was accused on record not only by the Minister in the Government but also by a Member of the Ruling Party. I have not been given an opportunity to explain myself, despite the fact I had I brought the same to the notice of the Chair.

Sir, we are all elected by the people. We are here to protect the interests of the people and bring to the notice of this august House their problems, with a firm hope that the Government of the day will act on them. But when the Government of the day gets cold feet and does not act in the manner required and goes into petty political presentations in this august House, then it would result in taking the House for a ride. Sir, then it would cut extremely a sorry figure among the people of the State.

Sir, we are democrats. We are expected to protect our Constitution and the Constitution makes the Government accountable to this august House. Sir, but where is that accountability? From the day when the session was started, it was going on like this. Sir, now the Government requires legislation, the indignity of suspension was used against our Members, so as to make the legislation to go through. But rest of the business was left to God. Sir, is it not our responsibility to see that other items of business should also get transacted in the House? Is it not the responsibility of the Leader of the House, the Hon'ble Speaker, the Leader of the opposition and also the Floor Leaders, to get the business carried out in this august House?

Sir, we have to run this House and run it in the interests of the people of this State. Sir, we cannot be mere witnesses to the loot of our treasury and also public funds. Law and order has completely collapsed. Sir, we have seen situations which make us believe that Hyderabad City now looks like Kabul; a war torn city.

(Interruptions from Treasury Benches)

Sir, this is how we are going. Sir, this Government cannot be appreciated by any reasonable person. Why this Government is delaying its actions? This also has to be explained. Sir, in fact any democrat will have to protest. This is the way that the Government is functioning. We are protesting continuously on this and we will continue to protest as long as this Government behaves irresponsibly and without accountability. Sir, the Government owes a collective responsibility to this august House and through it to the people of the State. It is necessary to know that we all have sworn by the Constitution.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః తెలుగులో మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః చెప్పడానికి మాకు అవకాశమివ్వండనే వారు చెప్పేది.

శ్రీ పి.అశోక్ గజపతిరాజుః అయ్యా, తెలుగులో మాట్లాడండి అంటారు. అయ్యా, నా తెలుగు ముఖ్యమంత్రి గారి తెలుగులా వుంటుంది గనుక నేను మాట్లాడటం లేదు. అంతకన్నా వేరే ఏం లేదు. తెలుగులో మాట్లాడగలుగుతాను గానీ మాట్లాడను. కానీ, ఆ స్థాయిలో తెలుగు భాషని చంపాలనే ఉద్దేశం కాదు. దయచేసి అర్థం చేసుకోండి. ఈ సభని సక్రమంగా.....

(సభలో నవ్వులు)

MR.SPEAKER: Kindly have some restraint.

శ్రీ పి.అశోక్ గజపతిరాజుః సార్, అన్ని రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారు. బాధపడని సెక్షన్ అంటూ మాకు కనిపించడం లేదు. మా అదృష్టమనండీ, దురదృష్టమనండీ. ఎప్పుడు మేం మాట్లాడినా అటు నుండి స్పాంటేనియస్‌గా రన్నింగ్ కామెంట్రీ చేస్తుంటారు. గాడ్ బ్లెస్ యు. అంతకన్నా నేను చెప్పేదేమీ లేదు. సార్, మా నిరసన తెలుపుతున్నాము. తీవ్ర నిరసన తెలిపి...

(వాకౌట్ చేయండి అని అధికార పక్ష సభ్యులు అనసాగారు)

సార్, కొందరు వాకౌట్ చేయండని అంటున్నారు, మరి కొందరు కూర్చోండని అంటున్నారు. మేం మాత్రం కూర్చుని, we will see that you are accountable to this August House.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాద్-అర్బన్)ః అధ్యక్షా, ఎన్నికల్లో తెలంగాణా విషయంలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి వుంటామని చెప్పి....

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: Let the Member complete his speech.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణః అధికారంలోకి వచ్చిన తరువాత శాసన సభలో తీర్మానం చేయండని సంవత్సరాల తరబడి పట్టుబడుతున్నా కూడా ఆ విషయంలో తీర్మానం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోగా, సస్పెన్షన్ల పేరుతో ప్రజల గొంతులు నొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు గాను తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

( భారతీయ జనతా పార్టీ సభ్యులు  సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, దురదృష్టవశాత్తూ గత మూడు సంవత్సరాల నుండి సభ నడవని పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ తరువాత ఇదొక

యూనిక్ ఈవెంట్‌గా చరిత్రలో మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. కారణాలేమైనా ఈ సభ నడవక పోవడమనేది ఆంధ్ర రాష్ట్ర ప్రజల దురదృష్టంగా భావిస్తున్నాము. కారణమేమంటే ఇవాళ ప్రజలందరూ మనవైపు చూస్తున్నారు. ఇవాళ సభలో జరుగుతున్న పరిణామాలు గాని, బయట గాని, ఇక్కడ గాని ఒక్కొక్క శాసన సభ్యుడు... నేను ఎవర్నీ అగౌరవపరచడం లేదు, ఎవరికీ పేరు పెట్టడం నా ఉద్దేశం కాదు. అనేక పదాలు వాడుతూ, అన్‌పార్లమెంటరీ ల్యాంగేజ్‌లో ***• అనుకోవడం చాలా విచారకరం, బాధాకరం. కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు సైతం కొన్ని పద్ధతులు పాటిస్తారు.

MR.SPEAKER: All that has not gone on record Sambasiva Rao garu.

(అంతరాయం)

శ్రీ కె. సాంబశివరావుః అది బయట, ఇది అసెంబ్లీ. బయటకి, అసెంబ్లీకి తేడా తెలియకపోతే మేం ఏం చెప్పాలి? బయటైనా తప్పే. బయట వేరు, అసెంబ్లీ వేరనే విషయం కొద్దిగా తెలుసుకోండి. శాసన సభలో కొన్ని పద్ధతులుంటాయి, కొన్ని సాంప్రదాయాలుంటాయి. అవి తెలుసుకోవాలి.

సా.6.10

(అంతరాయం)

ఇటువంటి సైడ్ కామెంట్ల వలన ఈ సభ ఇలా అయిపోయింది. కనీసం ఎదుటి వ్యక్తి ఏమి చెబుతున్నాడో వినడానికి కూడా ఓపిక లేని పరిస్థితి ఉండటం వలన ఈ సభ ఇలా మారింది. చరిత్రలో ఈ సభ ఇలా నిలబడిపోతుంది. చివరికి ప్రజల్లో కూడా ఈ సభ పట్ల విశ్వాసం పోతోంది. ఎమ్మెల్యేల పట్ల విశ్వాసం లేదు. ఇదంతా ఒక ఆటవిడుపులాగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఈ రోజు మీరు ఫర్మ్‌గా యాక్ట్ చేశారు. కానీ ఇక్కడ దీనిని రెండు అంశాలుగా విడదీసి చూడాలని కోరుతున్నాను. తెలంగాణాకు సంబంధించిన అంశంలో ఈ ప్రభుత్వ వైఫల్యమే తెలంగాణా అంశం పైన యాజిటేషన్ చేసే వైపు మమ్మల్ని తీసుకువెళ్లిందని మేము భావిస్తున్నాము. కమ్యూనిస్ట్ పార్టీగా సభ నడవాలని, సభ నడిస్తే మా ప్రజా సమస్యలను వ్యక్తం చేయాలనే భావనతో మేము ఆ యాజిటేషన్‌లో పాల్గొనలేదు. కానీ మేము కూడా తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినట్లుగా భావిస్తున్నాము. దాని వల్లనే ఇటువంటి పరిస్థితులు తలెత్తాయి. రెండవది ఈ సస్పెన్షన్ అనేది, మా ఆందోళన మేము చేసినా ఈ సభ నడవడానికి మీ పద్ధతుల్లో మీరు, ఇదే పద్ధతిని ఇంతకు ముందు కూడా కొనసాగించినా, మేము ఒకసారి విలేకర్ల సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. స్పీకర్ గారు గానీ సభా నాయకుడు గానీ వాళ్ల పద్ధతిలో వాళ్లను సభను నడపనీయండి. మమ్మల్ని ఎందుకు సస్పెండ్ చేశారనే విషయాన్ని గురించి

• Expunged as ordered by the Chair

మేము బయట చెప్పుకుంటామని చెప్పడం జరిగింది. అందువలన ఈ రోజు సస్పెన్షన్‌కి ప్రధాన కారణం ఈ ప్రభుత్వమని మేము భావిస్తున్నాము.

రెండవ అంశం ఏమంటే ప్లకార్డులను ప్రదర్శించడం, చీటికీ మాటికీ పోడియం దగ్గరకు వెళ్లడం. ఏదో ఒక సీరియస్ ఇష్యూ ఉన్నప్పుడు అక్కడకు రావడంలో అర్థం ఉంది. అలా కాకుండా నువ్వు దొంగంటే నువ్వు దొంగని తిట్టుకోవడం కోసం, ఈ పద్ధతిని ఇలా ఎలా చేస్తూ పోతే అసలు ఈ సభకు గౌరవం ఉంటుందా? మర్యాద ఉంటుందా? ఈ సభ పట్ల ప్రజలకు విశ్వాసం ఉంటుందా? ఈ మూడు సంవత్సరాల కాలంలో ప్రజాధనం ఎంత వృధా అయ్యిందనేది ఒక పాయింట్‌గా తీసుకుంటే, ప్రజలకు సేవ చేయడానికి అవకాశం ఉన్న ఈ సభ - ప్రజలకు సేవ చేయలేని పరిస్థితుల్లో చీకటి సభగా మారిపోయిందని తెలియజేస్తూ ఇటువంటి పరిస్థితులు తలెత్తడం పట్ల విచారం, నిరసనను తెలియజేస్తూ నేను కూర్చుంటున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఈ రెండవ విడత శాసన సభ సమావేశాలు ప్రారంభమైన తర్వాత మీరు బీఏసీ సమావేశానికి ఫ్లోర్ లీడర్లను పిలిచారు. అప్పుడు మేము చెప్పాము. అనేక పార్టీలకు సంబంధించిన వాళ్లం సభలో ఉన్నాము. సంఖ్య రీత్యా ఎక్కువ తక్కువ ఉండొచ్చు. ఎవరి పొలిటికల్ ఎజెండా వారికి ఉంది. ఆ పొలిటికల్ ఎజెండాలను, అంశాలను కాస్త ప్రక్కకు పెట్టి ఈ రోజు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్నాయి. వాటి పైన మాట్లాడుకోవడం అవసరమని చెప్పడం జరిగింది. కానీ మళ్లీ ఎవరి రాజకీయ ఎజెండాను వాళ్లు ముందుకు తీసుకొచ్చి, ప్రతి రోజు సభలో అదే ప్రధానంగా రావడం, సభను వాయిదా వేయడం జరుగుతోంది. మీరు ఎంతో ఆసక్తితో స్థాయీ సంఘాలను ఏర్పాటు చేశారు. ఆ స్థాయీ సంఘాల వారు రిపోర్టులను కూడా సభకు సమర్పించారు. ఇప్పటి వరకు ఒక్క డిమాండ్ మీద కూడా మనం మాట్లాడుకోలేకపోయాము, ప్రజా సమస్యల గురించి చర్చించలేకపోయాము. ఈ రోజు ఉదయం కూడా తమరు పిలిచినప్పుడు మేము చెప్పడం జరిగింది. సభ నడవాలి సార్, సభను మీరు నడిపించాలని తమరికి ప్రభుత్వానికి కూడా చెప్పడం జరిగింది. చివరికి మధ్యహ్నం కూడా సెషన్ మొత్తాన్ని వాయిదాలు వేస్తూ, ఇప్పుడు ఎవరైతే సభను అడ్డుకుంటున్నారో వారిని సస్పెండ్ చేసి బయటకు పంపించారు. ఈ పని ఉదయమే చేసుంటే అప్పుడు టేకప్ చేయాల్సిన బిజినెస్ మొత్తం నడిచేది కదా! ఉదయం ఎందుకు సస్పెండ్ చేయలేదో - ఇప్పుడు ఎందుకు సస్పెండ్ చేశారో మాకు అర్థం కావడం లేదు.

(బిల్లుల కోసం అని టీడీపీ పార్టీ సభ్యులు అన్నారు)

మాకు బాధ అనిపించేదేమంటే, ఈ పని చేయాలని మీరు నిర్ణయం తీసుకున్నప్పుడు, ఉదయమే ఈ పని చేసుంటే, ఉదయం టేకప్ చేయాల్సిన బిజినెస్ మొత్తం నడిచేది కదా! అంటున్నాము. అందులో తప్పేముంది. ఉదయం ఎందుకు సస్పెండ్ చేయలేదు? ఇప్పుడు బిల్లులు ఉన్నాయి కాబట్టి సస్పెండ్ చేశారు. ఇటువంటి నిర్ణయం ఏదైనా తీసుకుంటే ఒక రోజు మొత్తం ఉపయోగపడే విధంగా తీసుకుంటే మంచిది. ఇట్లా తీసుకోవడం వలన కొంచెం బాధ అనిపిస్తుంది. మా నిరసనను కూడా వ్యక్తం చేస్తూ కూర్చుంటున్నాను.

MR.SPEAKER: We will go into the Government Bill. We will give first priority to that.

( తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

**మ**రలా ఇంకొక సారి ప్రొటెస్ట్ ఎట్లా చేస్తారండీ? సస్పెన్షన్ పైన వివిధ పార్టీల నాయకులకు అవకాశం కల్పించినప్పుడు అశోక్ గజపతి రాజు గారికి అవకాశం ఇచ్చాము. ఆయన ప్రొటెస్ట్ చేశారు. మళ్లా మీరు ప్రొటెస్ట్ అంటే ఎట్లా? What is this? Let us move into the business of the House.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్ ః (మైక్ లేకుండా) ప్రజల ఎజెండా వదిలేసి ప్రభుత్వ ఎజెండా ముఖ్యమా సార్. ఈ ప్రభుత్వానికి ప్రజల ఎజెండా పట్టడంలేదు.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి ః (మైక్ లేకుండా) అది మొత్తం ప్రభుత్వ ఎజెండా కూడా కాదు – కిరణ్ గారి ఎజెండా.

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): اسپیکر صاحب! شکریہ آپ کا چانس دینے کا۔ یہاں پچھلے اتنے دن سے اسمبلی چل رہی ہے، لیکن ہم بالکل خاموش بیٹھے ہوئے ہیں۔ ہم کب تک اس طرح سے خاموش بیٹھے رہنا؟ جب کھلاڑی اپنا کھیل ختم کرکے واپس ہوتے ہیں تو spectators جو galleries میں بیٹھے ہوتے ہیں، very good, very good کہتے ہوئے cheers کرتے ہیں، لیکن ہم یہاں کچھ نہیں بول سک رہے ہیں، گونگوں کی طرح بیٹھے ہوئے ہیں۔ جب بھی آپ کو بلس پاس کرنا ہوتا ہے تو آپ گڑبڑ کرنے والوں کو باہر پھینک دیتے ہیں، آج بھی بلس پاس کرنے کے لئے یہی ایکشن لیا گیا۔ اگر یہی اقدام پہلے لیا جاتا تو اچھا ہوتا۔ آج law and order پر discussion نہیں ہوا، water problem پر discussion نہیں ہوا، Minorities Welfare پر discussion نہیں ہوا، ہم کسی بات پر بھی اسمبلی میں discussion نہیں کرسک رہے ہیں، جبکہ ہم آج ایسے کئی مسائل ومشکلات کا سامنا کررہے ہیں۔ یہاں پر دو پارٹیوں والے آپس میں لڑتے ہیں، اور پھر پریس گیلری جاکر بیان دیتے ہیں جس کی خبر اخبارات میں آجاتی ہے۔ صاحب! آپ ہمارے لئے کچھ کیجئے، اسمبلی میں بولنے کا ہم کو موقع دیجئے۔ آپ صرف بلس پاس کرنے کے وقت گڑبڑ کرنے والوں کو باہر نکال کر پھینک رہے ہیں اور بلس پاس کرلے رہے ہیں۔ آج Question Hour میں ہمارے دو اہم سوالات تھے، لیکن اس کا موقع نہیں آیا۔ اسی طرح آپ نے Zero Hour دینے کا وعدہ کیا تھا، لیکن نہ '0' آیا اور نہ 'A' آیا، یہاں کچھ بھی نہیں ہے۔ صاحب! آپ ہماری rescue کے لئے آئیے، ہمارے اقلیتوں کے بہت سارے مسائل ہیں جن کو ہمیں یہاں پر discuss کرنا ہے۔ میری یہی گزارش ہے کہ آپ ہاؤز کو چلنے دیجئے اور گڑبڑ کرنے والوں کے خلاف strict action لیجئے۔ شکریہ۔

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః అధ్యక్ష, నిన్న సభలో ***• మంత్రులు లేచినప్పుడు..

(అంతరాయం)

మా పార్టీ విధానం ఏమంటే వాళ్లు లేచినప్పుడు, వాళ్లు ఆన్సర్ చేస్తున్నప్పుడు, మేము వాళ్లకు క్వశ్చన్స్ వేయడం గానీ, సభలో ఉండటం గానీ, జరగదని మేము చెబుతున్నాము. ఆ సమయంలో ముఖ్యమంత్రి గారు వచ్చి ఇంటర్ఫియరై ఆయన *** మంత్రులను సమర్థిస్తూ మాట్లాడుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సీబీఐ వాళ్లు ఎంక్వైరీ చేస్తున్నారు. ఒక మంత్రేమో జైలుకు పోయాడు. ఇద్దరు మంత్రుల పైన ఛార్జ్ షీట్ వేసిన తర్వాత దాదాపు మూడు నెలల తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు రాజీనామా చేసినా కూడా మూడు నెలల పాటు ఆమోదించకుండా ముఖ్యమంత్రి గారి చేతిలో పెట్టుకొని, మూడు నెలల తర్వాత ఆమోదించి వాళ్లేమో జైలు దారిలో వెళుతున్నారు. మరో ముగ్గురు మంత్రుల మీద

• Expunged as ordered by the Chair

ఎంక్వైరీ జరుగుతోంది. మేము ఏమన్నామంటే ఆ రోజు శవ పేటికల విషయంలో ఏమీ తేలకుండానే పార్లమెంటులో జార్జ్ ఫెర్నాండేజ్‌ని కాంగ్రెస్ పార్టీ వాళ్లు బాయ్‌కాట్ చేశారు. ప్రజల అభీష్టం మేరకు మేము కూడా వీళ్లను బాయ్‌కాట్ చేశాము.  ఈ రోజు రూ.43000 కోట్లు ప్రజల సొమ్మును జగన్ మోహన్ రెడ్డి కాజేశాడని క్విడ్‌ప్రోకో క్రింద కేసు వేసుంటే, దానిని రికవరీ చేద్దామని, ఇది ఎవరి సొమ్ము సార్? మన రాష్ట్ర ప్రజల సొమ్ము. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది కూడా కాదు.  మన రాష్ట్ర ప్రజల సొమ్ము. ప్రజలకు దక్కాల్సిన సొమ్ముని వాళ్లు దుర్వినియోగం చేశారని అంటే, ఇదే కిరణ్ కుమార్ రెడ్డి గారు ఇదే అసెంబ్లీలో సూట్ కేసు బాంబుల విషయంలో ఆ రోజు జగన్ మోహన్ రెడ్డిని నేను మూడు నెలల పాటు  దాని మీద యోచన చేసి, ఆయన్ని తప్పించే దానికి ప్రయత్నం చేశామని ఆ రోజు చీఫ్ విప్‌గా పరిటాల రవి హత్య కేసులో ఆయన రికార్డులలోకి  వెళ్లాడు. ఈ రోజు చెంచలగూడ జైల్లో ఇష్టం వచ్చినట్లు ములాఖత్‌లు తీసుకొని అదంతా వాళ్లు చేస్తుంటే ***•

MR.SPEAKER: Don't go into personal allegations.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : వీళ్లిదరూ కూడా అవినీతి కవలలు.  ఈ కాంగ్రెస్ పార్టీ...  (మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

MR.SPEAKER: Please sit down.  మీరు వ్యక్తిగత ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదండీ. Please listen to me. Please don't make personal allegations like that.  you cannot make like that.

(అంతరాయం)

You must  co-operate in running the House. మీరు మైక్ పర్మిషన్ దేనికి అడిగారు? ప్రొటెస్ట్ చేసి వాక్ అవుట్ చేయడానికి అన్నారు.  ఇప్పుడు ఏ అంశాల మీద వెళుతున్నారు?

సా.6.20

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైకు లేకుండా)మేం ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామన్నది ప్రజలకు తెలియాలి కదా?

MR.SPEAKER: You must co-operate to run the House. మీరు మైకు అడిగింది దేనికంటే ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేస్తామన్నారు. మీరిప్పుడు ఏ అంశాలపైన వెళుతున్నారు?  Yes, Muddukrishnama Naidu Garu.

• Expunged as ordered by the Chair

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, నిన్న మేం మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారు ఆవేశంగా లేచి మీ విషయాలు చెప్పాలంటే చాలా ఉన్నాయని అన్నారు. ఒకవేళ నిజంగా మావి చాలా విషయాలు చెప్పేవి ఉన్నాయన్నప్పుడు కిరణ్‌కుమార్‌రెడ్డి గారు మూyæþ$ సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా వారు ఏం చేయలేకపోయారంటే మీ ప్రభుత్వం లాలూచీ పడుతున్నదా లేదంటే ప్రజలను మోసం చేస్తున్నారా లేదంటే ఎందుకు మీరు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను. కేంద్రంలో, రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. మా నాయకుడి మీద 33 ఎంక్వైరీలు చేయడమే కాకుండా సుప్రీం కోర్టుకు, హైకోర్టుకు, ఎ.సి.బి కోర్టుకు వెళ్లినప్పటికీ ఎక్కడ కూడా చంద్రబాబు నాయుడు గారు తప్పులు చేయలేదని నిర్ధుష్టంగా చెప్పినప్పటికీ ***• చంద్రబాబునాయుడు గురించి చెప్పాలంటే చాలా ఉన్నదని తొమ్మిది సంవత్సరాల తర్వాత కూడా చంద్రబాబునాయుడు గారి మీద ఇంకా అభియోగాలు చేస్తున్నారంటే చంద్రబాబునాయుడు గారిని చూసి మీరెంత భయపడుతున్నారన్నది అర్థమవుతున్నది. కాంగ్రెస్, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలు రెండూ కుమ్మక్కయ్యారని నిన్న సభలో ముఖ్యమంత్రి గారి ప్రవర్తన ప్రకారం ఈరోజు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఐ.ఎమ్.జి కేసు విషయంలో చంద్రబాబునాయుడు గారి మీద ఎంక్వైరీ చేయాలని పోడియం దగ్గరికొచ్చి ప్లకార్డులు ప్రదర్శించారు. ఇదంతా తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కుÐ@þ$ÃOMðüP వాళ్ల అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్నాయి. *** మేం(తెలుగుదేశం పార్టీనుద్దేశించి) ఏం దోచుకున్నామనేది చెప్పమనండి. మా నాయకుడు చంద్రబాబునాయుడు గారి మీద అలిగేషన్‌లు చేయాలని చేస్తున్నారు తప్ప ఒక్క విషయమైనా మీరు తేల్చగలిగారా అని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రజా సమస్యల గురించి పట్టించుకోకుండా ప్రభుత్వం తన బిల్లుల గురించే పట్టించుకొంటూ ఆ బిల్లులను పాస్ చేయడం కోసం సభ్యులను సస్పెండ్ చేస్తారు. ప్రజా సమస్యలు, రైతుల సమస్యలు, లా అండ్ ఆర్డర్ విషయంలో కాని ఏమైనా చర్చిస్తున్నారా అని అడుగుతున్నాను. ఉత్తరాఖాండ్‌లో మన తెలుగు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి టి.వి ఛానళ్లలో పుంఖాను పుంఖాలుగా వస్తున్నప్పటికీ దాని గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా మూడు రోజుల తర్వాత ముఖ్యమంత్రి గారు దాని గురించి సభలో ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి గారు వారి డ్యూటీలను మర్చిపోయి ఇష్టం వచ్చినట్లుగా ప్రతిపక్షాల మీద విమర్శలు చేస్తున్నారు.

నిన్న *** మంత్రులకు మైకులిస్తే వారి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. కేవలం వారి తప్పులు కప్పిపుచ్చుకోవడం కోసం చంద్రబాబునాయుడు గారిని, తెలుగుదేశం పార్టీని ధూషించడం తప్ప ప్రజాక్షేమం గురించి పట్టించుకోవడం లేదని సభాముఖంగా తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వానికి బిల్లుల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద చూపించడం లేదు. గడచిన వారం రోజుల నుంచి ఏ రకమైన బిజినెస్ లేకుండానే స¿¶ý వాయిదా పడింది. నిన్న మాత్రం సభ సజావుగా జరిగింది. ఈరోజు

• Expunged as ordered by the Chair

కూడా సభ సజావుగా జరుగుతుందనే ఉద్దేశంతో మేం సభకు వస్తే కాంగ్రెస్ పార్టీ, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండూ అవినీతిలో భాగస్వాములు కాబట్టి ఇద్దరు కుమ్మక్కై ఒకరినొకరు ప్రొటెక్ట్ చేసుకుంటున్నారు. సి.ఎల్.పి ఆఫీసు నుంచి వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులకు ధర్మాన ప్రసాదరావు గారు ట్రైనింగ్ ఇచ్చి పంపిస్తారు. నేను ముఖ్యమంత్రి గారిని ఛాలెంజ్ చేస్తున్నాను మీరు సభను ఇంకొక పది రోజులు ఎక్స్‌టెండ్ చేయండి. చంద్రబానాయుడు గారి పరిపాలనలో జరిగిన భూ కేటాయింపుల గురించి కాని, పవర్ ప్లాంట్ల విషయంలో కాని, పి.పి.ఏల విషయంలో కాని మీ ప్రభుత్వంలో జరిగిన భూ కేటాయింపుల గురించి కాని రాజశేఖర్‌రెడ్డి గారి పరిపాలనలో జరిగిన భూ కేటాయింపుల గురించి కాని సభలో చర్చించేందుకు మేం సిద్దంగా ఉన్నాము. మీకు దమ్ము, ధైర్యం,శక్తి ఉంటే మీరు నిజంగా నీతిమంతులైతే ఈ శాసనసభలో చర్చకు సిద్ధం కావాలి. ...........

MR.SPEAKER: Please sit down. You are not registering your protest. ప్రొటెస్ట్ చేస్తామని చెప్పి అనేక అంశాల మీద మాట్లాడితే ఎలా? అది కరెక్ట్ కాదండీ. You are not registering your protest. What is this?

(సభ తేనీటి విరామ సమయంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ విజయమ్మ పక్కన గౌరవ మంత్రి డా. జె. గీత కూర్చొని మాట్లాడుతున్న ఫోటోను శ్రీ గాలి ముద్దుకొష్ణమ నాయుడు గారు స్పీకర్‌కు చూపించారు)

Is it the way to protest Muddu Krishnama Naidu Garu?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, రామానాయుడు గారు మంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారిని నేను అప్రిషియేట్ చేస్తున్నాను. సువారు ష్టుడు, నాలుగు వందల భవనాలకు ***• పేరు పెట్టారు. రాష్ట్రమంతటా వారి విగ్రహాలు పెట్టారు అవేమైనా తీసేసిందా మీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అడుగుతున్నాను. మీరు ప్రజల సమస్యలను గురించి పట్టించుకోవడం లేదు. డబ్బులు ఏ విధంగా సంపాదించాలనే దానిమీద దృష్టి కేంద్రీకరించారు తప్ప అజెండా గురించి మీరు పట్టించుకోకుండా కేవలం బిల్లులు పాస్ చేసుకోవడానికే శ్రద్ధ చూపిస్తున్నారు కనుక దీనికి నిరసనగా మా తెలుగుదేశం పార్టీ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

(అధికార పక్ష సభ్యులు షేమ్ షేమ్ అని అనసాగారు)

శ్రీ కె. సాంబశివ రావు(మైకు లేకుండా) అధ్యక్షా, ఒక్క నిమిషం మైకు ఇవ్వండి.

• Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్జ్ ఇంతకు ముందే మీరు సభలో కూర్చుంటామన్నారు. ూశ డొంత్నిుా త్నుజాజు ్వాం ఎజ్జుజ్కీ్ఘట ఖ్రుఝుచ్ఛటజీర్చి ఖ్రా ఎ్ఛటం

శ్రీ కె. సాంబశివరావు అధ్యక్షా, మేం సభ సజావుగా జరగాలని కోరుకున్నప్పటికీ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఎవ్వరూ సభలో లేరు. ప్రతిపక్ష సభ్యులు ఎవ్వరు లేకుండా మేం అంశాల మీద వాకౌట్ చేస్తామని కాదు.................

MR.SPEAKER; You have already registerd your protest. Please sit down. Yes, Kanna Laxmi Narayana Garu.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (వ్యవసాయ శాఖా మంత్రి) అధ్యక్షా, నేను తెలుగుదేశం పార్టీ సభ్యులను సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. శంకర్‌రావు గారు కొన్ని ఇండస్ట్రీలకు ఫేవర్ చేయడంవల్ల జగన్‌మోహన్‌రెడ్డి అక్రమ ఆస్తులు సంపాదించుకున్నాడనే పిటిషన్ మీద సిబిఐ ఎంక్వైరీ జరిగింది. దాని తర్వాత తెలుగుదేశం పార్టీ కూడా ఒక పిల్ వేస్తూ శంకర్‌రావు గారి పిటిషన్‌కి క్లబ్ చేశారు. దీని గురించి సిబిఐ ఎంక్వైరీ జరుగుతున్నది. సిబిఐ చార్జ్‌షీట్లు వేస్తున్నారు. దాని తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి గారు ఆ కేసు నుంచి బయట పడటం కోసం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుధాకర్‌రెడ్డి అనే అడ్వకేట్‌చేత సిబిఐ కోర్టులో క్రిమినల్ కేసు వేయించారు. సిబిఐ కోర్టు ఏం చెప్పిందంటే ఇది కేవలం కంప్లైంట్ నేచర్‌గా ఉన్నది, సంబంధిత ఇష్యూ గురించి ఇప్పటికే ఇన్‌వెస్టిగేషన్ జరుగుతున్నది కాబట్టి మీ దగ్గర మెటీరియల్ ఉంటే దానిని సిబిఐకి సబ్‌మిట్ చేయమని చెబుతూ కేసును కొట్టేసింది. దాని తర్వాత వారు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు కూడా సేమ్ ఒపీనియన్ రీఇటరేట్ చేస్తూ కేసును కొట్టేసింది. దాని తర్వాత అతను సుప్రీం కోర్టుకు వెళ్లాడు. సుప్రీం కోర్టు సింపుల్‌గా నోటీసులు ఇష్యూ చేయమని చెప్పింది. ఏడుగురు మినిస్టర్లను, 26 జి.ఓలను, ఎనిమిది మంది ఐఎఖ అధికారులను ఆ పిటిషన్‌లో పెట్టడంతోబాటు ప్రభుత్వాన్ని, సిబిఐని కూడా పార్టీని చేసి వై.ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుధాకర్‌రెడ్డి అనే అడ్వకేట్ చేత కేసు వేయించారు. ఒకవేళ 26 జి.ఓలు ప్రాపర్‌గా ఉన్నాయని ప్రభుత్వం కనుక రిప్లై వేస్తే రీజ్చిట్చ జీట్ట జ్ఞి ఛ్టజ్కొ ాజ్ఞ జీభీ ఇట్నా అని ఆ కేసు నుంచి బయటికెడదామని వాళ్ల కంటెన్షన్. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ అని చెప్పే ఈ నాయకులు 26 జి.ఓలను, ఏడుగురు మంత్రులను ఎవరు మీద వేసుకొని మోస్తున్నారు? తెలుగుదేశం పార్టీ మీద వేసుకొని మోస్తున్నదా లేదా? అజూట్చుఛీడ ఇఆఐ జీట జీుర్చిట్టజీుజ్జుజీుజ్ట జ్ఛి ఝ్ఛుట. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ ఏమిటంటే ఏ సంతకాలు పెట్టని జగన్‌మోహన్ రెడ్డి ఎందుకు జైల్లో కూర్చున్నాడు, ఈ ఏడుగురు మంత్రులు ఎందుకు బయట ఉన్నారన్నది వారి డిమాండ్.

సా.6.30

వీళ్ల డిమాండ్‌ను వాళ్లు మీదేసుకుని ఈరోజు సభలో గొడవ చేస్తున్నారా, లేదా? ఎందుకు గొడవ చేస్తున్నారు? ఎవరు ఎవరితో కుమ్మక్కైనారు. అతనేమో ఈ పిల్ ద్వారా బయటపడి కేసు నుంచి తప్పించుకొని పారిపోదామని చేసే ప్రయత్నాన్ని, ఎవరు మీదేసుకొని గొడవ చేస్తున్నారు సార్? తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ పార్టీ అని మమ్మల్ని అంటారా? ఈరోజున వైఎస్ఆర్‌సిపి డిమాండ్ కూడా అదే. సంతకాలు పెట్టిన మంత్రులు ఎందుకు బయట ఉన్నారు, ఏ సంతకం పెట్టనటువంటి జగన్‌మోహన్ రెడ్డి ఎందుకు జైళ్లో ఉన్నారని వైఎస్ఆర్‌సిపి డిమాండ్ ఒకవైపు చేస్తుంటే, అదే డిమాండ్‌ను మీరు భుజాన వేసుకొని మోస్తూ నిన్నటి నుంచి సభలో రచ్చ చేస్తుంటే ఎట్లా? ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారు కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అదే విధంగా గాలి మాటలు మాట్లాడినటువంటి గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు కూడా కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. ఎక్కడున్నా గాలి మాటలే వారు మాట్లాడతారు. ఆ విధంగా గాలి మాటలు మాట్లాడటం ఆయనకు అలవాటే. గతంలో గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాలంలో ఇంతకన్నా గట్టిగా చంద్రబాబు నాయుడు గారిని తిట్టిన రోజులున్నాయి. ఎన్ని కేసుల్లో చంద్రబాబునాయుడు గారు ఉన్నారనే విషయాన్ని వారు ప్రస్తావించారు. కానీ ఏ కేసులో చంద్రబాబు నాయుడు గారు విచారణ జరిపించుకున్నారనే విషయాన్ని వారిని నేను అడుగుతున్నాను. ఏ కేసులో కూడా విచారణ జరిపించుకోలేదు. సోమశేఖర్ కమీషన్ పిటిషన్ దగ్గర నుంచి, మద్యం కుంభకోణం దగ్గర నుంచి, ఏలేరు కుంభకోణం గానీ, స్కాలర్‌షిప్స్ కుంభకోణం దగ్గర నుంచి, భూముల ధారాదత్తం గానీ, నకిలీ స్టాంపుల కుంభకోణం గానీ, నీరు - మీరు పథకం గానీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గానీ, వాటర్‌షెడ్ కుంభకోణం గానీ, పనికి ఆహార పథకం గానీ, ఇంకుడు గుంతల పథకం గానీ, ప్రభుత్వ ఆస్తుల అమ్మకం గానీ, సహకార స్పిన్నింగ్, షుగర్ మిల్స్ గానీ, ఇవాళ గొడవ చేస్తున్న ఐ.ఎం.జి. భూముల విషయంలో గానీ దేంట్లో చంద్రబాబు నాయుడు గారు విచారణ ఎదుర్కొన్నాడు? చివరకు చిన్నత్త లక్ష్మీపార్వతి గారు వేసిన కేసులో కూడా విచారణను ఎదుర్కోలేదు. చట్టంలో ఉన్నటువంటి లూప్‌హోల్స్‌ను అడ్డం పెట్టుకొని, తప్పుకొని పారిపోయి మేమే నీతిమంతులం, అందరు ***• ఈరోజున ఈ *** ఇంకొకరిని *** అనబట్టే ప్రజలు కూడా అవినీతిని విశ్వసించట్లేదు.

MR.SPEAKER: That will not go on record. Let us not use such words.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఈ *** అనబట్టే ప్రజలు అవినీతిని విశ్వసించట్లేదు.

మిస్టర్ స్పీకర్: ఆ పదాలను దయచేసి వాడకండి. ఆ పదాలను వాళ్లు వాడితే కూడా ఖచ్చితంగా వాటిని రికార్డ్స్ నుంచి తొలగించడం జరుగుతుంది.

---

• Expunged as ordered by the Chair

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ప్రజలు అవినీతిని విశ్వసించట్లేదు. ఎవరూ విశ్వసించట్లేని పరిస్థితి ఏర్పడింది వీళ్ల వల్ల కాదా అని నేను అడుగుతున్నాను. ఇలాంటి వ్యక్తుల వల్ల, ఇలాంటి పార్టీల వల్ల కాదా అని నేను అడుగుతున్నాను. ఏదైతే ఒక కేసు కోర్టులో వేసి సుప్రీమ్ కోర్టు దాకా ఆ కేసును అడ్డం పెట్టుకొని, కేసులో నుంచి తప్పుకోవాలనే ఉద్దేశంతో జగన్‌మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడో ఆ ప్రయత్నాన్ని మీరు మీదేసుకొని మోస్తూ ఇంకా మేం నీతిమంతులం, మీరు తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ అని చెప్పే అర్హత వీళ్లకెక్కడుంది సార్? ఏం మీరు పిల్ వేసిన రోజున ఎందుకు మాట్లాడలేదు? ఇదే పిల్‌ను మీరు సి.బి.ఐ. దగ్గర కావాలని కొన్ని కంపెనీల పేరున వేసినటువంటి పిల్‌ను హైకోర్టు ఎంటర్‌టైన్ చేసిన రోజున మీరు ఎందుకు మాట్లాడలేదు? ఈ రోజున మంత్రులను, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని, కేసుల నుంచి పారిపోదామనుకుంటున్న కేసులను మీరు ఎందుకు భుజాన వేసుకొని మోస్తున్నారు? మీరు, వాళ్లు ఆ అవినీతి సొమ్ములో ఎంత భాగం తీసుకొని మోస్తున్నారనే విషయాన్ని నేను అడుగుతున్నాను. జగన్‌మోహన్ రెడ్డి చేసినటువంటి అవినీతిలో ఎంత భాగం తీసుకొని ఆ కేసును మోసినారనే విషయాన్ని నేను తెలుగుదేశం పార్టీని అడుగుతున్నాను.

MR.SPEAKER: He has named Dharmana Prasada Rao. I will give you an opportunity. He has named the Member. Dharmana Prasada Rao garu, మాట్లాడండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం): సార్, నేనేమి వివాదాల్లోకి పోను. ఆ అవసరం కూడా నాకు లేదు. ఇందాక గౌరవనీయులు, ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ నా పేరు తీసారు. శాసనసభలో ఉండే ఏ సభ్యుడి మీదైనా వ్యక్తిగత ఆరోపణలు చేసినప్పుడు మన నిబంధనల ప్రకారం నోటీస్ ఇవ్వాలి, మీరు అనుమతించాలి, అప్పుడు మాత్రమే అటువంటి వాటిపైన చర్చ జరగాలి. ఆయనకెంతో సీనియారిటీ ఉంది. కానీ ఏదో మైక్ దొరికితే చాలు, అడ్డగోలుగా మాట్లాడేయటం, సభనంతా డిస్టర్బ్ చేయడం, అది కూడా ఏదో పెద్ద పర్‌ఫార్మెన్స్ చూపినట్టుగా బయట ప్రచారం చేసుకొవడం, ప్రచారం చేసుకొవడానికి వారికి కొన్ని పత్రికలు ఉన్నాయి కనుక వాటిల్లో కథనాలు వ్రాయించుకోవడం పరిపాటైంది. దయచేసి నేను కోరేదేమిటంటే, నిబంధనలకు వ్యతిరేకంగా ఆయన మాట్లాడినటువంటి అన్ని అంశాలను ముందుగా రికార్డ్స్ నుంచి తొలగించాలని నేను ముందుగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవ అంశం ఏమిటంటే, నేను నిన్న సభలో మాట్లాడేటప్పుడు కూడా ఏమి తప్పుగా మాట్లాడలేదు. అంతకు ముందు రెవెన్యూ శాఖామంత్రిగా అశోక్ గజపతి రాజు గారు కూడా పనిచేసినారు. వారికి క్యాబినెట్‌లోని అంశాలు, బిజినెస్ రూల్స్ పైన పూర్తి అవగాహన ఉంది. ఎలా జరిగింది ఆనాడు అనే విషయాన్ని వారు చెప్పగలరు. మీరు అనుమతిస్తేనే ఈ విషయాల గురించి నేను మాట్లాడతానని మాత్రమే నిన్న చెప్పడం జరిగింది. నిన్నటి రోజున నేను వారిని కించపరుస్తూ ఏమి మాట్లాడలేదు. నాకు

గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారి మాట ల వల్ల అర్ధమవుతున్నదేమిటంటే, ఇప్పుడేమో చంద్రబాబు నాయుడు గారి మీద ముద్దుకృష్ణమ నాయుడు గారికి కోపం ఉన్నట్టుగా కనబడుతోంది. Already High Court నందు I.M.G. Bharat కేసు మీద దర్యాప్తు జరిపించమని సి.బి.ఐ. ని ఆదేశించింది. ఆ విషయం ఆయనకు జ్ఞాపకం లేదు. ఆయన రెండు, మూడు జడ్జిమెంట్స్ దీంట్లో ఇచ్చారు. రేపు వీళ్లు జైలుకు వెళ్తారు, వాళ్లు జైలుకు వెళ్తారు అని మాట్లాడారు. ఇప్పటికే హై కోర్టు డైరెక్షన్ ఇచ్చింది, దర్యాప్తు కూడా జరుగుతోంది. ఆ విషయం మీకు కూడా తెలుసు. అందుకే మీరు అనుమతిస్తే నేను అన్ని విషయాలను మాట్లాడతానని చెప్పడం జరిగింది. మీరు ఇప్పటికైనా సరే ఆ అంశాన్ని అడ్మిట్ చేస్తే చాలా డిటైల్డ్‌గా మాట్లాడతాను. ఎంత ఘోరమైన ఇష్యు అంటే అది, సెంట్రల్ యూనివర్శిటీకి చెందినటువంటి భూమి, స్టేట్‌కు ఉంటేనేమో దారాదత్తం, అదైనా ఎవరంటే యువజన సర్వీసులకు సంబంధించిన డిపార్ట్‌మెంట్ ప్రపోజల్స్‌ను ఇనిషియేట్ చేస్తే, ఈ ప్రపంచంలో ఒక సంస్థకు ఉండే పర్‌ఫార్మెన్స్ ఎప్పుడు స్టడీ చేశారంటే 6 వ తేదిన దరఖాస్తు చేస్తే, 7 వ తేదీన మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తే, 8 వ తేదీన ముఖ్యమంత్రి గారి వద్దకు భారతదేశంలో ఆ సంస్థకు ఉండే పర్‌ఫార్మెన్స్ గురించి స్టడీ చేసిన రిపోర్ట్ వచ్చింది. తదుపరి 9 వతేదీన క్యాబినెట్‌లో అప్రూవల్ ఇచ్చారు.

ఇక్కడ మా అంశాలు ప్రశ్నించడానికి, కోర్టులో కేసులు సబ్‌జుడీస్‌లో ఉన్నాయి కాబట్టి నేను మాట్లాడలేను. కానీ అన్ని కూడా పక్కా క్యాబినెట్ నిర్ణయాలు అని మాత్రం చెప్పగలను. వీళ్లు ఇక్కడ మాట్లాడం సబబుగా లేదు. జడ్జిల మాదిరిగా వీళ్లు జైలుకు వెళ్తారు, వాళ్లు జైలుకు వెళ్తారని కోర్టు ఆదేశాలుగా మాట్లాడటం సమంజసంగా లేదు. మేం ఆరోపణలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశంలో ఉండే న్యాయ వ్యవస్థ మీద మాకు పూర్తి విశ్వాసం ఉంది. ఈ దేశంలో ఉన్నటువంటి అత్యున్నత సి.బి.ఐ. మీద కూడా మాకు విశ్వాసం ఉంది. వాళ్లు చేస్తున్న దర్యాప్తుకు మేం సహకరిస్తాం. సాధారణ పౌరులుగా మేం సహకరిస్తాం. మంత్రి గాను, శాసనసభ్యులుగా మేం దర్యాప్తుకు సహకరిస్తాం. సహకరించి మా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి మాకుండే అవకాశాన్ని న్యాయ స్థానం ముందు తెలుసుకుంటాం తప్ప పారిపోవడానికి ప్రయత్నం చేయం. గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు మమ్మల్నందరిని రెచ్చగొట్టి, అందరిని రెచ్చగొట్టి చివరకు చంద్రబాబు నాయుడు గారిని ముంచేట్టుగా ఉన్నాడు. అతని కోపమంతా ఈ రకంగా తీర్చుకుంటున్నట్టుగా కనబడుతోంది తప్ప మరొకటి కాదు. చంద్రబాబు నాయుడు గారు సభలో ఉండి ఉంటే కనుక ఈ విషయం అడిగి ఉండే వారు కాదు. ఈ విషయం వారికి తెలుసు. ఒకవేళ మేమే జైలుకు వెళ్లిపోతామంటే, ఆయన చెప్పిన మాటేంటి? ఆయన మీద దర్యాప్తు జరిపితే ఆయన జైలుకు వెళ్లిపోతాడు కదా! మీరు జైలుకు వెళ్తారని వారు చెప్పడం జరిగింది. ఆ వెనుకాలే చంద్రబాబు నాయుడు గారు కూడా జైలుకు వస్తారు. అప్పుడు ముద్దుకృష్ణమ నాయుడు గారి కోరిక తీరిపోతుంది. బయటి ప్రజానీకం దీన్ని చూసి ఏమి హర్షించరు. ఇటువంటి చర్చ సభలో చేసేటప్పుడు న్యాయ వ్యవస్థలో ఇలాంటివన్నీ జరుగుతున్నాయి కనుక ఇట్లాంటి వాటికి ఫుల్‌స్టాప్ పెట్టడం

సమంజసంగా ఉంటుంది. మనం ఆ విషయాలను సభలో మాట్లాడాలనుకుంటే మీరు అడ్మిట్ చేసి, ఆ అంశాన్ని ప్రత్యేకంగా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. డిటైల్డ్‌గా చర్చిద్దాం. ప్రతి అంశాన్ని మాట్లాడదాం. పైగా ముఖ్యమంత్రి గారి పైన చేసినటువంటి కామెంట్స్ వారివి. ఆ విధంగా కామెంట్స్ చేయడం అలాంటి సీనియర్ సభ్యుడికి తగదు. పూర్తిగా వారి మాటలను రికార్డ్స్‌లో నుంచి తొలగించాలని నేను ఈ సందర్భంగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Yes, I have already directed to remove those words from the records. Yes, Finance Minister garu..........

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షపార్టీ సభ్యులు చేసినటువంటి ఆరోపణల విషయం గానీ, లేకుంటే వాళ్లు ప్రస్తావన చేసినటువంటి విషయాలను గానీ చాలా వరకు మా మంత్రి గారు, గౌరవ సభ్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు మిగతా అందరు కూడా చెప్పడం జరిగింది. అయితే ఒక విషయం ప్రధానంగా చెప్పాల్సిన అవసరముంది. ప్రభుత్వం ప్రజల సమస్యల పైన మాట్లాడటం లేదు, మాట్లాడే అవకాశం కల్పించడం లేదు, ఈ సభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందనేటటువంటి భావనతో బహుశా ఒక రాజకీయ పార్టీ కాదు, ఇవాళ మాట్లాడినటువంటి అన్ని పార్టీల సభ్యులు కూడా అదే మాట్లాడారు.

అధ్యక్షా, తమరి దృష్టికి ఒక విషయాన్ని నేను తీసుకువస్తున్నాను. బడ్జెట్ మలి విడత సమావేశాలు ప్రారంభమైన మొట్టమొదటి రోజు నుంచి బి.ఏ.సి.సమావేశం అయిపోయిన తరువాత బి.ఏ.సి. సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయాలను అమలు చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ, శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు గానీ, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులందరూ, సభ్యులందరూ తమరికి పదే పదే విజ్ఞప్తి చేశాం, తమరి ద్వారా కూడా ప్రతిపక్షపార్టీల సభ్యులకందరికీ విజ్ఞప్తి చేశాం. సభను సజావుగా జరుపుకుందాం, మీరు లేవనెత్తే ప్రతి అంశం పైన చర్చించడానికి గానీ, రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉందని, ప్రతి విషయాన్ని మనం చర్చించుకొని, నిర్ణయం తీసుకుని ఈ రాష్ట్ర ప్రజానీకానికి మేలు చేకూర్చేటటువంటి కార్యక్రమాలను మనం నిర్వహిద్దామనే విషయాన్ని అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. ఇవాళ వాళ్ల పోకడ, వాళ్ల మాటలు "దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా " ఉందే తప్ప మరొకటి కాదు. ప్రతి విషయానికి ప్రభుత్వం సహకరించడం లేదు, ప్రభుత్వం సభను నడపలేదు, లేకుంటే ఇవాళ కొందరు సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేసింది, అది కూడా ఇవాళ ఉదయమే ఎందుకు చేయలేదు, లేకుంటే మొదటి రోజునుంచే ఎందుకు సభ నుంచి సస్పెండ్ చేయలేదనేటటువంటి మాటలను వాళ్లు మాట్లాడటం సరైన విధానం కాదు. ఇవాళ ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ.

**సా.6.40**

ఈరోజు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్నటువంటి పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీయే. అందుకనే మేము ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం యొక్క గౌరవాన్ని పెంచాలనీ, చట్టసభలకు ఉన్నటువంటి గౌరవాన్ని మరింతగా పెంచాలనే ఉద్దేశ్యంతో సభ్యులు సహకరిస్తారనే ఆలోచనతో అనేక సందర్భాల్లో సహకరించమని విజ్ఞప్తిచేస్తూ వచ్చాం. సహకరించమని తమద్వారా ప్రాధేయపడడం కూడా జరిగింది. కానీ వారు వెళ్ళండికేసి మేము ప్రభుత్వంతో సహకరించము, ఏ చర్చకూడా ఈ సభలో జరగనీయం అనేటువంటి వారిని మమ్మల్ని ఏమి చేయమంటారు అధ్యక్షా! ఈరోజు ఉదయం ఎందుకు సస్పెండ్ చేయలేదు, ఇప్పుడే ఎందుకు సస్పెండ్ చేశారు అంటున్నారు, దానికి కూడా మేము సమాధానం చెప్పాల్సి ఉంది. ఎందుకు చెయ్యలేదంటే చివరి ఏడు రోజులు అయినా మనం సమావేశాలు సజావుగా జరుపుకోవాలని బిఏసీలో తీర్మానం చేసుకున్నాం, ఆవిధంగా అజెండా ఫిక్స్ చేసుకున్నాం. ఆమేరకు ఇకనైనా సహకరిస్తారని ఆశించాము.

ప్రభుత్వం బిల్లులు పాస్‌చేసుకోడానికి అందరి సహకారం కావాలని మేము కోరాము. ఈ రోజు ఉదయం సస్పెన్షన్ ఎందుకు చేయలేదంటే వారు చర్చలకు వస్తారు, సహకరిస్తారని ఆశించాము. రెండవ విషయం ఏమనగా డిమాండ్స్ అన్నింటిపై డిపార్ట్‌మెంటల్లీ రిలేటెడ్ స్టాండింగ్ కమిటీస్ అన్ని వారి వారి నివేదికలు సభముందు ఉంచారు. ఆ నివేదికలను ఆధారం చేసుకొని ప్రభుత్వ పద్దులపై సభ్యులు మాట్లాడుతారు. అనంతరం వాటిని సరిచేయుటకు మరింత మెరుగైన బడ్జెట్‌ను అప్రాప్రియేషన్ బిల్లు ద్వారా తీసుకొచ్చి ఆమోదం పొందడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ఉన్నామే తప్పా, సస్పెన్షన్ అనేటువంటిది మా విధానం కాదు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన పార్టీగా, ప్రభుత్వంగా అందరి సహకారంతోనే ఈ రాష్ట్రం యొక్క పరిపాలన సాగాలని కోరుకుంటున్నాము తప్ప, మేమేదో కొందరిని బయటకు నెట్టి మా మరకు మేము గడుపుకు పోవాలనే మనస్తత్వం ఈ ప్రభుత్వానిది కాదు, మా ముఖ్యమంత్రి గారిది కాదు. అందుకనే పూర్తి స్థాయితో వారికి విజ్ఞప్తి చేశాం. పదేపదే వారు బిల్లులు అంటున్నారు ఎలక్ట్రానిక్ మీడియాలో చూసే బయట ప్రజనీకం అనుకునేటువంటి బిల్లులు ఇక్కడ ఉన్నటువంటి బిల్స్‌కు అర్థం వేరుగా వచ్చే ప్రమాదం ఉంది.

అవసరం కాబట్టి ప్రభుత్వం చట్టాలు చేయుటకు ఈ బిల్స్ ప్రవేశ పెట్టాము. ఈ చట్టాలు చేసినందువలన రాష్ట్ర ప్రభుత్వానికి ఏదో ఆదాయం వస్తుందనో, లేదా రాష్ట్రంలో ఉన్నటువంటి

పాలకులకు ఏదో ఆదాయం వస్తుందని కాదు. కొత్త పథకాలు ప్రవేశ పెట్టుట,చట్టాలు చేయుట ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మెరుగైన విధానాన్ని చట్టం ద్వారా అందించే కార్యక్రమాలే ఈ బిల్లులు. వారి ఉద్దేశ్యంలో బహుశా బిల్లులు అంటే టిఏ బిల్లులో, డిఏ బిల్లులో అనుకునే ప్రమాదం ఉంది, ఇవి ఆ బిల్లులు కాదు. ఇంత అనుభవజ్ఞులైన టువంటి వ్యక్తులు బిల్లులు గురించి, చట్టాలు గురించి చట్ట సభలో మాట్లాడే పరిస్థితి చాలా బాధాకరం. ఈ బిల్లులు గురించి, చట్టాలు చేసుకోడానికే ప్రభుత్వం మ ఉందుకు వచ్చిందంటున్నారు. వాస్తవంగా ఈ రోజు చట్టాలు చేయవాల్సి ఉన్నది. ఎవరికోసం చేస్తున్నాము, రాష్ట్ర ప్రజలు కొరకే కదా ఈ చట్టాలన్నీ ఉన్నది, చేస్తున్నది.

ఈ రోజు ప్రధాన ప్రతిపక్షంలో ఉండి మాట్లాడిన వ్యక్తులు వారి పేరు చెప్పడానికి నేను సాహసించను, ఎందుకంటే గతంలో ఐదు సంవత్సరాలపాటు మాతోనే ఉండి పోయిన వ్యక్తి మా ప్రక్కన ఉన్నప్పుడు చాలా బాధాకరంగా విని లేని భాషను వాడిన వ్యక్తి ఈ రోజు అట్టువెపు వెళ్లి ఆహా... ఆయనొక్క దేవాంశ సంభూతుడుగా ఆయనను పొగుడుతూ మమ్మలను విమర్శిస్తుంటే నేను వారి పేరు ఉచ్ఛరించాలంటే నాకు సాహసం కావాలి. నేను ఆ సాహసం చేయలేను. అయితే వారు మాట్లాడుతూ ప్రజాసమస్యల్ని వదలిపెట్టి చట్టాలు చేసుకోడానికే మమ్మల్ని సస్పెండ్ చేస్తున్నారు అని అన్నారు. ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిందిగా ఈ రోజు ఉదయం విజ్ఞప్తి చేశాం. లెజిస్లేటివ్ ఆఫైర్స్ మంత్రిగారు కూడా విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం సమయం 1.00 గంటకు కూడా తమరి సమక్షంలో కూడా విజ్ఞప్తి చేశాం. అప్పడు కూడా వీలుకాని పరిస్థితుల్లో మీరు సభను వాయిదా వేశారు. వారికి తగ్గట్టుగా రాజకీయ విమర్శలు చేయడానికి ఈ సభ అక్కర్లేదు. అందుకు అనేక వేదికలున్నాయి. అనేక విధాలుగా ఆ వేదికలు వాడుకొని రాజకీయ విమర్శలు చేయవచ్చు, వారి విమర్శలను త్రిప్పి కొట్టడానికి, ప్రతి విమర్శలు చేయడానికి మాకు కూడా అవకాశం ఉన్నది. కానీ సభను దర్వినియోగపరచడం మాకు ఇష్టంలేదు. చట్టాలు చేసేది ప్రజల సంక్షేమం కోసమే. ఈ ఒక్క సభలోనే చట్టాలను చేయడానికి అవకాశం ఉంది. మేము బయటకు వెళ్లి చట్టాలను చేయలేము. బయటకు వెళ్లి సచివాలయంలో కూర్చొని ఫైలుపై సంతకం చేసి ఇది చట్టం అయిందని చెప్పలేము. ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చట్టాలను చేయగలిగిన అవకాశం ఈ ఒక్క సభకే ఉంది. చట్టం చేయడానికే మీరు మమ్మల్ని సస్పెండ్ చేస్తున్నారంటే ఎంతవరకు సబబు అధ్యక్షా! వారు మాట్లాడుతూ నాపేరు ప్రస్తావించారు. వైఎస్ఆర్ సీపీ నాయకుడు గురించి మాట్లాడారు, దాంట్లో నేను ఎక్కడా వెనకకు పోను. నాడు నేను మా పార్టీ సమావేశాల్లో గానీ, పత్రికా సమావేశాల్లో కానీ నేను ఏమైతే మాట్లాడానో దానికే కట్టుబడి ఉన్నాను. నేను మళ్లీ ప్రస్తావన చేయవాల్సిన అవసరం ఈ సభలో లేదు. దాన్ని ఎదుర్కోవాల్సిన సందర్భాలున్నాయి, వేదికలున్నవి, అక్కడ మాట్లాడుతానే తప్ప ఇక్కడ నేను వెనకకు పోవల్సిన అవసరం లేదు. ఇవాలిటికి కూడా దానికి కట్టుబడి ఉన్నాను.

ఈరోజు మీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి పేరో, రాజశేఖరరెడ్డిగారి పేరో తీసుకోవడం ఎంతవరకు సబబు? సందర్భం కానటువంటి విషయాన్ని తీసుకొచ్చి మీ నాయకుడు గొప్పతనాన్ని చెప్పకోడానికి ఎదుటి వ్యక్తులను కించపరచే విధంగా మాట్లాడడం, పైపెచ్చు వాకౌట్ చేసి వెళ్లిపోయానడం ఇదంతా కేవలం తమ పార్టీ యొక్క ఉనికిని కాపాడుకోడానికి మాత్రమే. ఈ రోజు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీయొక్క పరిస్థితి అతి దారుణంగా పడిపోయింది. ఏ సర్వే తీసుకున్నా మంచిదే, వారుకూడా సర్వే చేయించారు. ఎక్కడా కూడా వారి ఉనికి ఆ సర్వేల్లో కనిపించలేదు. అటువంటి ఉనికి కోల్పోయినటువంటి పరిస్థితుల్లో నిస్సహాయ, నిస్పృహలలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ఈవేళ ప్రభుత్వాన్ని వేలెత్తి చూపించే ప్రయత్నం చేయడం చాలా బాధాకరం. ఈ వేళ చట్టసభల్ని ప్రభుత్వం చట్టాల్ని చేయడానికి, ప్రజా సమస్యల్ని పరిష్కరించడానికి, ప్రజా సంక్షేమం కోసం చట్టాలను అమలు చేయడానికి సభను వాడుకోడానికి పూర్తి హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తమ ద్వారా మా రెస్క్యూకొచ్చి ఈ చట్టాలను పాస్ చేయడానికి పూర్తిగా మీరు మాకు అనుమతి ఇవ్వాలని తమరిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు..

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): సార్, దీనిపేరే చట్టసభ, చట్టాలు చేయడానికే మనం ఉండేది. చట్టాలు చేయక ఇంకేమి డిస్కస్ చేస్తాం. దురదృష్ట మేమిటంటే ... ఒక మెంబరు లేనప్పుడు మాట్లాడకూడదు, కానీ మాట్లాడాల్సి వస్తోంది. ఆయన చేసిన కామెంట్స్.... వాస్తవాలు మాట్లాడితే దానిపై మేము ఏమన్నా సమాధానం చెప్పడానికి అవకాశం ఉండేది. సూట్‌కేస్ బాంబ్ కేస్‌పై నేను అసెంబ్లీలోనే మాట్లాడలేదు. అసెంబ్లీలో ఆ కేస్ డిస్కషన్ వచ్చినప్పుడు తెలుగుదేశం రూలింగ్‌పార్టీలో ఉండి, వారి ప్రభుత్వంపైన వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినపుడు డిష్కషన్ జరిగింది. దాంట్లో మాట్లాడారు, నేను చెప్పింది బయట ఒక సభలో తమ స్వంత కుమారుడిపైన ఒక ఖూనీ కేసులో ఆయన ముద్దాయిగా ఉండి అసెంబ్లీలో చర్చ వచ్చినప్పుడు దగ్గర, దగ్గర రెండు మాసాలు దానికి ప్రిపేర్ అవడానికి నాకు సమయం పట్టినా కూడా, రాజశేఖర్ రెడ్డిగారు ఏమి ప్రిపేర్ అయ్యి మాట్లాడుతున్నావని నన్ను అడగలేదు. ఆయనకు మావైపు అంత నమ్మకం ఉండేది, అని కార్యకర్తల సమావేశంలో చెప్పాను. దాన్ని తీసుకొని సూట్‌కేస్ బాంబ్ అని ఏదేదో మాట్లాడకూడదు దయచేసి నేను కోరేది... చాలా సీనియర్ నాయకుడు, అన్నీపార్టీలు చూసిన వ్యక్తి ఎప్పుడు ఏమి మాట్లాడుతారో, ఎవరిగురించి మాట్లాడుతారో ఆయనకే అర్థం కావాలి. నేనైతే కాంగ్రెస్ పార్టీలో ఇప్పటివరకు ఉన్నాను. ఇక ముందలను కూడా, ఖచ్చితంగా అది బాండ్ పేపర్ పైన రాసిపెట్టుకోవచ్చు.

ఒక సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తులము, ఒక పార్టీలోనే కొనసాగుతాము. పార్టీలు మార్చి ఇష్టం వచ్చినట్లు ఎవరిపైన అంటే వారిపైన మాట్లాడటం ఎంతవరకు సమంజసమో ఆయనకే అర్థంకావాలి. ఐఎంజి భారత్ అంశం వచ్చినప్పుడు నేనే ఈ హౌస్‌లో లేవనెత్తాను. నేను చెప్పిన తర్వాతనే ప్రభుత్వం దాన్ని క్యాన్సిల్ చేసింది. క్యాన్సిల్ చేసిన తరువాత వారు స్టేకి పోయారు, డిఫరెంట్ స్టేజెస్‌లో కోర్టులో ఉంది. సిబిఐ విచారణ చేపట్టాలని ఆరోజు ప్రభుత్వం సిబిఐని రిక్వెస్ట్ చేసింది. అప్పుడు సరిపడ సిబ్బంది లేరని వారు కేసు తీసుకోలేదు. అదీ సిబిఐ ఎంక్వైరీ వేయాలని వేరే పిటీషన్ వేస్తే ఇప్పటికీ కూడా [illegible]. అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యులను దయచేసి నేను కోరేది.. సీనియర్స్‌గా ఉండి కూడా వారు వాడే భాష ఏవిధంగా ఉందనేది ఒక్కసారి ఆలోచన చేసుకోండి. నేను సీనియర్ అంటే బాగుండదు, సీనియర్ అంటే ఈ హౌస్‌కు ఆదర్శవంతంగా ఉండాలి. ప్రతి శాసన సభకు 150 మంది వరకు కొత్తసభ్యులు వస్తారు. మన నుంచి ఏమి నేర్చుకుంటున్నారు, ప్రజలు ఏమనుకుంటున్నారు, అనేది ఒక్కసారి ఆలోచన చేసుకొని మాట్లాడితే బాగుంటుంది.

సా.6.50

చిన్న క్లారిఫికేషన్ ఇవ్వాలనుకుంటున్నాను. నిన్నటి సభలో నేను మంత్రులపైన మాట్లాడిన అంశాల విషయంలో వేరే అర్థం వచ్చేలా ఉందని, ఆ విధంగా మాట్లాడానని కొందరు సభ్యులు చెప్పారు. మంత్రులకు సంబంధించి సిబిఐ కేసులో ఎప్పుడైతే ఛార్జి షీట్ వేశారో అప్పుడు సంబంధిత మంత్రులు రాజీనామాలు సమర్పించారు. రాజీనామాలు ఇచ్చినా కూడా, కోర్టు నుంచి వచ్చిన నోటీసుల్లో కాని, మరెక్కడ కూడా వారికి క్విడ్ ప్రోకో అనే అంశం మంత్రులపైన రాలేదు. సదరు మంత్రులు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. అలా తీసుకున్న నిర్ణయాలు పద్ధతి ప్రకారంగా కాని, చట్ట ప్రకారంగా కాని సరిగ్గా ఉన్నా కూడా ఆ నిర్ణయాల వలన వేరే వాళ్లకు లబ్ధి చేకూరింది. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారంగా కాని, సదరు మంత్రులకు వచ్చిన నోటీసుల మేరకు సంబంధిత మంత్రులకు మేలు జరిగిందని ఎక్కడా లేదని నేను నిన్న సభలో మాట్లాడటం జరిగింది. దురదృష్టవశాత్తు సాక్షి దినపత్రిక నా మాటలను పూర్తిగా వక్రీకరించి అవాస్తవాలను ప్రచురించింది. నేను ఎక్కడ కూడా వేరే వాళ్ల గురించి ప్రస్తావన తీసుకురాలేదు. కేవలం మా మంత్రుల గురించి, వారు తీసుకున్న నిర్ణయాల గురించి మాత్రమే ప్రస్తావన చేశాను. సదరు కేసు ఏమటి? ఆ కేసు ఎందుకు వచ్చింది? ఈ కేసులో ఉన్న అంశం ప్రభుత్వంలో నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఒక సంస్థకో, వ్యక్తులకో మేలు జరిగినప్పుడు అటువంటి సంస్థల దగ్గర నుంచి లేక అటువంటి మేలు జరిగిన కంపెనీల నుంచి అప్పుటి ముఖ్యమంత్రి గారి కుమారుడు అయినటువంటి జగన్ మోహన్‌రెడ్డి కంపెనీల్లోకి పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడులు తీసుకునేది నైతికమా, అనైతికమా అనే దాని మీదనే దర్యాప్తు జరుగుతుంది. ఇప్పుడు సదరు కేసు కూడా

అదే.  ఆ కంపెనీల్లో పెట్టుబడులు వారికి మంత్రులు చేసిన మేలుకు ప్రతిఫలమా అనే విషయాలను దర్యాప్తు చేయడానికే కేసు ఉంది.  అలాంటిది ప్రక్కన పెట్టి మంత్రులు ఎటువంటి ప్రలోభాలకు లోను కాలేదని, వారికి ఎటువంటి మేలు జరగలేదని మంత్రులపైన చెప్పాను.   నేను ఎక్కడ కూడా జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీల్లో పెట్టుబడుల గురించి కాని, అది నైతికమా, అనైతికమా అసలు ప్రభుత్వంలో మేలు చేసే వారు, ప్రభుత్వంలో సంబంధం ఉన్న వారు, వారి కంపెనీల్లో ఎందుకు పెట్టుబడి పెట్టవలసి వచ్చింది? ఎందుకు మీరు పెట్టుబడులు తీసుకున్నారనేదే ఆ కేసు. ఆ విధంగా నేను మంత్రుల గురించి మాట్లాడితే,  దాన్ని ప్రక్కదోవ పట్టిస్తూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే శాసనసభలో చెప్పారు, ఇంక కేసెక్కడుందని వారు మాట్లాడటం ప్రతిపక్షాలకు భావ్యం కాదు.  అందుకనే ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని నేను ఇప్పుడు మాట్లాడవలసి వచ్చింది.  సదరు నిర్ణయాల వలన సంబంధిత మంత్రులకు ఎలాంటి మేలు జరగలేదని చెప్పాను.  మా ప్రభుత్వం తెలుగుదేశం పార్టీని ఏ విధంగా ప్రతిపక్ష పార్టీగా భావిస్తుందో, అదే విధంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కూడా భావిస్తుంది.  పార్టీ మారిన తర్వాత, పార్టీలో లేనప్పుడు వారితో సంబంధాలు పెట్టుకోవాల్సిన అవసరం మా పార్టీకి లేదు.  అలా సంబంధం పెట్టుకునే సిద్ధాంతం కూడా మా పార్టీకి లేదని చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః  (మైకు లేకుండా)ముఖ్యమైన ప్రతిపక్ష పార్టీ సభ్యులు లేకుండా సభలో బిల్లు ప్రవేశపెట్టడం  ఏమిటి అధ్యక్షా?

MR.SPEAKER:  The Minister for Women Development and Child Welfare will move the motion for taking into consideration of the Andhra Pradesh Pradesh Bangaru Talli Girl Child Promotion and Empowerment Bill, 2013.

## ప్రభుత్వ బిల్లు

### 2013, ఆంధ్రప్రదేశ్ బంగారుతల్లి బాలికాభ్యుదయం మరియు సాధికారత బిల్లు

**(ఎల్.ఎ.బిల్లు నెం.11/2013)      (ఆమోదించబడినది)**

SMT.V.SUNITHA LAXMA REDDY (MINISTER FOR  WOMEN DEVELOPMENT AND CHILD WELFARE) :  Sir, I beg to move:

“That the Andhra Pradesh Bangaru Talli Girl Child Promotion and Empowerment Bill, 2013 be taken into consideration”.

MR.SPEAKER:  Motion moved.

I request the Minister to make a brief statement.

శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్ర అసెంబ్లీలోనే ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా మనం ప్రస్తావించుకోవచ్చు. ఎందుకంటే ఎస్‌సీ, ఎస్‌టీ సబ్ ప్లాన్ తర్వాత ప్రవేశపెడుతున్న 'బంగారుతల్లి' బిల్లును ప్రతిష్టాత్మకమైన బిల్లుగా నేను భావిస్తున్నాను. ఇది మహిళా లోకానికి, మరీ ముఖ్యంగా ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఒక వరం లాంటిది. ఆడపిల్ల అభివృద్ధికి దోహదపడే, వారి కాళ్ల పైన వారు నిలబడడానికి సదరు బిల్లు వారికి ఎంతో ఆత్మస్థైర్యాన్నిస్తుందని నేను భావిస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం నాకు కలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ బిల్లుకు ఎప్పటి నుంచి 'బంగారుతల్లి' అని నామకరణం చేయడం జరిగిందో అప్పటి నుంచి మా మహిళా శాసనసభ్యులను గౌరవసభ్యులంతా కూడా బంగారుతల్లులని పిలుస్తూ ఒక గౌరవాన్ని ఇవ్వడం జరిగింది. అటువంటి గౌరవం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఆడపిల్లకు రావాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమమే ఈ 'బంగారుతల్లి' బిల్లు. సదరు బిల్లును ప్రవేశపెట్టే అవకాశం నాకు ఇచ్చినందుకు ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, అందుకు సహకరించిన శాసన సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, సృష్టికి మూలం మహిళ. మహిళ లేకపోతే ప్రపంచమే లేదు. అటువంటి మహిళాభివృద్ధి కోసం, మహిళా సాధికారత కోసం, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతూ, వారు గౌరవప్రదమైనటువంటి స్థానంలో ఉండే విధంగా, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా ప్రకటన చేయడం జరిగింది. అయితే ఈ రోజుల్లో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు పనిచేస్తున్నారని చెప్పుకుంటున్నప్పటికీ కూడా అటువంటి మహిళగా ఎదిగేటటువంటి ఆడపిల్ల జననం మాత్రం గగనం అవుతుంది. ఇది చాలా బాధాకరం అధ్యక్షా. మరొకప్పుడు ఆడపిల్ల పుట్టిందంటే మా ఇంటిలో మహాలక్ష్మి పుట్టిందని చెప్పేవారు. ఆడపిల్ల నడుస్తున్నప్పుడు నా బంగారుతల్లి నడుస్తుందని, మాట్లాడుతుందని చెప్పేవారు, ఆప్యాయంగా గుండెలకు హత్తుకునేవారు. ఆ స్థాయి నుంచి ఈ రోజున ఆడపిల్ల పుడితే ఒక రకమైన వివక్ష, నిర్లక్షం కనబడుతోంది. కొంత బరువుగా ఊహించుకునే పరిస్థితిలో మనం ఉన్నాం. ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. లేదంటే వారిని విడిచిపెట్లడం, వదిలిపెట్టడం, పారవేయడం జరుగుతోంది. ఏ తల్లి కూడా తన బిడ్డను పారేయాలని, వదిలేయాలని అనుకోదు. కానీ, పరిస్థితులు వారిని ఆ విధంగా చేసేలా చేస్తున్నాయి కాబట్టే, దీనికి శాశ్వతమైన పరిష్కారం కనుగొనాలనే ఆలోచనతో 'బంగారుతల్లి' పథకాన్ని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యంగా మెదక్ జిల్లా సంగారెడ్డిలోనే ఏప్రిల్ 29వ తారీఖున దీన్ని ప్రవేశపెడతామని ప్రకటించడం జరిగింది. అదే విధంగా ఈ రోజు మగపిల్లవాడు పుట్టగానే వంశోద్ధారకుడని అందరూ ఆనందపడతారు. కానీ, ఆడపిల్ల పుడితే మా ఇంటికి లక్ష్మి వచ్చిందనే విధంగా సదరు 'బంగారుతల్లి' పథకం దినదినాభివృద్ధి చెందాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, అదే విధంగా ఆడపిల్లల పుట్టుక శాతాన్ని గమనిస్తే రోజు రోజుకు వారి శాతం తగ్గిపోతోంది. 2001వ సంవత్సరంలో ప్రతి వెయ్యి మంది బాలురకు 961 మంది బాలికలు ఉంటే 2011వ సంవత్సరానికి అది 493కు పడిపోయింది. ఈ సమస్యను ఒక సామాజిక సమస్యగా భావించాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి వస్తాయని ఆశించడం జరిగింది. కానీ, ఇతర పార్టీలు లేకపోవడం బాధాకరమైన విషయం. అందుకనే ఆడపిల్లల సంరక్షణ కోసం ఏదో ఒకటి చేయాలనే ఆలోచన నుంచి పుట్టిందే మన గౌరవ ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక ఈ 'బంగారుతల్లి' అని నేను తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఈ సమస్య ఒక్క రోజుతోనో, ఒక సంవత్సరంతోనో పరిష్కరించేది కాదు. దీన్ని దీర్ఘ కాలికంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. దీన్ని ప్రతి సంవత్సరం కూడా మనం ఆడపిల్లల సంరక్షణ కోసం తగు చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. అందుకనే ఈ రోజున సదరు పథకానికి సంబంధించి బిల్లు రూపంలో చట్ట సభలో తీసుకురావడం జరుగుతుంది. బిల్లు ఎందుకు ప్రవేశపెట్టామో చెప్పడం కూడా జరుగుతుంది అధ్యక్షా.

రా.7.00

రోజు రోజుకి ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతూ ఉంది. ఆడ పిల్లల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. ఆడ పిల్లలను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. దీనిని సామాజిక సమస్యగా గుర్తించవలసిన అవసరం ఉంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా వుందన్న భరోసా ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆడ పిల్లల హక్కులను పరిరక్షించవలసిన అవసరం ఉంది. పుట్టినప్పటి నుండి 21 సంవత్సరం వరకు తన కాళ్ల పైన తాను నిలబడే విధంగా చెయ్యవలసిన అవసరం ఉంది. అందుకనే ఈ చట్టం ద్వారా ఈ ఒక్క సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో ఆలోచన చేయకుండా కొన్ని సంవత్సరాలకు సరిపడ్డట్టుగా బడ్జెట్ అలాట్ అయ్యే విధంగా చేయాలంటే చట్ట రూపంలో చేయవలసిన అవసరముందన్న ఆలోచనతోనే దీనిని చట్ట రూపంలో తీసుకురావడం జరుగుతోంది. ఈ బిల్లు ద్వారా లాంగ్‌టెర్మ్‌లో తప్పకుండా గర్ల్స్ సెక్స్ రేషియోను పెంచుతుందనే నమ్మకం కలుగుతోంది. రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం దాదాపు ఎనిమిది లక్షల మంది ఆడ పిల్లలు పుడుతున్నారు. మరి ఎనిమిది లక్షల మందికి కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మే 1వ తారీకు, 2013 నుంచి జన్మించి, తెల్ల రేషన్ కార్డ్ వున్న ప్రతీ కుటుంబంలో ఇద్దరు ఆడ పిల్లలకి దీనిని వర్తింపచేయడం జరుగుతుంది. ఈ బిల్లును అనాధలకు, విడిచిపెట్టిన పిల్లలకు కూడా వర్తింప చేయడం జరుగుతుంది. దీనికి నోడల్ ఏజెన్సీగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఉంటుంది. ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ కింద రూరల్ ప్రాంతాలలో 'సెర్ప్', అర్బన్ ఏరియాల్లో 'మెప్మా' ఉంటుంది. ఈ స్కీమును సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడానికి రాష్ట్ర స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన స్టేట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ కింద జిల్లా లెవెల్లో కలెక్టరు గారు, డివిజన్ లెవెల్లో సబ్ కలెక్టరుగారు గానీ, ఆర్.డి.ఒ. గానీ, మండల

లెవెల్లో తహసిల్దారు ఉంటారు. గ్రామంలో విలేజ్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ ద్వారా ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో దీంట్లో రూపొందించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రతీ సంవత్సరం ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతుంది. పాప పుట్టక ముందు నుంచి కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వల్ల IMR, MMR తగ్గించడానికి ఆస్కారంగా "ఇందిరమ్మ అమృత హస్తం" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఆడ పిల్ల పుట్టక ముందు గర్భిణీ స్త్రీ ని నమోదు చేసుకుని ఆడ పిల్ల పుట్టిన తర్వాత వారికి ఇనిస్ట్యూషనల్ డెలివరీ ఎంకరేజ్ చేసే విధంగా ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా ఆడ పిల్లలకి, తల్లికి సేఫ్ ఇనిస్ట్యూషనల్ డెలివరీ ఏర్పాటు చేయడం, కరెక్ట్‌గా ఇమ్యునైజేషన్ జరిగే విధంగా చూడడం, అంగన్ వాడీలో ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ వచ్చే విధంగా చూడడం, తప్పనిసరిగా 8 సంవత్సరాలు ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు వచ్చేలా చూడడం, 2 సంవత్సరాలు ఉన్నత విద్యకు వచ్చేలా చూడడం, డిగ్రీ పూర్తి చేసే విధంగా చూడడం, స్వయం ఉపాధి కల్పించడం కోసం స్కిల్ ట్రెయినింగ్ ఇచ్చే విధంగా రూపొందించడం జరిగింది. ఇవన్నీ కూడా ఆడ పిల్లకు అందినట్టయితే, తన కాళ్లపైన తాను నిలబడగలమనే ఆత్మస్థైర్యం తప్పకుండా కలుగుతుందని నేను తెలియజేస్తున్నాను. సెంట్రల్ ఎలక్ట్రానిక్ రిజిస్ట్రీ ద్వారా, ఆన్‌లైన్ డాటా బేస్ ద్వారా వారికి కండిషనల్‌గా మనీ ట్రాన్స్‌ఫర్ సిస్టం ద్వారా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏవైనా తప్పులు జరిగినట్టయితే పెనాల్టీలు, సోషల్ ఆడిట్ కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. కాబట్టి ఈ బిల్లును అందరూ సమర్ధించి కన్సిడర్ చేయవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

మిస్టర్ స్పీకర్ః వంగ గీతా విశ్వనాథ్ గారు మీరు మాట్లాడండి.

శ్రీమతి వంగ గీతా విశ్వనాథ్ (పిఠాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా . చాలా సంతోషం. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి, రాష్ట్ర కేబినెట్‌కి, ప్రత్యేకించి గౌరవ మంత్రి శ్రీమతి సునీతా లక్ష్మా రెడ్డి గారికి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆడ పిల్లల తల్లి దండ్రుల తరపున కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంత చారిత్రాత్మకమైన బిల్లుని సభలో ప్రవేశ పెట్టినందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ బిల్లుని ప్రవేశ పెట్టిన సందర్భంగా ముఖ్యంగా ఆడ పిల్లల గురించి దేశం లోనే ప్రధానమైన సమస్యగా, ఆడ పిల్లల జననమంటేనే సమస్యగా ఏర్పడిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఆర్థిక పరమైన, విద్యా పరమైన, ఇతర అంశాల కారణంగా ఆడ పిల్లను కడుపులోనే చంపేసే పరిస్థితులు ఏర్పడుతున్న వాతావరణం మనకు కనిపిస్తూ ఉంది. ముఖ్యంగా తల్లి దండ్రులు పిల్లల కోసం ఎంతో ఎదురు చూసే పరిస్థితిలో బిడ్డని కడుపులోనే చంపేసే పరిస్థితికి గల కారణాల్ని ప్రభుత్వం గుర్తించడం నిజంగా చాలా మంచి విషయం. రాష్ట్రం లోనే అనేక పథకాలు ఆడ పిల్లల విద్యను ప్రమోట్ చేయటానికి

కానీ, ఆరోగ్యాన్ని ప్రమోట్ చేయటానికి కానీ, అనేక రకాలుగా ఆడ పిల్లల అభ్యున్నతి కోసం వున్నప్పటికీ కూడా ఇవి పూర్తిగా సరిపోనందున గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఈ చట్టం ద్వారా ఆడ పిల్లలకు భద్రతా భావం, ముఖ్యంగా తల్లి దండ్రులకు ఆడ పిల్లలను కంటే ఇక ఇబ్బంది లేదు, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంది కాబట్టి ఆడ పిల్ల యొక్క చదువు, అన్నిటికి కూడా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందనే నమ్మకం ఇప్పుడు ఏర్పడటం జరుగుతుంది. ముఖ్యంగా మనం చూసినట్లయితే దేశంలోని పట్టణాల్లో ఇప్పుడు స్టాటిస్టిక్స్‌ను పరిశీలించినట్లయితే ఎక్కడ బాగా విద్యావంతులున్నారో, ఎక్కడ బాగా ఉద్యోగస్తులున్నారో, ఎక్కడ బాగా ఆర్థికంగా బలపడ్డారో అటువంటి ప్రాంతాల్లో, దేశంలోనే ఢిల్లీ, పంజాబ్, ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాల్లో, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా చూసుకుంటే Statistical Abstract - 2012 ను పరిశీలించినట్లయితే ముఖ్యంగా కొంచెం అభివృద్ధి చెందిన హైదరాబాదు లాంటి పట్టణాల్లో కూడా ఆడ పిల్లల రేటు తగ్గే పరిస్థితి వుందని ఇందులో కనపడుతూ ఉంది. అదే విధంగా అనంతపూర్ లాంటి జిల్లాల్లో చూసుకొన్నప్పుడు 925 కి ఆడ పిల్లల రేటు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి వీటినన్నిటినీ కూడా పరిగణలోకి తీసుకుని ఆడ పిల్లల సమస్య అంటే కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్యో లేక ఆడ పిల్లలు గల తల్లి దండ్రులకు మాత్రమే సంబంధించిన సమస్యగా మనం పరిగణించకూడదు. ఇది సమాజం మొత్తానికి సంబంధించిన ఒక సమస్య. సమాజంలో అన్ని రకాలుగా సమతుల్యం ఉండాలంటే తప్పనిసరిగా ఆడ పిల్లల పట్ల ఏర్పడుతున్న అభద్రతా భావాన్ని , ఆర్థిక పరిస్థితుల్ని, వీటన్నిటినీ తొలగించినట్లయితేనే, తల్లిదండ్రులకు ప్రభుత్వం భరోసా ఇచ్చినట్లయితేనే ఆడ పిల్లల జననాల రేటు పెరగాడానికి అవకాశం ఉంటుందనే కోణంపై గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టి పెట్టడం చాలా చాలా అభినందనీయం. అంతే కాకుండా ఈ దేశ చరిత్రలోనే ముఖ్యంగా మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అట్టడుగు, బలహీన వర్గాలైన ఎస్.సి, ఎస్.టి. లకు సంబంధించిన సబ్ ప్లాన్‌ను ఆమోదించడంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉండే మేమందరం కూడా గర్వపడే విధంగా ఎస్.సి, ఎస్.టి. సబ్ ప్లాన్‌కు చట్ట బద్ధత కల్పించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమని, మన గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు అని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఈ పరిస్థితిల్ని గమనించిన తర్వాతే ఎవరి ఇష్టా ఇష్టాలుకో, రాజకీయ కారణాలకో, లేదా ఆర్థిక కారణాల్లో చెప్పి ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా ఆడ పిల్లలకు సంబంధించి బడ్జెట్‌లోగానీ, మిగతా విషయాల్లో గానీ ఈ బిల్లుని కొనసాగకుండా ఎవరైనా ప్రయత్నం చేయకుండా ఉండేందు కోసం ఈ బంగారు తల్లి చట్టాన్ని చట్ట బద్ధత చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లుని ప్రవేశ పెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు గానీ, ఈ ప్రభుత్వం గానీ, కేబినెట్ గానీ ఓట్లు కోసమో లేదా పార్టీ ప్రచారం కోసమో చేసినట్లయితే ఒక పథకాన్ని అనౌన్స్ చేసి వదిలి పెట్టే పరిస్థితి ఉంటుంది. కానీ అలా కాకుండా ఈరోజు చట్ట బద్ధత చేయాలి అని అనుకున్నారంటే ఆడ పిల్లల పట్ల, ఆడ పిల్లల గల కుటుంబాల పట్ల వున్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఎంత వుంది అనేది తెలుస్తుంది.

రా.7.10

అధ్యక్షా, 'బంగారు తల్లి' పథకానికి చట్టబద్ధత తీసుకు రావడం వల్ల చాలా మంది తల్లితండ్రులు సంతోషించడం జరుగుతుంది. ఆడపిల్లల తల్లితండ్రులు కూడా కొద్ది కొద్దిగా మారుతున్నారు. ఆడపిల్లల్ని చదివించాలని కోరుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా కేంద్రంలో శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో ఉపాధి హామీ పథకం తీసుకురావడం ద్వారా ఎప్పుడూ లేని విధంగా, ఇన్ని సంవత్సరాలుగా .....

మిస్టర్ స్పీకర్ః టాపిక్ డైవర్ట్ అవుతోంది. బిల్లుకు సంబంధించినంత వరకు మాట్లాడండి.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ ః సర్. బిల్లు గురించే మాట్లాడుతాను సర్. ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలకు న్యాయం జరిగింది. ఆడ వారికీ, మగ వారికీ సమాన వేతనాలు ఇవ్వాలని ఎన్నో పోరాటాలు జరుగుతూ ఉన్నాయి. ఎవ్వరూ కూడా సమాన వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో ఆడవారికి, మగ వారికి ఒకే విధంగా కూలీ వేతనాలు ఇవ్వడం జరుగుతూ ఉందని ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. అంతే కాకుండా ముఖ్యంగా ఆడపిల్లల యొక్క భద్రత విషయంలో గానీ, ఆరోగ్యం విషయంలో గానీ ఈ బిల్లులో పొందు పరచిన విధంగా, ఎక్కడికక్కడ ప్రత్యేకంగా స్టెప్స్ తీసుకునే విషయంలో గానీ, దీనిని సరిగ్గా అమలు జరిగేలా చూడవలసిన అధికారులు, సంస్థలను సవివరంగా ప్రతిపాదిస్తూ బిల్లులో పొందుపరచడాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అంతే కాకుండా, ఈ ప్రభుత్వం ద్వారానే 'ఉచిత నిర్బంధ విద్య' చట్టం చేయడం వలన ఆడపిల్లలకు ఆ చట్టం ఉపయోగపడడం జరిగింది. మన గ్రామాలలో ఎలిమెంటరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ లలో ఏది ఉంటే, ఆ గ్రామంలో ఉన్న ఆడపిల్లలు అంతవరకే చదవడం జరుగుతోంది. జూనియర్ కాలేజ్ ఉంటే మాత్రమే ఇంటర్ వరకూ చదువగలుగుతారు. ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా, ఉచిత నిర్బంధ విద్యా విధానం ద్వారా చాలా వరకు గ్రామాలలో అడపిల్లలు హైస్కూల్ విద్య వరకు చదువగలుగుతున్నారు.

అధ్యక్షా, ఈ చట్టాన్ని ప్రవేశపెట్టే ముందు, ఈ బిల్లుకు సంబంధించి నేను కొన్ని సూచనలు చేయదలచాను. ఈ బిల్లులో ఫ్యామిలీ ప్లానింగ్‌కు సంబంధించిన అంశాన్ని ఎక్కడా కూడా జతచేయక పోవడమనేది స్వాగతించే విషయం. ఎందుకంటే, ఒక్క అడపిల్లే ఉండాలి, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకుంటేనే ఈ చట్టం వర్తిస్తుంది అనేటువంటి అంశాలు ఈ బిల్లులో పెట్టినట్లైతే చాలా మంది ఈ చట్టాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉండక పోవచ్చు. అటువంటి ఇబ్బందులకు అవకాశం లేకుండా,

కుటుంబంలో ఇద్దరూ అడపిల్లలు ఉన్నట్లైతే ఈ చట్టాన్ని ఉపయోగించుకునే అవకాశం కలిగే విధంగా రూపొందించడం చాలా మంచి విషయం. మొట్టమొదటి కాన్పులో కవల పిల్లలుగా ఆడపిల్లలు పుట్టినట్లైతే ఈ చట్టాన్ని ఉపయోగించుకుంటారు. కానీ, అధ్యక్షా, ఆ తల్లితండ్రులకు మొదట ఒక్క అడపిల్ల ఉండి, రెండవ కాన్పులో కవల పిల్లలుగా ఇద్దరు ఆడపిల్లలు పుట్టినప్పటికీ, వారు కూడా ఈ చట్టాన్ని ఉపయోగించుకునే విధంగా చట్టంలో క్లారిటీ ఉండాలి. అలా లేని పక్షంలో అడపిల్లలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. ఆ విధంగా చేయమని మిమ్మల్ని కోరుతున్నాను.

అధ్యక్షా, పురుషుల యొక్క లిటరసీ రేటు 75.66 శాతం ఉంటే, ఆడపిల్లల యొక్క లిటరసీ రేటు కేవలం 59.74 శాతం మాత్రమే ఉంది. ఈ 'బంగారు తల్లి' చట్టం ద్వారా ఆడపిల్లలు కూడా చదువుకునే అవకాశం ఉంటుంది. మగవారు చదువుకుంటే ఆ విద్య వారికే పరిమితం అవుతుంది. ఆడవారు చదువుకుంటే మాత్రం ఆ కుటుంబం అంతా విద్యావంతులు అవుతారు, తద్వారా ఆ సమాజం అంతా కూడా విద్యావంతం అవుతుందని మహాత్మా గాంధీ, అంబేద్కర్ వంటి మహానుభావులు కూడా ప్రధానంగా చెప్పడం జరిగింది. ప్రధానంగా విద్య, ఉద్యోగాల విషయంలో 33 శాతం రిజర్వేషన్ రావడం, స్థానిక సంస్థల విషయంలో 50 శాతం రిజర్వేషన్ రావడం ద్వారా ఎక్కువ మంది మహిళలు రాజకీయాలలోకి రావడానికి కూడా చక్కటి అవకాశం ఏర్పడుతుంది.

MR. SPEAKER: Lot of lady members want to contribute. అందరికీ అవకాశం ఇవ్వండి.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ః అధ్యక్షా, 'బంగారు తల్లి' కదా, మహిళలు అందరూ మాట్లాడుతారు. ఈ చట్టాన్ని తేవడానికి అన్ని పార్టీల వారందరూ కూడా తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి సహకరించి ఉంటే బాగుండేది. ముఖ్యంగా ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్ గానీ, ముఖ్యమైన బిల్స్‌ని చట్ట రూపంలో చేసినప్పుడు గాని ప్రతి పక్షాలు పాల్గొనకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ఎస్.సి. ఎస్.టి.ల పట్ల, మహిళల పట్ల, ఆడపిల్లల పట్ల చిత్తశుద్ధి ఉంటే తప్పనిసరిగా ఏదో ఒక రకంగా సర్దుకొని సభలో ఉండేవాళ్ళు. కేవలం రాజకీయ పరమైన అంశాలకే ఎక్కువ ప్రాధాన్యత తప్ప, సమాజంలో ఉండే అట్టడుగు వర్గాలను పైకి తీసుకు రావాడానికి సంబంధించిన బిల్లులలో మనం కూడా పాల్గొనాలి, మనం కూడా మంచి విషయాలు చెప్పాలి, చట్టం కట్టుదిట్టంగా అమలు అయ్యేలా తగు సూచనలు చేయాలని వాళ్ళకి లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఏది ఏమైనప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి, సునీతా లక్ష్మారెడ్డి గారికి, కేబినెట్ మొత్తానికి కూడా 'బంగారు తల్లి' బిల్లును ప్రవేశ పెట్టినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీమతి పి.ఎం.కమలమ్మ (బద్వేలు)ః థ్యాంక్యూ అధ్యక్షా. ప్రధానంగా 'బంగారు తల్లి' బిల్లును చట్టబద్ధం చేసే విషయంలో, స్త్రీలమైన మేమందరమైతేనేమి, బంగారు తల్లులమైతేనేమి, అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి స్త్రీలందరమూ కూడా ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సాధారణంగా మంత్రులు గానీ, ముఖ్యమంత్రులు గానీ చట్టాలు చేసేటప్పుడు, ఆ చట్టాలను కేవలం చట్టాలుగా చూసేటువంటి ఆనవాయితీ ఉన్న ప్రస్తుత కాలంలో, మన ముఖ్యమంత్రి గారు ఏ చట్టం చేసినా కూడా, పూర్తి నిబద్ధతో నూటికి నూరు శాతం ఆ చట్టాన్ని అమలు పరచే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆకాశంలో సగభాగం స్త్రీలు అంటారు.  ఒక కుటుంబంలో స్త్రీ చదువుకున్నదైతే, ఆ కుటుంబమంతా కూడా చదువుకున్నట్లే అవుతుంది.

అధ్యక్షా, లింగ వివక్షత అనే కారణం చేత, వెనుకబడిన తరగతుల వారు ముఖ్యంగా స్త్రీలకు సంబంధించి విద్యకు, అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వకుండా, పురుష సంతతిని మాత్రమే బలపరుస్తున్నటువంటి ఈ రోజుల్లో, సోనియా గాంధీ గారి నేతృత్వంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు స్త్రీలకు సంబంధించి అనేక క్రొత్త ప్రోగ్రాంలు ప్రవేశ పెట్టారు. వాటిలో భాగంగా 'ఇందిరమ్మ అభయ హస్తం' పథకం ప్రారంభించడం జరిగింది. ఆ పథకంలో ఒక స్త్రీ గర్భిణిగా ఉన్నప్పటి నుంచి, పుట్టినటువంటి బిడ్డకు 5 సంవత్సరాలు వచ్చేంత వరకు వారి సంరక్షణంతా ప్రభుత్వమే చూసే విధానం ఉంది. అంగన్‌వాడీ కేంద్రాలలో కూడా వారికి గ్రుడ్డు, పాలు వంటి మంచి పౌష్టికాహారం అందేలా చూసే విధానం ఉంది. ఇలా అనేక పథకాలు ఉన్నాయి. అయితే వీటన్నంటిని కూడా ఏదో కొంత కాలం వినియోగించి, వదిలివేయబడకుండా, ఒక చట్టాన్ని తీసుకురావాలనే సదుద్దేశం ముఖ్యమంత్రి గారికి కలగడం చాలా హర్షించదగిన విషయం.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి స్త్రీలపై ఎంత అభిమానం ఉందంటే, ఇళ్ళ పట్టాలు, స్వయం సహాయక బృందాలు, ఇటువంటి ప్రతీ ప్రోగ్రాంలో కూడా స్త్రీలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి 'ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్'కు మన రాష్ట్రంలో మాత్రమే చట్టబద్ధత చేసే విషయంలో ముఖ్యమంత్రిగారు ఎంతో శ్రద్ధ చూపుతూ, నిమ్న జాతులకు, నిమ్న వర్గానికి, ఉన్నత వర్గానికీ ఉన్నటువంటి గ్యాప్‌ను తగ్గించే ప్రయత్నంలో అనేకమైన పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా, సామాజిక ఆడిట్, చెల్లింపు విధానం వంటి ఎన్నో అంశాలను ఈ బిల్లులో క్రోడీకరిస్తూ, చట్టాన్ని పకడ్బందీగా, నూటికి నూరు శాతం సక్రమంగా అమలు జరిగే విధంగా ఉండాలని  అభిలషిస్తున్న ముఖ్యమంత్రి గారిని ఒక ఉదాహరణగా తీసుకోవలసిన అవసరం ఉంది.  అట్టడుగున ఉన్న సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే విధంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.20

శ్రీమతి జయసుధ కపూర్(సికింద్రాబాదు)ః అధ్యక్షా, ఈ మధ్య కాలంలో మనం చూస్తున్నాం పెరిగిపోతున్న భ్రూణ హత్యలు, తరగిపోతున్న ఆడపిల్లల సంఖ్య. ఆడపిల్ల అనగానే ఖర్చు అవుతుందని రూ.50/-లకు కూడా అమ్మేస్తున్నారు. సమాజం ఎటు వెళ్ళిపోతుందో అని అలోచించుకొనే సమయం ఇది. ఇలాంటి సమయంలో 'బంగారు తల్లి' పథకాన్ని ప్రకటించి, చట్టబద్ధత కల్పించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారిదే. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బంగారు తల్లి పథకం చాలా గొప్ప పథకం. ఈ పథకాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళాలంటే అన్ని పార్టీల నాయకులు సహకరించాలి. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇక్కడ లేకపోవడం చాలా బాధాకరంగా ఉంది, ఎందుకంటే వారి ఆలోచనలు, సలహాలు కూడా అవసరం. వారు ఉంటే చాలా సంతోషంగా ఉండేది, వారు లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ఈ పథకం మన దేశం సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇంత గొప్ప పథకాన్ని అందించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారికి, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి గారికి, మంత్రి మండలికి, అధికారులకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శ్రీమతి బి. ముత్యాల పాప(నర్సీపట్నం)ః అధ్యక్షా, ఆడపిల్ల భారం కాదని, ఇంటికి మహాలక్ష్మి అని ఆ విశ్వాసం ఉంచి ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం మన రాష్ట్ర ప్రభుత్వం 'బంగారు తల్లి' పథకం ప్రవేశపెట్టడం జరిగింది. స్త్రీల అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రి గారు 'ఇందిరా క్రాంతి పథం', 'స్త్రీ నిధి', 'వడ్డీలేని రుణాలు', 'ఇందిరమ్మ అమృత హస్తం', 'జననీ సురక్ష' వంటి ఎన్నో మహోన్నత పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. మరో అడుగు ముందుకు వేసి 'బంగారు తల్లి' పథకానికి చట్టబద్ధత కల్పించడం అవసరమని, బాలిక తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి 21 సంవత్సరాల వయస్సు నిండే వరకు, ఆర్థికంగా, విడతలు విడతలుగా గ్రాడ్యుయేషన్ అయ్యే వరకు తెల్లకార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వర్తించేలా తల్లితండ్రులతోపాటు ప్రభుత్వం కూడా చేయూతనిచ్చే విధంగా ఉంది. దానికి నేను మనస్ఫూర్తిగా మద్ధతు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ స్త్రీ జాతి గర్వించే విధంగా మహిళా సాధికారతకు కృషిచేస్తున్న గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి మా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ పథకం ఆమోదిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనో లేక వేరే కారణాల వల్లనో ప్రతిపక్ష నాయకులు సభ నుంచి వాకౌట్ చేశారు. వాకౌట్ చేసిన వారిలో కూడా చాలా మంది బంగారు తల్లులు ఉన్నారు. నిజంగా వారందరూ మాట్లాడి ఈ పథకానికి మద్దతు తెలిపాల్సిన అవసరం ఉంది. ఈ మహోన్నతమైన అవకాశాన్ని దుర్వినియోగం చేసి వాకౌట్ చేశారు, కాబట్టి మేము పూర్తిగా మద్దతిస్తూ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి, మంత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి బి. ఉషారాణి (పాలకొల్లు)ః అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో మన రాష్ట్రంలోని బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన కల్పించడం కోసం 'బంగారు తల్లి' పథకాన్ని ప్రవేశపెట్టి, దీనికి చట్టబద్ధత కల్పించడమైనేది హర్షించదగ్గ విషయం. బంగారు తల్లి పేరు చెప్పగానే ముఖ్యమంత్రి కళ్ళల్లో కనిపించే సంతోషానికి మేము ఎంతో సంతోషిస్తున్నాం. శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి గారి ద్వారా ప్రవేశపెట్టడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాం. బాలిక పుట్టినప్పటి నుంచి 21 సంవత్సరాలు వయస్సు వచ్చేవరకు ప్రతి బాలిక విద్యావంతులవ్వాలని ఆ బాలిక సంరక్షణ తల్లిదండ్రులకు భారం కాకూడదని, ఆడపిల్ల పుట్టగానే మా ఇంట బంగారు తల్లి పుట్టిందని, మహాలక్ష్మి పుట్టిందని తల్లిదండ్రులు ఆనందపడేలా ఆలోచన చేసిన ముఖ్యమంత్రి గారు నిజంగా ధన్యులు. మహిళలందరూ ఆయనను గుర్తుంచుకుంటారని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఇటువంటి మంచి పథకం ప్రవేశపెట్టినపుడు, బాలికల సంరక్షణ కోసం చట్టం చేస్తున్నప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనకపోవడం నిజంగా దురదృష్టకరం. తెలుగుదేశం పార్టీ  చిత్తశుద్ధి లేకుండా ఉంది, ఇది చాలా బాధాకరం. వారు కూడా పాల్గొని ఉంటే వారి గొప్పతనం అందరికి తెలిసి ఉండేది.

బాలిక కడుపులో ఉందనగానే సంరక్షణ, పెంచడం, చదివించడం, పెళ్ళి చేయడం భారం అనే ఆలోచనలో తల్లిదండ్రులు ఉంటారు. మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఇలా ఆలోచించడం పోతుందనిపిస్తుంది. ఆడపిల్లను కన్న ప్రతీ తల్లి సంతోషించాల్సిన రోజు వచ్చింది. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి చదువు పూర్తి అయ్యే వరకు రూ.55,000/- ఇస్తూ, పెళ్ళి బాధ్యత కూడా ప్రభుత్వమే వహిస్తూ రూ.1,00,000/- ఇవ్వడం వలన ఆడపిల్లల తల్లిదండ్రులు సంతోషిస్తారు. బాలురకు ఏ మాత్రం తీసిపోని విధంగా బాలికలు రుజువు చేస్తున్నారు. సమాజం మారింది, కట్టుబాట్లు మారాయి. ఆడపిల్లలు, మహిళల కోసం కొత్త కొత్త చట్టాలు తీసుకురావడం జరిగింది. ఆ చట్టాలను సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.  ఈ చట్టాలు సక్రమంగా అమలు జరిగినపుడు తల్లిదండ్రులు ఆడపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించడంతోపాటు వారికి ధైర్యం కూడా కలుగుతుంది. యావత్ భారతదేశంలో ఉన్న కాంగ్రెసు పార్టీని ఏకతాటిపై నడిపిస్తున్న శ్రీమతి సోనియా గాంధీ మహిళ, షీలాదీక్షిత్, జయలలిత, మమతా బెనర్జీ లాంటి మహిళలు ముఖ్యమంత్రులు, ధైర్యవంతులు, సాహసవంతులు, పరిపాలనా దక్షులు, సమర్ధవంతులు, అంతరిక్షంలోకి వెళ్ళి 3 నెలలు ఉండి సురక్షితంగా తిరిగివచ్చిన కల్పనాచావ్లా లాంటి వారు ఉన్నారు. అయినప్పటికీ స్త్రీలకు భద్రత కరువవుతుంది. సమాజంలో ఇంకా మార్పు రావల్సిన అవసరం ఉంది. అయిదు సంవత్సరాల బాలిక నుంచి 60 సంవత్సరాల స్త్రీ వరకు అత్యాచారాలకు గురి కావడం జరగడం చాలా దురదృష్టకరం. ఈ మధ్య ఢిల్లీలో జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించుకొని సిగ్గుపడే విధంగా ఉంది. 'నిర్భయ' చట్టం వచ్చినందున దాన్ని సక్రమంగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించవలసిందిగా ఈ సభాముఖంగా కోరుతున్నాను. ప్రభుత్వం స్థానిక సంస్థలలో 50

శాతం మహిళా రిజర్వేషన్‌ను కల్పిస్తున్నందుకు మహిళలందురూ హర్షిస్తున్నారు. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్‌ను కల్పిస్తే మహిళలు రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయి, దానికి చాలా సంతోషిస్తారు. మహిళలు అన్ని రంగాలలో ముందున్నారు. ఈరోజు బాలికలే రేపటి మహిళలు కాబట్టి తప్పకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రతి ఇంటా ఆడపిల్ల పుడితే బంగారు తల్లి పుట్టిందని, మహాలక్ష్మి పుట్టిందని సంతోషించే రోజు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.30

Smt.Christine Lazares(Nominated): Thank you very much Speaker Sir for the opportunity given to me to speak on a very very important Bill. The Hon'ble Minister has already briefed about the aims and objects of the Bill. Sir, I want to congratulate her along with our Hon'ble Chief Minister who is at the helm of affairs. I am glad to say that every word in this Bill may be changed a little later but definitely it is a leap of the girl child into womanhood. We have talked so much about the girl child. But now, the transition of a girl child into womanhood is something that we are going to see in reality. Sir, it is also a full inclusion of the girl child which will make her a contributing citizen at the end of the day. That is what we need. Many of our women legislators have already spoken on some issues. But I believe that 'accountability' is a key word here and I am sure that every MLA should be made accountable in this area. But how it will become possible, I do not know. But definitely, we can make some provisions that MLA in the Constituency should be made responsible on the lines of RTA Act. Sir, I want to particularly congratulate the Hon'ble Chief Minister because he has made the Government an integral part of the family and it is a very very yeoman service that we are doing. And I am sure that every single person in the State of Andhra Pradesh will definitely look upon this as a great step towards womanhood. Thank you very much Chief Minister Garu, Madam Sunita Laxma Reddy and the entire Cabinet.

శ్రీమతి కె. కమల (మంగళగిరి)ః అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టి, దానికి ఒక రూపం ఇచ్చిన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారికి, మహిళా, శిశు సంక్షేమ శాఖామాత్యులైన శ్రీమతి సునితా లక్ష్మారెడ్డిగారికి మహిళల తరపున నా ధన్యవాదాలు. భారతదేశం మాతృస్వామ్య దేశమని చరిత్రలో మనం చదువుకున్నాము. ప్రస్తుతం చూస్తే, ఆడపిల్ల పుడితే బరువు అని అంటున్నారు. ఆడపిల్ల పుడితే మైనస్‌అనీ, మగ పిల్లవాడు పుడితే ప్లస్‌అని, భ్రూణ హత్యలు చేస్తూ ఉన్నారు. ఆడపిల్లల పుట్టుక అనగానే ఆ భారాన్ని తప్పించుకోవాలని, ఆర్థికపరమైన కారణాలు, సామాజిక పరమైన కారణాలతో ఈ విధంగా చేయడం వల్ల సమాజంలో ఆడపిల్లల సంఖ్య చాలా తగ్గుతోంది. కాబట్టి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, పౌష్టికాహారంతో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండాలనే ఉద్ధేశ్యంతో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వం నుండి అంగన్‌వాడీ టీచర్ల ద్వారా పోష్టికాహారం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన పిల్లలను సమాజానికి ఇవ్వడానికి కృషి జరుగుతోంది. ఇందిరమ్మ అభయ హస్తంఅనే పథకాన్ని పెట్టి ఆడపిల్లలే కాదు,

సమాజంలో ఉన్న తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలనే ఎన్నో కార్యక్రమాలు చేశారు. అందుకుగాను మహిళా లోకం అంతా కూడా వారికి రుణపడి ఉండాలని భావిస్తున్నాను. నాకు ఒక చిన్న సందేహం ఉంది. బాలికా సంరక్షణ యోజనా పథకం ఉంది. ఆడపిల్లలు ఇద్దరు పుడితే ఇద్దరికి రూ.30,000 చొప్పున, ఒక ఆడ పిల్ల పుడితే రూ.1.00 లక్ష ఇవ్వడం చేస్తున్నాము. అది, ఇది రెండూ క్లాష్ అవుతాయా? ఆ పథకం క్రింద వచ్చిన వారికి ఈ పథకం వర్తిస్తుందా? మున్సిపల్ ప్రాంతాల్లో కమీషనర్స్‌కి దీనిని ఇచ్చారు. రూరల్ ప్రాంతాల్లో తహ శీల్దారుకు ఇస్తున్నారు. గ్రామీణ సమైక్య సంఘాల్లో ఎండిఓ చూస్తున్నారు. తహశీల్దారు ఈ పథకాన్ని అమలుచేస్తారా, లేదా ? మరొక చిన్న సందేహం. ఆడిట్‌కి సంబంధించి, ఉపాధి హామీ పథకం క్రింద సామాజిక ఆడిట్ ఉంది. తప్పు జరిగిన తరువాత ఆడిట్ కన్నా, ప్రతీ నెలా ఆడిట్ చేసి, ఇటువంటి పథకాలను ప్రజలందరి ముందుకు తీసుకువెళ్లడానికి యంత్రాంగాన్ని సమైక్య పరచాలని కోరుతున్నాను. స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా ఫోన్ చేస్తే చాలా రూ.10,000, 48 గంటలలో గ్రూపులకు ఇస్తారని చెబుతున్నారు. ఒక ఫోను ద్వారా లోను ఇస్తే, అది అంత విజయవంతం అవుతుందో, లేదో? నిజమైన లబ్ధిదారులకు వెళుతుందో, లేదో? అధికారులు ముందుకు రాగలుగుతారా? కాబట్టి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలి. ఈ పథకాలన్నీ విజయవంతం అయితే, మన రాష్ట్రం ఒక ఆదర్శవంత రాష్ట్రంగా ఉంటుందని భావిస్తూ, ఈ బిల్లును సమర్థిస్తూ, ఆమోదించాలని కోరుతూ, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AHMED BIN ABDULLAH BALALA (Malakpet): Speaker Sir, a Bill has been introduced for social and economic development of a girl child. But I have a few queries about it. Sir, in the year 2005 on the same grounds 'Lakhpati Scheme' was introduced by the same Congress Government. What will happen to that scheme? Now a new Bill has been introduced by name 'Bangaru Talli'. According to me, 'Lakhpati Scheme was much better. My question is that if the Government is really interested to protect the girl child, I would like to know the reasons as to why 'Lakhpati Scheme' was not given budget properly.

صاحب! جس طرح سے وہ لکھپتی اسکیم ایک بار introduce ہوئی، اس کے بعد اس کے لئے کوئی فنڈ نہیں دیا گیا، دو سال سے اس کو کوئی بجٹ الاٹ نہیں کیا گیا ہو تو کیا اِس اسکیم کو لانے کے لئے اس کو روک دیا گیا یا وہ اسکیم continue ہو گی یا یہ بہتر ہے یا وہ بہتر ہے؟ بچیوں کے لئے خاص طور پر میں یہ کہنا چاہوں گا کہ اس میں یہ ہے کہ بچی جب Graduation مکمل کرے گی تو اس کو ایک لاکھ روپے ملیں گے، اور بچی کے لئے School Certificate وغیرہ کی ضرورت ہے، جبکہ ہمارے پاس کئی خاندان ایسے ہیں جن کی بچیاں مدرسوں میں پڑھتی ہیں۔ تو کیا مدرسہ کا بھی acknowledgement یا certification چلے گا ان بچیوں کے لئے؟ اسپیکر صاحب! بس میں صرف یہی پوچھنا چاہوں گا۔

I have a few more questions to ask. In these days, families cannot stay together at one place.

صاحب! خاص طور سے غریب خاندانوں میں ایسا ہوتا ہے کہ وہ ایک جگہ مل کر نہیں رہ پاتے، بلکہ دوسری جگہ منتقل ہو جاتے ہیں۔ تو ان کے دوسری جگہ منتقل ہونے کے بعد اس اسکیم کا کیا ہوگا؟ کیا ایسے لوگوں کو اس اسکیم کا فائدہ ملے گا؟ ایک ضلع سے دوسرے ضلع کو جانے کے بعد کیا وہ اس اسکیم سے استفادہ کر سکیں گے؟ تو اسپیکر صاحب! میرے کہنے کا مقصد یہ ہے کہ جب حکومت کوئی اسکیم لے کر آتی ہے تو وہ یہ سوچ کر لے کر آئے کہ اس اسکیم سے ہماری عوام کو کیا فائدہ ہوگا، نہ یہ کہ اس اسکیم کو لاگو کرنے سے میری پارٹی کو کیا فائدہ ہوگا؟ اگر ہم عوام کی بہتری سوچتے ہوئے کوئی اسکیم لے کر آئیں، اور عوام کا اچھا کریں تو naturally عوام خود بہ خود آپ کا اچھا کرے گی۔ تو میں یہی کہنا چاہوں گا کہ لکھپتی اسکیم میں اور اِس اسکیم میں کیا فرق ہے، حکومت اس کو دیکھے۔ اگر یہ اسکیم زیادہ بہتر ہے، اور اگر حکومت بچیوں کے تحفظ کے لئے اتنی سنجیدہ ہے، تو میں پوچھنا چاہتا ہوں کہ پچھلے دو سال سے لکھپتی اسکیم کو کیوں بجٹ نہیں دیا گیا؟ بس یہی میرے چند سوالات ہیں صاحب۔ شکریہ۔

రా.7.40

డా. జయప్రకాష్ నారాయణ్ :అధ్యక్షా, ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో చక్కని బిల్‌ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఈ బిల్‌కి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కేరళ తరువాత అతి తక్కువ జనాభా కలిగి ఉన్నది మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. జననాల రేటు మళ్లీ కేరళ తరువాత అతి తక్కువ ఉంది ఆంధ్ర ప్రదేశ్ లోనే. ఒకప్పుడు తమిళనాడుకి ఉండేది ఆ స్థానం. నేడు మనం దాన్ని అధిగమించి వెయ్యి మంది జనాభాకి 17 మంది శిశువుల జననం మన రాష్ట్రంలో ఉంది. 1961వ సంవత్సరంలో వెయ్యి మందికి 40 మంది ఉండేవారు. నేడు అది 17కి వచ్చింది. మరణాల రేటు కూడా వెయ్యి మంది జనాభాకి 25 మంది చనిపోతుండగా బహుశా అది నేడు ఏడున్నరకు వచ్చి ఉంటుంది. సమాజం మొత్తంలో వెయ్యి మంది మగ వారికి మహిళలు ఎంత మంది ఉన్నారన్నది లెక్కిస్తే, 1911-12లో వెయ్యి మందికి 993 మంది ఉన్నారు. ఆ తరువాత క్రమ క్రమంగా తగ్గుతూ వచ్చి 1971వ సంవత్సరంలో అతి తక్కువగా 77 మంది ఉన్నారు. 2011వ సంవత్సరానికి 992 మంది వచ్చారు. అంటే గత వంద సంవత్సరాల క్రితం ఎంతమంది మహిళలు వెయ్యి మంది మగవారికి ఉన్నారో నేడు అదే స్థానానికి దాదాపుగా వచ్చాం. ఇది గర్వించతగ్గ పరిణామం. ఆరు సంవత్సరాల వయస్సులో వెయ్యి మంది మగ పిల్లలకు 983 మంది ఆడపిల్లలు ఉన్నారు. ఇది మరింతగా పెరగాలి. సమాజంలో ప్రభుత్వాల చర్యల వల్ల గానీ, సమాజంలో పెరుగుతున్న ఆలోచనల వల్ల గానీ, ఖచ్చితంగా ఆడపిల్లల పాత్ర ఆంధ్ర ప్రదేశ్‌లో పెరుగుతోంది. దీనికి సంతోషపడాలి. మగ వారి అక్షరాస్యత రాష్ట్రంలో 70 శాతంగా ఉంటే, మహిళల అక్షరాస్యత రాష్ట్రంలో 60 శాతం మాత్రమే ఉంది. పది నుండి 15 శాతం తేడా ఉంది. ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం కాపాడేందుకు ఒక చట్టబద్ధమైన ఏర్పాటును చేసి ప్రభుత్వ సంకల్పాన్ని చూపడం, వనరులు

కేటాయించడం ఈ బిల్లు ద్వారా కనిపిస్తోంది. ఇది నూటికి నూరుపాళ్లు మంచి ఉద్దేశ్యమే. నేను నిర్దిష్టంగా రెండు, మూడు సూచనలు చేస్తాను మీరు వాటిని అమలు చేస్తారని అనుకొంటున్నాను.

ఈ చట్టానికి ఆయువుపట్టు సెక్షన్ మూడు. ఆడపిల్లలకు ఎలాంటి రక్షణ కల్పిస్తామన్నది దీంట్లో పొందుపరిచారు. దీంట్లో 3(1)(బి ) చూస్తే, ఆడ శిశువులకు, నిజానికి మగ శిశువులకు కూడా ఆ పని చేయాలి. ఆడ శిశువులకు వ్యాధి నిరోధక టీకాలను వేయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గారిని ఒక్కటే కోరుతున్నాను. ఏడాదికి దాదాపు 13 1/2 లక్షల మంది పిల్లలు పుడుతున్నారు. లేటెస్ట్ డేటా మన దగ్గర లేదు. దీంట్లో సగం మంది ఆడ పిల్లలు. ఏడాదికి వీరిలో 80,000 మంది పిల్లలు పుట్టుకతోనే వికలాంగులుగా పుడుతున్నారు. ఈ 80,000 కేసుల్లో కనీసం 30,000 కేసులు నివారించదగ్గ అంగవైకల్యంవి ఉంటున్నాయి. తల్లి గర్భంలో పిండం ఉన్నప్పుడు 'రుబెల్లా' అనే ఒక వ్యాధి వస్తుంటుంది. దీని వల్ల తల్లికి ఏమీ కాదు కానీ బిడ్డ పుట్టే నాటికి బిడ్డకి కళ్లు లేకనో, బధిరత్వంతోనో, లేక గుండె జబ్బుతోనో, అవయవాలేర్పడకపోవడం జరుగుతుంటుంది. అదృష్ట వశాత్తు దీనికి టీకాలు ఉన్నాయి. ఎమ్.ఎమ్.ఆర్. అని మనం పిల్లలకు టీకాలు వేస్తాం. ఎమ్.ఎమ్. ఆర్.లో ఆర్ అన్న పదం రుబెల్లా. కానీ ఇది ప్రభుత్వ పథకంలో లేదు. డబ్బు ఉన్న వారు ప్రైవేటు వారి వద్ద ఈ టీకాలను వేయించుకొంటున్నారు. ఎమ్.ఎమ్.ఆర్.కి మార్కెట్‌లో రీటేల్‌గా రూ.75లు అవుతాయి. అందులో రుబెల్లాకి రూ.25లు అవుతాయి. అది మాస్ మార్కెటింగ్ చేస్తే, రూ.15లు అవుతుంది. ఈ రాష్ట్రంలో పుట్టే 16 లక్షల మంది ఆడ పిల్లల్లో కనీసం 30,000 మందికి అంగవైకల్యాన్ని ఆపేవారమౌతాం. అంగవైకల్యం ఉన్న వారికి పెన్షన్ ఆపుదామనుకొన్నా ఈ పద్దు క్రింద రూ.20 కోట్లు ఖర్చు తగ్గుతుంది. ఆ డబ్బుని అంగవైకల్యం ఉన్న వారికి ఖర్చు చేయడం వల్ల మీకు పెద్దగా ఖర్చయ్యేదేమీ లేదు. అంగవైకల్యాన్ని ఆపితే బ్రతుకు బాగుపడుతుంది. ఆడ శిశువులకు ఇది అవసరం కాబట్టి దీనికి ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ కాదు కాబట్టి దీన్ని ఈ పథకంలో భాగంగా చేపట్టుమని ముఖ్యమంత్రి గార్ని, ఆరోగ్య శాఖ మంత్రి గార్ని కోరుతున్నాను. మీరు మామూలుగా చేసే ఇమ్యునైజేషన్ ఎలాగూ చేస్తారు. దీన్ని ఖచ్చితంగా చేయాలని కోరుతున్నాను.

అంగన్ వాడిల గురించి, పాఠశాల విద్య గురించి ప్రస్తావన చేశారు. చాలా అంగన్ వాడీ కేంద్రాలకు ఒక చిన్న భవనం కూడా లేదు. వారికి అద్దె రూపంలో రూ.750లు ఇస్తున్నారు. అది సరిపోదు. మనం ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పుడుఈ పథకంలోభాగంగా అంగన్ వాడీ కేంద్రాలకు కనీసం ఒకటి, రెండు రూమ్స్‌ని ఏర్పాటు చేసినట్లైతే, ఆ పిల్లలకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ఇవ్వడం మీనింగ్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేస్తున్నాను. అప్పుడు ఈ చట్టం ఉద్దేశ్యం నెరవేరుతుంది.

విద్య గురించి చాలా ప్రముఖంగా ప్రస్తావించారు. నిరుపేద, రిక్షా కార్మికుల కుటుంబాల్లో కూడా ఒక ఆడ పిల్ల మగ పిల్లవాడు ఉంటే, ఆడపిల్లను ప్రభుత్వ పాఠశాలకు, మగ పిల్లవాడిని కాన్వెంట్

స్కూల్స్‌కి శక్తికి మంచి  ఫీజలు కట్టి పంపిస్తున్నారు. సర్కారీ స్కూళ్లలో ప్రధానంగా ఉండేది ఆడపిల్లలే. ప్రభుత్వ పాఠశాల మంచిదా, లేక ప్రైవేటు పాఠశాల మంచిదా అన్న విషయానికి నేను వెళ్లదలచుకోవడం లేదు. ఈ వేళ ప్రభుత్వ రంగంలో ఖర్చు ఎక్కువ అవుతోంది, ఫలితం తక్కువ వస్తోంది. ఒక్కో పిల్లవాడి మీద ఏడాదికి రూ.25,000 ఖర్చౌతుంటే, నెలకు దాదాపు రూ.1600 ఖర్చు చేస్తుంటే ఫలితాలు రావడం లేదు. ప్రైవేటు స్కూళ్లకి రూ.900ల వరకు ఖర్చు చేసి పంపిస్తున్నారు.  లాభాపేక్ష లేకుండా ఉన్న పాఠశాలలు చాలా ఉన్నాయి. వాటిని ఎయిడెడ్ స్కూళ్లుగా గుర్తించి ఎయిడ్ అన్నది ఆడ పిల్లలను ప్రత్యేకంగా తీసుకొన్న స్కూళ్లకు ఇస్తే బాగుంటుంది. ఎయిడ్ అన్నది టీచర్లకు ఉద్యోగాలకు జీతాలకు కాకుండా ఈ ఆడపిల్లలను తీసుకొంటున్నందుకు ఒక్కో ఛైల్డ్‌కి            రూ. 7,000 నుండి రూ.8,000 ఏడాదికి మీరు ఈ పథకం ద్వారా రైట్ టు ఎడ్యుకేషన్ పథకంతో సమన్వయం చేసి ఇచ్చినట్లైతే మీకు ఖర్చు తక్కువ అవుతుంది. ఫలితం కూడా పెరుగుతుంది. పాఠశాలకు 19,000 కోట్ల రూపాయలు నేడు ఖర్చు చేస్తున్నా ఖర్చు కనపడుతోంది కానీ ఫలితం రావడం లేదు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ని మనం కొంచెం క్రియేటీవ్‌గా ఇంట్రప్రెట్ చేసినట్లైతే, దీనికి నిధులను రాబట్టవచ్చు. ఈ ఫలితం చేకూర్చవచ్చు.  మంచి ప్రమాణాలు ఉన్న, లాభాపేక్ష లేని ప్రైవేటు పాఠశాలలకు  ఆడపిల్లలను పంపే ఏర్పాటుచేసి చేయండి. మీరు పర్‌క్యాపిటా గ్రాంట్‌ని టీచర్స్‌కి ఉద్యోగాలు, జీతాలకు కాకుండా ఇవ్వండి. ఆ రకంగా చేస్తే నిజంగా విద్య వస్తుంది. సర్కారీ స్కూళ్లల్లో 96 శాతం ఎన్‌రోల్‌మెంట్ నేటికి ఉంది. కానీ విద్య ఏమి వస్తోంది. చట్టం నిర్వీర్యమౌతోంది. నిజంగా ఫలితం రావాలంటే దయచేసి మీరు ఒక ప్రయోగం మొదలు పెట్టి చూడండి.

రా.7.50

ఫలితాలు బాగా వస్తే,  స్టాండర్డ్సు గనుక బాగా వున్నాయనుకుంటే బాగావున్న స్కూల్స్‌కే ఏర్పాటు చేస్తే బాగుంటుంది.  స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న చాలా స్కూల్స్  మంచి స్టాండర్డ్స్‌తో వస్తున్నాయి.  వాటి వలన ఆడపిల్లలకు మంచి విద్య వచ్చే అవకాశముంటుంది.  ఇంటర్మీడియట్ విద్య విషయానికొస్తే  చాలా మంది ఆడ పిల్లలు  వేరే  ఊళ్లలో చదవాల్సి వస్తుందన్న కారణంతో ఇంటర్మీడియట్ కోర్సు  చదవడానికి ముందుకు రావడం లేదు. దానికి తోడు నూటికి 90  జూనియర్ కళాశాలల్లో బాత్‌రూములేవు.  ఎన్నో చోట్ల ఆడపిల్లలు సిగ్గు చంపుకుని తమకు తెలిసిన  వాళ్ల ఇళ్లకు బాత్‌రూమ్ కోసం వెళ్లాల్సి వస్తున్నది.  కాబట్టి  ఆడపిల్లల జూనియర్ కళశాలల్లో  ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అన్నది చాలా ప్రధానమైన అంశం.  మాధ్యమిక శిక్షా అభియాన్ అని ఒక పథకమున్నది. కాని  దానిని సరిగా అమలు చేయడం లేదు. చేసినా     దానిని హైస్కూళ్లకే వర్తింపచేస్తున్నారు. కాబట్టి దయచేసి ప్రధానంగా ఆడపిల్లల చదువులను దృష్టిలో పెట్టుకొని ఆడపిల్లల జూనియర్ కళాశాలలకు దానిని వర్తింపచేయండి.   మాధ్యమిక శిక్షా అభియాన్‌లో దానికి ప్రాధాన్యతనివ్వండి.  డబ్బులు కూడా  అదనంగా ఏమీ అవసరం లేదు.  ఉన్న మాధ్యమిక శిక్షా అభియాన్‌లోనే చేయండి.   ఏ కారణం చేతనో అది జరగడం లేదు. అది చేస్తే చట్టం

ఉద్దేశం నెరవేరుతుంది. చాలా మంది ఆడపిల్లలు పదవ తరగతి తరువాత కాలేజీ విద్య చదవడానికి అవకాశముంటుంది.

ఇక ప్రోత్సాహకాలు, పారితోషికాలిస్తామన్నారు. మంచిదే. ఇందాక పెద్దలు బలాలా గారు చెప్పినట్లు గతంలో అమలులో వున్న పథకాలను కూడా సమన్వయం చేస్తారన్న నమ్మకం నాకుంది. నేను కోరేదల్లా ప్రభుత్వం కూడా ఆలోచిస్తుందని నేను నమ్ముతున్నాను. 21 ఏళ్ల తరువాత డబ్బుగా చెల్లిస్తామంటే రేప్పొద్దున కట్నకానుకల సమస్యగా మారే ప్రమాదమున్నది. పెళ్లి కోసం కట్నంగా మగవాడికిచ్చి తలవంచే పరిస్థితి రాకుండా దీర్ఘకాలిక డిపాజిట్‌గా అంటే ఆ బిడ్డ ఆస్తిగా వుండేవిధంగా కొంత ఫ్లెక్సిబిలిటీ వుంచి ఏం చెయ్యాలో ఆలోచిస్తే బాగుంటుంది. ఈ డబ్బుతో మగవాడికి కట్నమిచ్చి పెళ్లి చేసే అవసరం రాకుండా ఆడపిల్లకే సొంతంగా వుండేటట్లు చేయకపోతే దీని వలన దీర్ఘకాలిక ఫలితం వుండదు. ప్రధానంగా డబ్బు వున్న వాళ్లకు, ఎగువ మధ్యతరగతి వాళ్లకు ఈ చట్టం అవసరం లేదు. ఎందుకంటే వాళ్లంతా తమ ఆడపిల్లలకు అవసరమైనవన్నీ సమకూర్చుకోగలుగుతారు. అనార్గనైజ్డ్ సెక్టార్‌లోని వారికి అంటే ముఖ్యంగా ఇళ్లలో పనులు చేసుకునే పని మనుషుల వంటి అసంఘటిత రంగంలోని , నిర్మాణ రంగంలోని వారి పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే వున్న డబ్బు, మనం కేటాయించిన నిధులు కూడా సద్వినియోగమవుతాయి. అందుకోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తూ సోదరీమణి ఒకరు చెప్పిన మాటతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో కూడా దయచేసి స్థానిక ప్రభుత్వాల ద్వారా ఈ పథకం అమలు అయ్యే ఏర్పాట్లు చేయండి. తాసీల్దారుల ద్వారా కాకుండా ప్రజలెన్నుకున్న ప్రభుత్వాల ద్వారా అమలుకు చర్య తీసుకోండి. కావాలంటే ప్రభుత్వ అజమాయిషీ పెట్టండి. స్థానిక ప్రభుత్వాల ద్వారా ఈ పథకం అమలు చేస్తారని ఆశిస్తూ , ఒక మంచి ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చినందుకు ప్రభుత్వాన్ని మరో మారు మనస్పూర్తిగా అభినందిస్తూ బిల్లుకు మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.పద్మ జ్యోతి (తిరువూరు)ః థాంక్యూ స్పీకర్ సర్, బంగారు తల్లి పథకానికి చట్టబద్దత కల్పించడానికి వుద్దేశించిన ఈ బాలికా అభ్యుదయ మరియు సాధికారత బిల్లు, 2013ను నేను స్వాగతిస్తున్నాను. ఎందుకంటే ఆడపిల్లలు,మగపిల్లల సంఖ్య విషయంలో చాలా వ్యత్యాసాలొస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి చట్టం తీసుకురావడం చాలా అవసరం. అల్పాదాయ వర్గాల్లో ఆడపిల్ల పుడితేనే తల్లిదండ్రులు వాళ్ల పోషణ, పెంపకం,చదువులు ఎలా చేయాలని చాలా బాధపడుతున్న పరిస్థితులను నేటి సమాజంలో మనం చూస్తున్నాము. అలాంటి పరిస్థితుల్లో ఆడపిల్లలు పుట్టినప్పటి వాళ్లకు 21 సంవత్సరాల వయసు వచ్చే వరకు పౌష్టికాహారం, విద్య, ఆర్థికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు మొదలైనవి పెంపొందించడానికి ఈ పథకం చాలా ఉపయోగపడుతుంది. ఆ విధంగా మహిళలు అభివృద్ధి చెందితే వాళ్ల సామర్థ్యాన్ని జాతి నిర్మాణానికి ఉపయోగించడానికి కూడా చాలా అవకాశాలుంటాయి. గత

మార్చినెల 8వ తేదీన జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా మీరు మమ్మల్ని కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కార్యక్రమాల తరపున కొత్త ఢిల్లీకి పంపించినపుడు లోక్‌సభ స్పీకర్ శ్రీమతి మీరా కుమార్ గారి అధ్యక్షతన అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. ఆనాటి సమావేశంలో మగ శిశువుల, ఆడ శిశువుల నిష్పత్తి విషయంలో అంతరం చాలా పెరిగిపోతున్న అంశం గురించి, దానిని ఏవిధంగా నిరోధించాలన్న విషయాల గురించి చర్చలు జరిగాయి. అలాంటి సమస్యకు మన ముఖ్య మంత్రి గారు ఇంత తొందరగా పరిష్కారాన్ని కనుగొనడం నాకు చాలా సంతోషంగా వుంది. అందుకు నేను మన ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇది చాలా అవసరమైన పథకం. ఇప్పటివరకు మన రాష్ట్రంలో ఆడపిల్లల కోసం ఏవైతే పథకాలు వచ్చాయో వాటన్నిటికంటే మిన్నగా వుండే పథకం కాబట్టి దీని ఇంప్లిమెంటేషన్ కూడా అంతే గొప్పగా జరగాలని, జరిపించాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించి ఈ పథకానికి ప్రత్యేకంగా చట్టబద్ధత కల్పించాలన్న ఒక మంచి ఆలోచన వారికి రావడం కూడా చాలా అభినందించదగ్గ విషయం. ఈ బిల్లును తీసుకొచ్చినందుకు మా మహిళలందరం కూడా సమర్థిస్తున్నాము.

తొమ్మిదేళ్ల పాటు అధికారంలో వుండి, గత తొమ్మిదేళ్లుగా ప్రతిపక్షంలో వున్న ప్రధాన ప్రతిపక్షం వారు ఈ రోజు తీసుకొస్తున్న ఈ బంగారు తల్లి అనే పథకానికి సంబంధించిన చట్టబద్ధత గురించిన చర్చలో పాల్గొని అవసరమైన సలహాలూ, సూచనలూ ఇవ్వకుండా వాకౌట్ చేసి వెళ్లిపోవడం చాలా బాధాకరంగా వుంది. ఇది చాలా దురదృష్టకరం. ఈ చట్టాన్ని తీసుకురావడంలో మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఎంత చిత్తశుద్ధి వుందో ప్రజానీకానికి తెలుస్తున్నది. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలకు సంబంధించిన సమస్యను పట్టించుకోకుండా వెళ్లిన వాళ్లకు ఎంత చిత్తశుద్ధి వుందో కూడా ప్రజానీకం చూస్తున్నారు. ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టి, దానికి చట్టబద్ధత కల్పిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.ముత్యం రెడ్డి (దుబ్బాక)ః నమస్కారం అధ్యక్షా, నాకు కొంత సమయమిచ్చినందుకు చాలా థ్యాంక్స్ సర్. నేను రెండు మాటలు మాట్లాడతాను. బంగారు తల్లి పథకానికి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టినందుకు కేబినెట్ సబ్ కమిటి లోని మంత్రులందరినీ పేరుపేరునా అభినందిస్తూ ఈ పథకాన్ని తీసుకొచ్చినందుకు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇది మా జిల్లాలోనే స్టార్టయింది. అందుకు చాలా సంతోషిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలోని ఆడపిల్లలందరూ చదువుకోవాలని అందరూ కోరడం చాలా సంతోషంగా వున్నది. గ్రామీణ ప్రాంతాలలో కాని, పట్టణ ప్రాంతాలలో కాని చదువుకోకుండా వున్న ఆడపిల్లలందరికీ చదువు చెప్పించే ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. దానికి సంబంధించిన చట్టం కూడా తీసుకురావలసిన అవసరమున్నది.

చదువుకోకుండా నిరక్షరాస్యులుగా వున్న ప్రతి ఆడపిల్లను బడిలో చేర్పించాల్సిన అవసపరమున్నది. వాళ్లను కూడా వంద శాతం అక్షరాస్యులుగా చేయాల్సిన అవసరమున్నది. ఆడపిల్లలకోసం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు,రెసిడెన్సియల్ పాఠశాలలు జూనియర్ కళాశాలలు మొదలైన వాటిని సక్రమంగా నిర్వహించాల్సిన అవసరమున్నది. ముఖ్యంగా ఈ మధ్య 103 జూనియర్ కాలేజీలనిస్తే 90 శాతం ఆడపిల్లలు చదవాలనే వుద్దేశంతో షిఫ్టింగ్ సిస్టం పెట్టారు. షిఫ్టింగ్ సిస్టం తీసేయాల్సిన అవసరమున్నది. ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ పాఠశాలలకు సంబంధించి 75 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నాయి. వాటికి రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులు కేటాయించి డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసి గ్రామీణ ప్రాంతంలోని ప్రతి పాప కూడా తప్పనిసరిగా డిగ్రీ వరకు చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. ఆ విధంగా ప్రతి మండలంలో కూడా ఆడపిల్లల కోసం కస్తూర్బా గాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాల, రెసిడెన్సియల్ పాఠశాల, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ వుండేలా చర్యలు తీసుకొని ప్రతి పాప డిగ్రీ వరకు తప్పనిసరిగా చదువుకునే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరమున్నది. అట్లాగే గ్రామీణ ప్రాంతాలలో కాని, పట్టణ ప్రాంతాలలో కాని బడికి వెళ్లకుండా వుండే ప్రతి ఆడపిల్లను తప్పనిసరిగా బడిలో చేర్పించేందుకు తద్వారా మహిళలలో వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాంటి చట్టాలను చేయాలని నేను ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

రా.8.00

డా. శ్రీమతి జి. కుతూహలమ్మ (గంగాధర నెల్లూరు)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం శిశు సంక్షేమ శాఖ ద్వారా ముఖ్యమంత్రిగారి మానసపుత్రిక బంగారు తల్లి అనే పథకాన్ని బాలికల కోసం ప్రవేశపెట్టిన బిల్లుకు స్వాగతం పలుకుతున్నాను. ఈ బిల్లు గురించి చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. మహిళలకు సహాయం చేసే బిల్లును ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్షం లేకపోవడం చాలా శోచనీయం. తెలుగుదేశం వాళ్లు తామే తెలుగు మహిళను పెట్టామని, తెలుగుదేశం మానస పుత్రిక అయిన మహిళా యూనివర్సిటీ పెట్టింది కూడా తామేనని చెప్పుకుంటారు. బాలికలకు సంబంధించి బంగారుతల్లి బిల్లు పెట్టినప్పుడు సభలో లేకపోవడం చూస్తుంటే వారికి ఏ మాత్రం శ్రద్ధ ఉందో దీని ద్వారా తెలుస్తుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భస్థ శిశువు నుండి ముసలివాళ్లై చనిపోయేవరకు సాంఘికంగా, విద్యా పరంగా, ఆరోగ్యపరంగా, ఆర్థికంగా అన్ని రకాల పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అమృతహస్తం, అభయహస్తం, ఓల్డేజ్ పెన్షన్సు, వడ్డీ లేని రుణాలు, ఫెయిర్ ప్రైస్ షాప్స్ మొదలైనవ వాటి ద్వారా అంచెలంచెలుగా ఎదగడానికి రకరకాల పథకాలున్నాయి. దానిలో భాగంగా చిన్న పిల్లలను దత్తత తీసుకోవడం, షార్ట్ స్టే హోమ్స్, ఓల్డేజ్ హోమ్స్ నడుపుతున్నాము. దానిలో భాగంగా ఈ రోజు బంగారు తల్లి బిల్లు పెట్టడం వల్ల తల్లిదండ్రులకు ఆడపిల్లలు భారం కాకుండా, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా

పెంచడానికి, ఆరోగ్యపరంగా కాపాడుకోవడానికి, విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి చట్టం తెచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ కాలంలో మగపిల్లలను కాన్వెంట్ స్కూల్సుకు, ఆడపిల్లలను గవర్నమెంట్ స్కూల్‌కు పంపుతున్నారు. అయినా మగపిల్లలకంటే ఆడపిల్లలే బాగా చదువుకుంటున్నారు. సివిల్ సర్వీసెస్‌లో మహిళలు ప్రథమ స్థానంలో నిలుస్తున్నారు. అలాగే పదవ తరగతి, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో కూడా మహిళలే ముందంజలో ఉన్నారు. పురుషాధిక్య సమాజాన్ని స్త్రీ ఆధిక్య సమాజంగా మారుస్తున్నారు. మగపిల్లల కంటే ఆడపిల్లలే బాగా చదువుకుంటున్నారు. బాగా చదువుకున్న ఆడపిల్లలు, వారికంటే తక్కువ చదువుకున్న మగపిల్లలను పెండ్లి చేసుకోవడానికి కూడా ముందుకు రావడం లేదు. ఆడపిల్లలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ చట్టం అమలులోకి వస్తుంది.

పంచాయితీరాజ్ చట్టంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఉద్యోగాలలో కూడా 33 శాతం రిజర్వేషన్ ఉంది. కేంద్రంలో మహిళా బిల్లు ఉంది. రాజ్యసభలో పాస్ అయింది. ఈనాడు మహిళా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు, లోక్‌సభ స్పీకర్‌గా మహిళలే ఉన్నారు. చట్టసభల్లో కూడా 33 శాతం రిజర్వేషన్ సక్రమంగా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా ముఖ్యమంత్రిగారు ఒత్తిడి చేసి మహిళా బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలి. ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత తీసుకొచ్చిన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. మహిళా మంత్రులను బంగారు తల్లులు అంటున్నారు. ఆ విధంగా మా మహిళలకు మంచి బహుమానాలు ఇచ్చినట్లయితే, మహిళలకు సహాయం చేస్తామని, మా నియోజక వర్గాలలో కూడా చెప్పుకుంటాము. ఇంకా మంచి పథకాలు తీసుకువచ్చే విధంగా చేయాలని తెలుపుతూ సునీతా లక్ష్మారెడ్డిగారికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రాజన్నదొర (సాలూరు): అధ్యక్షా, ఈరోజు ప్రవేశపెట్టిన బంగారు తల్లి బిల్లు ఆనాటి వేదకాలాన్ని, సింధూ నాగరికతను గుర్తు చేస్తుంది. ఈనాడు మహిళలపై ఉన్న వివక్షతను చూస్తున్నాము. ఆనాడు మాతృస్వామిక వ్యవస్థలో మహిళలకు ఎంతో గౌరవం ఉండేది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు ద్వారా మహిళలకు ఎంతో గౌరవం వస్తుంది. అలాగే సునీతా లక్ష్మారెడ్డిగారికి కూడా కృతజ్ఞతలు. స్త్రీలు ఎక్కడైతే చిరునవ్వుతో ఉంటారో అక్కడే సిరిసంపదలు ఉంటాయి. ఈ బిల్లు ద్వారా మహిళలు నవ్వులు చిందించడానికి అవకాశం ఉంటుంది.

ఈ సమాజంలో బాలబాలికల మధ్య తేడా ఎక్కువగా ఉంది. దానిని సరిదిద్దడానికి ఈ బిల్లు అన్ని విధాల ఉపయోగపడుతుంది. మహిళల కోసం జనని సురక్ష యోజన, అమృత హస్తం, ఇందిరమ్మ అభయహస్తం, వడ్డీలేని రుణాలు మొదలైన పథకాలున్నాయి. అంతేకాకుండా దయామయులైన, కరుణామయులైన స్త్రీల కోసం, మాతృమూర్తుల కోసం , సృష్టికి మూలమైన తల్లుల కోసం, అక్కల కోసం,

చెల్లెళ్ల కోసం ముఖ్యమంత్రిగారు ఈ బిల్లు తెచ్చారు. దీని గురించి మాట్లాడుతుంటే చాలా ఆనందం, ఆప్యాయత కలుగుతుంది. ఈ బిల్లు గురించి మా అక్కలు, చెల్లెళ్లు చాలామంది మాట్లాడారు.

రా.8.10

మహిళలు మహాశక్తిగా ఎదగడానికి ఈ బిల్లు అన్ని విధాలా ఉపకరిస్తుంది. ప్రతి చిట్టి తల్లిని బంగారు తల్లిగా మార్చడానికి ఈ బిల్లు ఉపకరిస్తుంది. ఈ ప్రభుత్వం ఇటువంటి బిల్లును తీసుకొచ్చినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మహిళలు మహరాణులుగా, గృహలక్ష్మిలుగా, మహాలక్ష్మిలుగా ఎదగాలని కోరుకుంటున్నాను. మన తల్లులు, చెల్లెళ్ల కోసం ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. వారందరూ సోనియా, ఇందిరమ్మలుగా ఎదగాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో జనన, మరణాలు ధృవీకరించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రెవెన్యూ రికార్డులు సరిగ్గా ఉండడం లేదు. వాటి గురించి గిరిజన ప్రాంతాలలో చర్యలు తీసుకుంటే, కొండ ప్రాంతాల ప్రజలకు కూడా ఈ పథకం ఉపయోగపడుతుంది. మంచి బిల్లును తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు (నరసాపురం) : అధ్యక్షా, ఒక చక్కటి బిల్లుపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుండి మన శాసనసభలో అనేక చట్టాలు తీసుకొచ్చారు. ఈ అపురూప చట్టాన్ని, పవిత్ర చట్టాన్ని సభా అధ్యక్షుడిగా మీ హయాంలో ప్రవేశపెట్టిన సునీతాలక్ష్మారెడ్డి గారికి, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ఈ చక్కటి అవకాశాన్ని దైవం మీకు కలుగజేసిందని తెలియజేస్తున్నాను. పవిత్రమైన బిల్లును తీసుకురావడం శుభపరిణామం. ఈ చట్టసభలో మంచి చట్టాలు చేసి తద్వారా ప్రజలకు మన మీద ఉన్నటువంటి విశ్వాసాన్ని, నమ్మకాన్ని నూరు శాతం రుజువు చేస్తున్నాము. ఆడపిల్లలకు న్యాయం చేసే విధంగా ఈ "బంగారు తల్లి" బిల్లు ఉందని తెలియపరుస్తున్నాను. నేను నియోజకవర్గంలోని గ్రామాలలో ఎక్కువగా తిరుగుతుంటాను. గ్రామాలలోని సోదరీమణులు, బాలికలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకూ విద్యను అభ్యసిస్తున్నారు. 10 వ తరగతి వరకూ 90 శాతం బాలికలు చదువుకుంటున్నారు. 10 వ తరగతి తరువాత 90 శాతం మంది బాలికలు చదువు మానేస్తున్నారు. పదవ తరగతి తరువాత కాలేజీలకు 20-30 కిమి దూరం వెళ్లాలని చదువు మానేస్తున్నారు. పదవ తరగతి వరకూ గ్రామాలలో హైస్కూళ్లు అందుబాటులో ఉంటున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకూ చదువుకి అన్ని రకాల సదుపాయాలు కలుగజేస్తామని బిల్లులో చెప్పారు. ఇది శుభపరిణామం. పదవ తరగతి తరువాత జూనియర్ కాలేజీలలో జాయిన్ అవ్వడానికి వీలైనంతవరకూ, వారికి దగ్గరలో కాలేజీలు అందుబాటులో

ఉండే విధంగా చర్య తీసుకుంటే వంద శాతం ఆడపిల్లలు చదువుకోవడానికి వీలుపడుతుంది. గ్రామ ప్రాంతాలలో జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. "బంగారు తల్లి" పథకం ఆడపిల్లల గురించి పెట్టిన పథకం. పుట్టిన ప్రతి ఆడపిల్ల చదువుకొని యుక్తవయసు వచ్చి పెళ్లి అయిన తరువాత బిడ్డకి జన్మనిస్తుంది. మనందరం తల్లి గర్భం నుండి పుట్టినటువాళ్లం. ఎవరి రుణమైనా మనం సులువుగా తీర్చుకోగలము. తల్లి రుణాన్ని తీర్చుకోలేము. ఇది చాలా అరుదైన అవకాశం. సర్వసాధారణంగా ఎవరికీ ఆ అవకాశం రాదు. కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ఆ రుణం తీర్చుకునే అవకాశం "బంగారు తల్లి" పథకం ప్రవేశపెట్టడం ద్వారా వచ్చిందని తెలియజేస్తున్నాను. ఈనాటి బాలికలే రేపటి పౌరులు. వారే రేపు తల్లులవుతారు. నేను కూడా తల్లి గర్భానే జన్మించాను, స్పీకర్‌గా ఉన్నటువంటి మీరు కూడా తల్లి గర్భానే జన్మించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ విధంగానే జన్మించారు. మనం ఇంతటి ఉన్నతస్థానంలో ఉన్నామంటే, ఈ స్థాయికి మనం ఎదిగామంటే మన తల్లులు చూపిన ఆదరణ అని తెలియజేస్తున్నాను. పుట్టినప్పటి ప్రతి ఆడపిల్ల సంరక్షణకు సంబంధించి ఈ చక్కని బిల్లును తెచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి, స్పీకర్‌గా ఉన్న మీకు, సబ్‌కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, "బంగారు తల్లి" పథకానికి సంబంధించిన బిల్లును తీసుకొచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. ముఖ్యమంత్రి గారు దీని మీద చాలా కసరత్తు చేశారు. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జన్మించినప్పటి నుండి 21 సంవత్సరాల వరకూ బాలికల సంరక్షణ కోసం ఈ మహత్తరమైన ఆలోచన వచ్చినందుకు నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇలాంటి చక్కటి శాసనాలు రావాలని మన రాష్ట్రంలో అనేక మహిళా సంఘాలు ఉద్యమాలు చేశాయి. ఇంతకు ముందు కూడా మహిళా సంఘాలు భారీఎత్తున ఉద్యమాలు చేశాయి. ప్రత్యేక పరిస్థితుల్లో ఈ బిల్లు రావడం అందరూ హర్షించదగ్గ విషయం. ఈ బిల్లుపై బయట కామెంట్స్ ఉన్నాయి. ఓట్ల బిల్లు ఇది, స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి, పార్లమెంట్, శాసనసభ ఎన్నికల ఓట్ల కోసం ఈ బిల్లు తీసుకొచ్చారని బయట చర్చ జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ, బిల్లు మాత్రం మంచిదే.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి : అధ్యక్షా, మల్లేష్ గారు మహిళలందరూ గతంలో పోరాటం చేశారు. సిపిఐ పార్టీ అగ్ర స్థానంలో నిలబడి పోరాటం చేసిందని అంటున్నారు. వాళ్లు చేస్తే పోరాటాలు. మేము చేస్తే ఓట్లు కోసమా? ఇదెక్కడి న్యాయం? ఒక మంచి చర్చకు ఇవాళ అంకురార్పణ చేశాం. ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలకి, బాలికలకి భద్రతని కల్పించడానికి చట్టం రూపొందించాము. ముఖ్యమంత్రి గారు మంచి చేశారని అంటూనే ఇది ఓట్ల కోసం చేస్తున్నారు అనడం మంచిది కాదు. దీని వల్ల ఆ చట్టం యొక్క ఆలోచనా విధానం నీరుగారుతుంది. వారు ఇప్పటి వరకూ సభలో లేకపోయినా మధ్యలో వచ్చి

మద్దతు ఇస్తున్నారు. మద్దతిచ్చే ప్రయత్నం చేస్తున్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ చట్టాన్ని అమలుచేసేందుకు పూర్తి స్థాయిలో వారి సహకారాన్ని అందించాలని కోరుతూ, ఓట్ల కోసం చట్టాలు చేసే ఆనవాయితీ కాంగ్రెస్ పార్టీకి ఉండదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జి.మల్లేష్: అధ్యక్షా, కమ్యూనిస్ట్ పార్టీకి సంబంధించిన మహిళా సంఘాలే కాదు, వారికి అనుబంధంగా ఉన్న మహిళా సంఘాలు కూడా ఆందోళన చేశాయి. ఇతర సంఘాలు కూడా ఆందోళన చేశాయి. "బంగారు తల్లి" బిల్లును తీసుకొచ్చినందుకు ప్రభుత్వానికి అభినందనలు. దీని మీద కామెంట్స్ ఉన్నాయి. ఈ పథకాన్ని అమలుపరచడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. నాలుగు రోజులకు కాదు, శాశ్వతంగా దీనిని అమలుపరచాలి. దీనికి బడ్జెట్‌లో సక్రమంగా నిధులు సమకూర్చాలి. తెలంగాణాలో ఉండేటువంటి వారికి, వారి ఎత్తు బంగారం ఇచ్చినా, వాళ్లు ఓట్లు వేసే స్థితిలో లేరని తెలియజేస్తూ "బంగారు తల్లి" చట్టం తీసుకొచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

రా. 8.20

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు (గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి): అధ్యక్షా, "బంగారు తల్లి" చట్టానికి సంబంధించి నా మనసులో వచ్చిన ఒక ఆలోచనని మీతో పంచుకుందామని నేను సమయం అడిగాను. దీని గురించి ఇందాక సుబ్బారాయుడు గారు చెప్పారు. దానిని కొంచెం ఎక్స్‌టెండ్ చేస్తాను. "అమ్మ రుణం తీరదు, అమ్మకు అమ్మవై పుడితే తప్ప" అని ఒక మంచి కవి అన్నారు. అమ్మ సెంటిమెంట్ ప్రతి ఒక్కరికీ ఉంటుంది. నా సెల్‌ఫోన్‌లో మా అమ్మగారి ఫోటో ఉంటుంది. మా అమ్మకు సంబంధించిన విషయాలు గుర్తుకొస్తే నాకు కళ్ల నుండి నీళ్లు వస్తాయి. ముఖ్యమంత్రి గారికి వాళ్ల అమ్మ గారితో బాగా అటాచ్‌మెంట్ ఉండి ఉంటుంది. ఆ సెంటిమెంట్‌తో , అమ్మ రుణం తీర్చుకోవడం కోసం, అమ్మ ఆప్యాయతను, అనురాగాన్ని గుర్తు తెచ్చుకోవడం కోసం, రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా గర్వించే విధంగా శిశువుగా పుడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టాలనే ఆలోచన కల్పించేందుకు, వారిలో మానసికస్థైర్యాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి గారు ఈ బిల్లును తీసుకొచ్చారు. ఆయనకి వాళ్ల అమ్మ మనసులో ఉండి ఉంటుంది. ఆమె తీపి గుర్తులు తీరవు. అందుకే అమ్మ రుణం తీరదు, అమ్మకి అమ్మవై పుడితే తప్ప, ఆ ఉద్దేశ్యంతో " బంగారు తల్లి" పథకాన్ని పుట్టించారు. అంటే, అమ్మ కి అమ్మగా పుట్టడం అన్నమాట. ఈ చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక అభినందనలు, నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఇది ఒక చారిత్రాత్మక అంశమని అందరూ చెబుతున్నారు. జయప్రకాశ్ నారాయణ్ గారు కూడా చెప్పారు. తెలుగుదేశం పార్టీ వారు సభలో ఉండి, ఈ బిల్లు గురించి మాట్లాడి, మంచి సూచనలిస్తే బాగుండేది. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టం తీసుకొచ్చినప్పుడు, వాళ్ల లీడర్ పాదయాత్ర చేస్తూ సమావేశాలకు రాలేదు. "బంగారు తల్లి" పథకం తీసుకొస్తే బాయ్‌కాట్ చేస్తున్నారు,

వాళ్ల నాయకుడేమో విదేశాలకు వెళ్లారు. మంచి జరగడం వాళ్లకి ఇష్టం ఉండదు. రాష్ట్రంలో పేద వారికి, మహిళలకి, చిన్న వర్గాలకు మేలు జరుగుతుంటే, అసెంబ్లీలో చట్టాలు చేస్తుంటే వాళ్లకి ఇష్టం ఉండడం లేదు. నేను కూడా మా అమ్మాయిని అమ్మా, తల్లీ అని పిలుస్తాను. పేరు పెట్టి పిలవను. నాకు అదొక ఆనందం. మా అమ్మాయిని రోజూ చూసుకోవడం నాకు ఆనందం. మా చెల్లి సునీతా లక్ష్మారెడ్డి గారు ఈ బిల్లును తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి గారు, అమ్మకు అమ్మవై పుడితే తప్ప రుణం తీరదు అన్నట్లుగా ఈ బిల్లు తెచ్చినందుకు, రాష్ట్ర ప్రభుత్వంలో సభ్యుడిగా ఉన్నందుకు నేను గర్విస్తున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి : అధ్యక్షా, బంగారు తల్లి బిల్లుకు సంబంధించి దాదాపు 16 మంది సభ్యులు మాట్లాడి అప్రిషియేట్ చేశారు. ఇది సంతోషించదగ్గ విషయం. ముఖ్యమంత్రి గారు ఆడపిల్లల సంరక్షణ కోసం, దీనిని సాంఘిక సమస్యగా భావించి, పరిష్కారం చూపించాలనే ఆలోచనతో ఈ స్కీమ్‌ని అనౌన్స్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఎన్నో పథకాలకు సంబంధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడడం జరిగింది. "బంగారు తల్లి" పథకం కూడా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతుందని నేను తెలియజేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టం చేసేటప్పుడు, ఎస్.సి, ఎస్.టి బాలికలను పైకి తీసుకురావాలనే ఆలోచనతో సంబంధిత మంత్రులు, అధికారులు ప్రయత్నం చేశారు. అందరికీ మంచి జరగాలనే ఉదార స్వభావవంతో గౌరవ ముఖ్యమంత్రి గారు, అందరికీ ఈ పథకాన్ని వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ పథకం అమలవుతుందని మాకు నమ్మకం లేదని సభ్యులు బలాలా గారు అన్నారు. సంబంధిత శాఖలతో అంటే మహిళా శిశు సంక్షేమం, వైద్య, ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, ప్రైమరీ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్‌ల సమన్వయంతో ఈ పథకాన్ని ఇంప్లిమెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వంగా గీత గారు కొన్ని సందేహాలు వ్యక్తం చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్ గురించి చెప్పారు. దీని గురించి క్లియర్‌గా చెప్పడం జరిగింది. కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుంది. కవలలు ఉన్నట్లయితే ఇద్దరికీ పరిమితం చేయడం జరుగుతుంది. ముందు కాన్పులో కవలలు జన్మించినట్లయితే వారికే పరిమితం అవుతుందని తెలియజేస్తున్నాను. అక్షరాస్యతా శాతాన్ని పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతుంది. పాఠశాల విద్య నుండి డిగ్రీ వరకూ వారి పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుంది. కమలమ్మ గారు, జయసుధ గారు, ముత్యాల పాప గారు, క్రిస్టిన్ లాజరస్ గారు కూడా మాట్లాడారు. కమల గారు కొన్ని సందేహాలు వ్యక్తం చేశారు. ఇంతకు ముందున్న గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ ఉంటుందా అని అడిగారు. సభ్యులు బలాలా గారు కూడా అడిగారు. ఈ స్కీమ్‌లో మనం స్పష్టంగా చెప్పడం జరిగింది. 01.05.2013 నుండి జన్మించిన వారికి ఈ కొత్త పథకం వర్తిస్తుంది. అంతకు ముందున్న గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ ఏదైతే ఉందో, అందుకు సంబంధించిన లబ్ధిదారులకు ఆ పథకం ఖచ్చితంగా అమలవుతుంది. దానికి సంబంధించిన బడ్జెట్ కేటాయించడం జరుగుతుంది. ఆ స్కీమ్‌కి సంబంధించిన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడడానికి అన్ని విధాలా చర్యలు

తీసుకోవడం జరుగుతుంది. తరువాత పుట్టిన వాళ్లకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. బలాలా గారు ఇంకొక మాట అన్నారు. లక్‌పతీ స్కీమ్ బాగుంది, ఈ స్కీమ్ బాలేదన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఆడపిల్లల సంరక్షణకు ఇటువంటి స్కీమ్ లేదు. ప్రైవేట్ ఆసుపత్రులలో, గవర్నమెంట్ ఆసుప్రతులలో మహిళలకు ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ అయితే రూ.2500/- ఇవ్వడం జరుగుతోంది. ఇమ్యూనైజేషన్‌కి మొదటి సంవత్సరం రూ.1000/-, తరువాత సంవత్సరం కూడా రూ.1000/- చొప్పున, రెండు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుంది. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రసవం జరిగితే రూ.1500/- చొప్పున మూడు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుంది. ప్రైవేట్ స్కూల్స్, గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుతున్న ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

రా.8.30

మొదటి తరగతిలో చేరినప్పుడు రూ.2,000 రెండవ తరగతిలో చేరినప్పుడు రూ.2,000, మూడవ తరగతిలో చేరినప్పుడు రూ.2,000, నాలుగైదు తరగతుల్లో చేరినప్పుడు ప్రతి సంవత్సరం రూ.2,000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఆరేడు తరగతుల్లో చేరినప్పుడు రూ.2,500 చొప్పున, తొమ్మిది పది తరగతుల్లో చేరినప్పుడు రూ.3,000, ఇంటర్ మొదటి రెండు సంవత్సరాల్లో చేరినప్పుడు రూ.3,500, డిగ్రీలో చేరినప్పుడు ప్రతి సంవత్సరం రూ.4,000 చొప్పున చెల్లించడం జరుగుతుంది. కాబట్టి ఇదంతా కూడా ఆ స్కీములో లేదు. కాబట్టి ఈ పథకంలో ఏమంటే పుట్టినప్పటి నుండి డిగ్రీ పూర్తయ్యేంత వరకు వారి ఎడ్యుకేషన్, న్యూట్రీషన్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే ఒక ఆలోచనతో దీనిని రూపొందించడం జరిగిందని తెలియసేస్తున్నాను. అదే విధంగా 21 సంవత్సరాల వయస్సు వరకు డిగ్రీని పూర్తి చేసుకున్నట్లయితే వారికి లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుంది. అదే విధంగా 21 సంవత్సరాల వయస్సు వరకు ఇంటర్ పూర్తి చేసుకున్నట్లయితే వారికి రూ.50,000 చెల్లించడం జరుగుతుంది. దీంట్లో వివాహాన్ని ఎక్కడా ప్రోత్సహించలేదు. ఈ పథకంలో కేవలం స్కిల్ డెవలప్‌మెంటుతో వారి కాళ్ల పైన వారు నిలబడాలనే ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. కాబట్టి 21 సంవత్సరాల వయస్సు నాటికి వాళ్లు స్కిల్ డెవలప్ చేసుకున్న తర్వాత, సొంతంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసం ఈ యొక్క నిధులను ఉపయోగించుకొనే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో తహసిల్దార్లను ఎందుకు ఎంపిక చేయడం జరిగిందని గౌరవ సభ్యులు అడగటం జరిగింది. ఎందుకంటే తహసిల్దార్లకే గ్రామీణ ప్రాంతాల్లో magisterial powers ఉంటాయి కాబట్టి, ఇందులో పెనాల్టీలు సోషల్ ఆడిట్లు కూడా ఉంటాయి కాబట్టి, వారిని నియమిస్తే బాగుంటుందన్న ఆలోచనతో తహసిల్దార్లను ఎంపిక చేయడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యులు ముత్యంరెడ్డి గారు కుతూహలమ్మ గారు మాట్లాడుతూ ఇంటర్‌లో గానీ ఇటువంటి కళాశాలల్లో కొన్ని

సౌకర్యాలు కావాలని కోరడం జరిగింది. సంబంధిత శాఖ ద్వారా ఖచ్చితంగా వాటన్నింటినీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎడ్యుకేషన్ పరంగా కాలేజీ హాస్టళ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా గారు Girl child protection scheme నిమిత్తం నిధులను కేటాయించలేదని చెప్పడం జరిగింది. 2012-13 సంవత్సరం నాటికి రూ.272 కోట్లను దీని కోసం కేటాయించడం జరిగింది. అయితే దీంట్లో కొన్ని ల్యాప్సెస్ కూడా ఉన్నాయి. కొంత బడ్జెట్ అలోకేషన్ చేయాల్సిన అవసరం కూడా ఉంది. అందుకనే ఇప్పుడు 2010-11 సంవత్సరం వరకు బాండ్స్‌ని జారీ చేయడం జరిగింది. 2011-12, 2012-13 సంవత్సరాలకు సంబంధించిన వారికి బాండ్స్‌ని ఇంకా జారీ చేయాల్సిన అవసరం ఉంది. ఎల్ఐసీకి దాదాపు రూ.156 కోట్లను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం కూడా జరిగిందని సభకు తెలియజేస్తూ ఆ స్కీములో ఉన్న లబ్ధిదారులు దాదాపు 5,85,000 మంది డబల్ ఛైల్డ్‌కి సంబంధించిన వాళ్లు దీంట్లో ఉన్నారు. వారికి ఈ స్కీము తప్పకుండా కంటిన్యూ అవుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు మల్లేష్ గారు మాట్లాడుతూ ఓట్ల బిల్లని చెప్పడం జరిగింది. అది రావద్దన్న ఆలోచనతోనే జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం జరిగింది. నిజంగా, స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, దీనిని జీఓ రూపంలో తీసుకొచ్చి ఈ సంవత్సరం అమలు చేసి, ఎన్నికలు అయిపోయిన తర్వాత తీసివేసే పరిస్థితి ఉండేది. కానీ దూరదృష్టితో బాగా ఆలోచించి ఆడ పిల్లలకు లబ్ధి చేకూర్చాలని, ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలనే ఒక మంచి ఆలోచనతో, దీనిని పకడ్బందీగా ఆమలు చేయాలనే ఆలోచనతో, ప్రతి సంవత్సరం బడ్జెట్ అలోకేషన్ చేయాలనే ఆలోచనతో దీనిని బిల్లు రూపంలో ఈరోజు సభ ముందుకు తీసుకు రావడం జరిగిందనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా దీనిని అమలు చేయడానికి ప్రతి స్థాయిలో కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎందుకంటే పాప పుట్టిన వెంటనే సెంట్రల్ రిజిష్టర్ డేటాబేస్‌లో ఆన్‌లైన్‌లో వారి వివరాలన్నీ నమోదు చేసుకొని ప్రతి సంవత్సరం ఆగష్టు 15వ తేదీకి వాళ్ల అకౌంటులో అమౌంట్ క్రెడిట్ అయ్యే విధంగా చూసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా ఈ యొక్క పథకాన్ని ప్రతి ఆడ పిల్లకు అమలు చేయాలనే ఆలోచనతో, రాష్ట్రంలో ఆడ పిల్లల నిష్పత్తిని పెరిగే విధంగా చర్యలు తీసుకోవడానికి మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నట్లుగా మహిళాభివృద్దే రాష్ట్ర అభివృద్ధిగా వారు ఆలోచన చేస్తూ, ఎన్నో కార్యక్రమాలను మహిళల కోసం ఆడ పిల్లల కోసం చేయడం జరుగుతోంది. కాబట్టి దీని పైన

ఎటువంటి సందేహాలను వెలిబుచ్చకుండా గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని ఈ యొక్క పథకాన్ని ఇంకా సమర్ధవంతంగా అమలు చేయడానికి మీ అందరి సహకారాన్ని కోరుకొంటూ ఈ యొక్క బిల్లుని యునానిమస్‌గా పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఈ అయిదు సంవత్సరాల కాలంలో రెండవసారి ఈ అసెంబ్లీలో ఒక చారిత్రాత్మకమైన బిల్లును తీసుకురావడం జరుగుతోంది. దురదృష్టవశాత్తు ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం వచ్చినప్పుడు మెయిన్ అపోజిషన్ లీడర్ హౌస్‌లో లేకుండా బిల్లును పాస్ చేయడం జరిగింది. వివిధ కారణాల వలన వివిధ చట్ట పరిధిలో ఉన్న అంశాలను లేవనెత్తి, ఆ బిల్లును పాస్ చేయకుండా డివిజన్‌కి పోయిన అంశం అది. ఈ రోజు కూడా మొట్టమొదటి సారి భారతదేశంలోనే ఇటువంటి బిల్లు ఏ రాష్ట్రంలో లేనిది తీసుకొని వస్తున్నాం. ఇది మనమందరం గర్వపడే విధంగా, జనాభాలోని సగ భాగం ప్రజలకు సంబంధించిన బిల్లు ఇది. దురదృష్టవశాత్తు ఈ రోజు కూడా డెప్యూటీ లీడర్ కామెంట్ చేస్తాడు. ఈ హౌస్ ప్రజా సమస్యలను చర్చించడం లేదని, బిల్లుల గురించి చర్చిస్తున్నారని అన్నారు. ఇది 50 శాతం మంది జనాభాకు సంబంధించిన అంశమైనప్పుడు ఇది ప్రజా సమస్య కదా అని అడుగుతున్నాను. మీరు ఈ బిల్లుకు వ్యతిరేకమా అని వారు లేకపోయినా స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఒక్క పార్టీనే కాదు తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి, టీఆర్ఎస్, బీజేపీ అన్ని పార్టీల వారి సూచనలు సలహాలను తీసుకొని ఈ బిల్లుని ఇంకా బాగా చేయాలని చెప్పేదిపోయి, వాకవుట్ చేశారంటే మనం ఏమనుకోవాలి? కేవలం వారి పార్టీల సిద్ధాంతాలు, కేవలం ఓట్ల కోసమే మనం ఇక్కడ ఉన్నామా? ప్రభుత్వం ఒక మంచి బిల్లును చరిత్ర సృష్టించే పరిస్థితి ఉన్న బిల్లును తీసుకువస్తుంటే, మహిళలకు పుట్టుక నుంచి డిగ్రీ వరకు ప్రతి ఒక్క అంశంలో వారికి మేలు చేయడానికి తెస్తున్న ఈ బిల్లులో వారు పార్టిసిపేట్ చేయకుండా పోవడం చాలా శోచనీయం.

ఈ బిల్లు ఏ విధంగా వచ్చిందనే విషయాన్ని గురించి కొంచెం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇందిరమ్మ బాట కార్యక్రమం సందర్భంలో పర్యటిస్తున్నప్పుడు మేము కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు అనే గ్రామంలో మొట్టమొదట ఎస్‌హెచ్‌జీ గ్రూపులను ఫామ్ చేసిన గ్రామంలో అక్కడ ఉన్నప్పుడు, మహిళలతో ఇంటరాక్ట్ అవుతున్నప్పుడు, ఒక కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ '' నేను దేశంలో పది పన్నెండు రాష్ట్రాలకు వెళ్లాను. ఇతర దేశాలకు కూడా వెళ్లి ఈ ఎస్‌హెచ్‌జీ మూమెంట్‌లో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను మేము క్షుణ్ణంగా ప్రజలకు వివరించి ఏ విధంగా చేయాలని చేస్తున్నాము. ఈ రాష్ట్రంలో జరుగుతున్న, ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో కూడా జరగడం లేదు. మహిళలకు ఉన్న ఈ కార్యక్రమాలన్నింటినీ కూడా మనం మన రాష్ట్రంలోనే గొప్పగా చేస్తున్నాం. నాకు మరొక జన్మంటూ ఉంటే మరలా ఆడ పిల్లగా పుట్టాలి – అదీ ఆంధ్రప్రదేశ్‌లోనే పుట్టాలి '' అని ఆ మహిళ ఎప్పుడైతే చెప్పిందో, మా పైన, ఈ ప్రభుత్వం పైన ఎంత

నమ్మకం పెట్టుకొని ఉన్నారో అనే భావంతో ఆ ఆడ బిడ్డలకు ఇంకా ఎంతో చేయాలని, ఒక మంచి కార్యక్రమం చేయాలనుకునే సందర్భంలో ఈ ఆలోచన రావడం జరిగింది. అటువంటి సందర్భంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌కి సంబంధించి మనం మహిళలకు ఒక ప్రాధాన్యతను ఇవ్వాలి, ఏదో ఒకటి చేయాలని మొట్టమొదట ఆలోచన చేసింది కేవలం ఎస్సీ ఎస్టీలకు మాత్రమే. దానిని అనౌన్స్ చేయాలని అనుకున్న సమయంలో మహిళలకు సంబంధించి ప్రత్యేకించి సునీతాలక్ష్మారెడ్డి గారు గానీ లేక డిపార్ట్‌మెంటు వారు గానీ అందరికీ వర్తింపజేస్తే బాగుంటుంది, పావర్టీ లైన్ కంటే తక్కువ తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ వర్ధింపజేస్తే బాగుంటుదని చెబితే, ఆ రోజు పోస్ట్‌పోన్ చేసి మరొక 15 రోజుల పాటు దానిని కూలంకషంగా చర్చించి తీసుకొని రావడం జరుగుతోంది. కేబినెట్‌లో ప్రతి ఒక్కరు కూడా, ఈ బిల్లును మనం ప్రవేశ పెట్టినప్పుడు ప్రజల్లో ఒక నమ్మకం కలగాలి. ఆ నమ్మకాన్ని కలిగించడానికి సక్రమంగా అమలు చేయడానికి అన్నారు. అందుకోసం వివిధ స్థాయిలలో చర్చ జరిపి, ఒక కేబినెట్ సబ్ కమిటీని నియమించి వారు చర్చించిన తరువాత చేసి, ఈ రోజు ఇక్కడ ఈ బిల్లును ఆమోదం కోసం మీ ముందు ఉంచడం జరుగుతోంది. మొన్న ప్లానింగ్ కమీషన్‌కి దీని గురించి చెప్పినప్పుడు, ప్లానింగ్ కమీషన్ వారు ఈ బిల్లును చూసి ఆశ్చర్యపోయారు.

రా.8.40

ఇటువంటి లెజిస్లేషన్‌ని భారత దేశంలో తెస్తున్నారంటే ఇది మొట్టమొదటి సారని అన్నారు. మామూలుగా ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ ఛైర్మన్ అంత సులభంగా ఏ రాష్ట్రాన్ని మెచ్చుకునే వారు కాదు. అలాంటిది మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా గారు మీడియా వద్దకు వచ్చి మాట్లాడుతూ – This is the most sophisticated continuous cash transfer programme in the country అని మన రాష్ట్ర ప్రభుత్వం చేయబోయే బిల్లు గురించి మాట్లాడటం జరిగింది. సగ భాగం మహిళలకు సంబంధించిన బిల్లుని ఈ సభలో ప్రవేశపెడుతున్నాము. అందుకు నేను చాలా గర్వపడుతున్నాను. ఈ సభలో నేను 1989 నుండి వున్నాను. 1956 నుండి ఇప్పటి వరకు చూస్తే, నాకు తెలిసినంత వరకు ప్రజా జీవితాన్ని మార్చగలిగిన చట్టాలు ఈ సభలో అతి స్వల్పంగా వచ్చాయి. అటువంటి చట్టాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఒకటని నేను భావిస్తున్నాను. ఇది కొందరు అనుకున్నట్లు రాజకీయం కోసమో, ఓట్ల కోసమో తెచ్చిన బిల్లు కాదు. మనస్ఫూర్తిగా మా హృదయంలో మహిళల పట్ల మాకున్న ప్రేమతో, వారిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే ఈ బిల్లును తీసుకువస్తున్నాము. అంతే తప్ప, కేవలం ఓట్ల కోసమే చేసుంటే చట్టం తీసుకురావాల్సిన అవసరం లేదు. చట్టం తెస్తున్నామంటే, ఆ పట్టుదలతో, ఆ కమిట్‌మెంట్‌తో 21 సంవత్సరాల తరువాత కూడా ఎవరు ఈ హౌస్‌లో వున్నా కూడా, ప్రభుత్వంలో వున్నా కూడా ఇచ్చే విధంగా చట్టం తెస్తున్నాం. ఈ సంవత్సరం వరకే వుండేలా పాస్ చేసుకుని పోవచ్చు. కానీ, మనస్ఫూర్తిగా నమ్ముతున్నాం కాబట్టి, హృదయపూర్వకంగా మేము సపోర్ట్ చేస్తున్నాం కాబట్టి ఈ చట్టాన్ని హౌస్‌లో

తీసుకుని వస్తున్నాము. దీంట్లో రూల్స్ వున్నాయి. చాలా మందికి తెలియకపోవచ్చు. ఇప్పుడే మంత్రి గారు కూడా చెప్పారు. వేరే స్కీమ్స్, గర్ల్ ప్రొటెక్షన్ స్కీమ్స్ ఏవైతే వున్నాయో అవి కొనసాగుతాయి. ఫైనాన్స్ డిపార్టుమెంటులో కొంచెం ఆగివున్నాయి. అవి కూడా కొనసాగడం జరుగుతుంది. ఈ స్కీములో ఆడపిల్ల పుట్టినప్పటి నుండి ఇమ్యునైజేషన్ సక్రమంగా చేసుకోవాలని ఉంది. ఇంతకుముందే జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పారు. కొన్ని ఎంఎంఆర్ టీకాలు వేయించగలిగితే బాగుంటుందన్నారు. ఖచ్చితంగా మన మెడికల్ డిపార్టుమెంటు వారు దాన్ని పరిశీలించి, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారు ఆమోదించే విధంగా వుంటే, అది within the purview వుంటే ఖచ్చితంగా దాన్ని పరిశీలన చేసి చేయడం జరుగుతుంది.

ఏ మంచి సలహా అయినా, ఏ పార్టీ నుండి వచ్చినా కూడా మేము తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తుందే తప్ప, కేవలం ఆషామాషీగా ఓట్లకోసమో, అధికారం కోసమో కార్యక్రమాలు చేసే ప్రభుత్వం కాదు. మేం హృదయపూర్వకంగా, మనస్ఫూర్తిగా ఏ విధంగానైతే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం తీసుకువచ్చామో, అదే విధంగా ఈ చట్టాన్ని తీసుకు వస్తున్నాము. రాబోయే తరాల వారు కూడా దీన్ని ఆదర్శంగా తీసుకునేలా, ఇతర రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా ఇలాంటి చట్టం తెచ్చేందుకు మన రాష్ట్రం ఆదర్శం కావాలి. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారతను సాధించే దిశగా చేస్తున్న కార్యక్రమాలకు, ఇది కూడా తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నామని మీకందరికీ తెలియజేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు గౌరవ సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: The question is:

> "That the Andhra Pradesh Bangaru Talli (Girl Child Promotion And Empowerment) Bill, 2013 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 15, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. SPEAKER: The question is:

> "That Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. V. SUNITHA LAXMA REDDY: Sir, I want to conclude by saying a quotation of late Sri Jawaharlal Nehru. "When a man is educated he is educated individually. But, when a woman is educated the entire family is educated. అని తెలియజేస్తూ, ఇప్పుడే మన గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా – ఒక సోదరి కోరుకున్నట్లుగా ఆడపిల్లగానే పుట్టాలని, ఒకవేళ పుడితే ఆంధ్రప్రదేశ్‌లోనే పుట్టాలనే ఆమె కోరిక నెరవేరాలని మన గౌరవ ముఖ్యమంత్రి గారు మనకు ఈ అవకాశం కల్పించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

I beg to move that:

> "That the Andhra Pradesh Bangaru Talli (Girl Child Promotion And Empowerment) Bill, 2013 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

> "That the Andhra Pradesh Bangaru Talli (Girl Child Promotion And Empowerment) Bill, 2013 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 97 మరియు 98 నిబంధనలను తొలగించుట గురించి

SRI PASUPULETI BALARAJU: Sir, I beg to move:

> "That under Rule 358 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly Rules 97 and 98 may be suspended in respect of the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013."

MR. SPEAKER: Motion moved. The question is:

> "That under Rule 358 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly Rules 97 and 98 may be suspended in respect of the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013."

(Pause)

The motion was adopted and Rules 97 and 98 were suspended.

## ప్రభుత్వ బిల్లులు (కొనసాగింపు)

## 2012, ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు

**(ఎల్.ఎ.బిల్లు నెం.12/2012)**

**మరియు**

## 2013, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

**(ఎల్.ఎ.బిల్లు నెం.4/2013) (ఆమోదించబడినవి)**

SRI M. MAHEEDHAR REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2012 be taken into consideration." (L.A.Bill No.12 of 2012)

MR. SPEAKER: Motion moved.

SRI M. MAHEEDHAR REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2013 be taken into consideration." (L.A.Bill No.4 of 2013)

MR. SPEAKER: Motion moved. We club both the Bills. Can you explain the salient features of both the Bills?

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి (మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి): అధ్యక్షా, ఈ సవరణ ఉద్దేశాలు పట్టణ పరిపాలన మరియు సేవలు అందించేందుకు మరియు వాటిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ ఉద్యోగుల్లో ఉమ్మడి సర్వీసు మరియు సీనియారిటీని ఏర్పాటు చేయుట కొరకు. రాష్ట్ర సర్వీసులోని మొదటి గెజిటెడ్ పదవులకు గాను, కార్పోరేషన్ ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలను పెంచడం, తద్వారా ఉద్యోగుల్లో సమర్థతను, నైతిక స్థితిని పెంపొందించడం కోసంగా ఈ బిల్లు ద్వారా అమెండ్‌మెంట్స్‌ని తీసుకురావడం జరుగుతోంది. మున్సిపల్ కార్పోరేషన్లలో ఎక్కడా సర్వీసు రూల్స్ లేనందువల్ల ఉద్యోగస్తుల్లో ఒక రకమైన అనిశ్చిత పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి, అన్ని మున్సిపల్ కార్పోరేషన్లను కలిపి ఉమ్మడి సర్వీసు రూల్స్‌ని తీసుకువస్తున్నాము. ఈ విషయంలో జోనల్ పద్ధతిని మరియు ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని, వివిధ కార్పోరేషన్ల మధ్య పురపాలక ఉద్యోగుల్ని బదిలీ చేసే కార్యక్రమం ఈ బిల్లు ద్వారా చేస్తున్నాం. దీంట్లో ముఖ్యాంశాలు ఏమంటే – మున్సిపల్ కార్పోరేషన్లలో పని చేస్తున్న వివిధ తరగతుల అధికారులకు, లేదా ఉద్యోగులకు రాష్ట్ర పురపాలక కార్పోరేషన్ సర్వీసు ఏర్పాటు చేయడం, ఆ విధంగా ఏర్పాటు చేసిన తరువాత కార్పోరేషన్ సర్వీస్ రూల్స్ జారీ చేయడం.

రెండవ బిల్లుకు సంబంధించి దీంట్లో సవరణకు ముఖ్యమైన ఉద్దేశమేమంటే – పరిపాలనను మెరుగుపరచడం కోసం, త్వరితగతిన మున్సిపల్ సేవలు అందించుట, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి జరుగునట్లు చూచుట, ఆస్థిపన్ను పద్ధతిని బలోపేతం చేయుట, అనధికార నిర్మాణాలపై తగు విధంగా జరిమానా విధించడం ద్వారా పౌరుల ఆరోగ్యం మరియు భద్రతని మెరుగుపరిచే కార్యక్రమం చేయుట. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు – కార్పోరేషన్ సమావేశాలను కనీసం మూడు నెలలకు ఒకసారన్నా జరపాలని, అలాగే సమావేశం ముగిసిన తరువాత కార్పోరేషన్ సమావేశ వివరాల మీద ప్రిసైడింగ్ ఆఫీసర్ సంతకం చేయాలని చెప్పే విధంగా, సమావేశం ముగిసిన పిదప స్టాండింగ్ కమిటీ సమావేశ వివరాలపై ప్రిసైడింగ్ ఆఫీసర్ సంతకం చేసే విధంగా, పన్నులు, కాంట్రాక్టుల మంజూరుకు వివిధ అథారిటీలకు అధికారాన్ని పంచడం ద్వారా, ఈ సవరణల ద్వారా వారికి ఎక్కువ అధికారాలను కట్టబెట్టే కార్యక్రమం. అదేవిధంగా విశాఖపట్నం, విజయవాడ ఏపీ మున్సిపల్ కార్పోరేషన్ చట్టమునకు పనుల మంజూరు విషయంలో కూడా తగు విధంగా సవరణలు ప్రతిపాదించబడ్డాయి. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు సంబంధించిన స్థిరాస్థి లీజులను 25 సంవత్సరములకు పరిమితం చేయడం, అనధికార నిర్మాణాలపై వాటిని కూల్చివేయునంత వరకు లేదా క్రమబద్ధీకరించునంత వరకు జరిమానా రేట్లను సవరించడం. అదే విధంగా ఆస్థి పన్నును 5 అర్థ సంవత్సరాల వెనుక నుండి విధించేందుకు దీంట్లో సవరణలు చేర్చడం జరిగింది.

రా.8.50

అధ్యక్షా, ఆస్థి పన్నును 5 అర్థ సంవత్సరాల వెనుక నుంచి విధించడానికి దీనిలో చేర్చడం జరిగింది. గతంలో అలాంటి అవకాశాలు లేకుండా ఏవైతే ఆస్థి పన్నును వసూలు చేయకుండా ఉన్న భవనాలను మనం గుర్తించిన తరువాత అప్పటి నుంచి ఆస్థి పన్నును విధించే కార్యక్రమం ఉండేది. ఇప్పుడు అలా కాకుండా వీటిని అయిదు అర్థ సంవత్సరాల వెనుక్కు వెళ్లే కార్యక్రమం ఈ బిల్లు ద్వారా జరుగుతుంది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతటికీ ఏప్రిల్, 30వ తేదీ లోపు ఆస్థి పన్నును ఎవరు చెల్లిస్తే వారికి ప్రోత్సాహకంగా అయిదు శాతం రాయితీని దీనిలో కల్పించడం జరిగింది. సాధారణ వడ్డీ విధింపు లేకుండా అర్థ సంవత్సరం మొదటి నుంచి 90 రోజుల కాల పరిమితిని కల్పించే కార్యక్రమం; ఆస్థి పన్ను బకాయి పడినప్పుడు సివిల్ దావా వేయడం ద్వారా ఆస్థి పన్నును రాబట్టుకొనడానికి తొమ్మిది సంవత్సరాల వరకు కాల పరిమితిని కల్పించడం; దీనికి ముందు మూడు సంవత్సరాల కాలపరిమితి ఉండేది. దీని వలన గణనీయంగా కార్పోరేషన్లలో గానీ, మునిసిపాలిటీల్లో గానీ ఆస్థి పన్ను కోల్పోతున్నందున దీనిని సవరించడం జరిగింది. ఆస్థి పన్ను చెల్లించుటకు ప్రస్తుతం ఉన్న బిల్లు మరియు డిమాండ్ నోటీసుకు బదులు కేవలం బిల్లు సర్వ్ చేయడం ద్వారా దీనిని త్వరితగతిన చేయడానికి ఒక విధానాన్ని తీసుకు రావడం జరిగింది. ఆస్థి పన్నుకు సంబంధించిన సవరణలు మరియు అనధికార కట్టడంపై విధించిన జరిమానాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టంలో కూడా ఈ సవరణ చేయడం జరుగుతుంది. ఇవి ఈ బిల్లు అమెండ్‌మెంటు యొక్క ముఖ్యోద్దేశాలు.

శ్రీ టి.విజయ్ కుమార్ః అధ్యక్షా, మునిసిపల్ మంత్రివర్యులు ప్రవేశ పెట్టిన బిల్లుకు స్వాగతం. అలాగే బిల్లు నెం.4 లో అక్రమ కట్టడాలు వాటిపై విధించిన ఆస్థి పన్నును ఏ స్థాయిలో ఏ విధంగా పర్సెంటేజీ ప్రకారం వేస్తారనే విషయాన్ని బిల్లులో పొందుపరచడం జరిగింది. ఈ బిల్లు యొక్క ప్రయోజనాల గురించి మంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం. ముఖ్యంగా ఈ పన్నును వేయడం వలన పరోక్షంగా కొన్ని ప్రయోజనాలున్నాయి. చిన్న చిన్న అవసరాల రీత్యా చిన్న చిన్న స్థలాలు పెద్ద పట్టణాల్లో కొనుక్కోలేక అక్కడనే నివాసం ఉండి పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్థి 40 గజాలో, 30 గజాలో వాటిల్లో పిల్లలు పెరిగి పెద్ద కుటుంబాలు కావడం వలన ఒక గది పైన వేసుకునే పరిస్థితుల్లో 10 శాతమో, 20 శాతమో, 30 శాతమో డీవియేషన్ ఉన్నప్పుడు వాటి మీద ట్యాక్స్ వేయలేని పరిస్థితి నగరాల్లో ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఎక్కడైతే పన్ను వేయలేదో అక్కడ మంచి నీటి సదుపాయం పొందలేక పోతున్నారు. విద్యుత్ కనెక్షన్ పొందలేక పోతున్నారు. ఇటువంటి కొన్ని ఇబ్బందులు పడుతున్నారు. దాని వలన అక్రమ మార్గాల్లోకి వెళ్లే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ బిల్లు వలన కొంత మేలు జరుగుతుందని నా అభిప్రాయం. గతంలో బిపిఎస్ పెట్టి కొంత మేలు చేసారు. ఆ దిశలో ప్రభుత్వం ఇంకా ఆలోచన చేస్తే బాగుంటుందనేది నా సూచన. ఇది చేయడం వలన ఎవరైతే పన్ను కట్టడానికి సిద్ధపడి పన్ను కట్టాలనుకుంటున్న వాళ్లెవరైతే ఐడెంటిఫై అయ్యారో వాళ్లను కూడా రెగ్యులరైజ్ చేసే విధానాలను భవిష్యత్తులో ప్రభుత్వం కలిగి వుండే విధంగా వాళ్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

మరో విషయం ఏమిటంటే పది శాతమో, ఇరవై శాతమో పనిష్మెంటు కింద జరిమానా వేసేటప్పుడు కొంత అవినీతి జరగడానికి అవకాశం ఉండే విధంగా కాకుండా అధికారులు జాగ్రత్త వహించాలి. ప్లాన్ డీవియేషన్ అయినప్పుడు 20 శాతం, 30 శాతం ఆ పన్ను శాతాన్ని వేరియేషన్ చూపించే సందర్భంలో పై అధికారులు గానీ క్రింది స్థాయి అధికారులు గానీ పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బిల్లు నెం.12 చూసినట్లైతే అధికారుల్లో డెలిగేషన్ ఆఫ్ పవర్స్ సరిగా లేవు. దీనికి కారణం యూనిఫైడ్ మునిసిపల్ లా సిస్టమ్ లేకపోవడం. గతంలో ప్రభుత్వం ఒక కమిటీ వేసింది. యూనిఫైడ్ మునిసిపల్ లా వల్ల పూర్తిగా మనకు సర్వీస్ ఇవ్వడానికి గానీ, ఉద్యోగులు ట్రాన్స్‌ఫర్ కావడం గానీ అనేక సదుపాయాలు ఉన్నప్పటికీ కూడా..... ఆ కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేసినట్లుగా కూడా గతంలో విన్నాం. కానీ అది విత్‌డ్రా చేయబడింది. ఆ దిశలో ఇవేళ విశాఖపట్టణం కార్పోరేషన్‌లో చూసినట్లైతే ADCలు ముగ్గురున్నారు. ఇప్పుడు కొత్తగా మరో ఐఏఎస్ అధికారి ADC గా వచ్చారు. ఒక ADC యొక్క విధులను కమీషనర్ డెలిగేట్ చేయడం తప్ప నిర్దుష్టంగా ప్రభుత్వం చెప్పలేని పరిస్థితులున్నాయి. ఈ దిశలో జోనల్ కమీషనర్ విధులేమిటి, అసిస్టెంట్ కమీషనర్ విధులేమిటి, వాళ్ల పరిధి ఏమిటనే విషయం తెలియనప్పుడు ఇలాంటి పన్నుల వసూలు సందర్భంలో చిన్న చిన్న అవకతవకలు జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

నేను ప్రభుత్వానికి ముఖ్యంగా తెలియచేసేదేమంటే యూనిఫైడ్ మునిసిపల్ లా చట్టాన్ని పూర్తిగా చేసేటట్లు ప్రయత్నం చేయాలి. ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ విషయంలో గానీ ఇతరత్రా మంచి సదుపాయాలు ఇవ్వడానికి వీలుపడే అవకాశం ఉంది.

ముఖ్యంగా విశాఖపట్టణాన్ని గ్రేటర్ మునిసిపల్ కార్పోరేషన్ విశాఖపట్టణం అంటారు. గ్రేటర్ అనే విషయం ఎక్కడా చట్టంలో డిఫైన్ కాలేదు. దయచేసి దానిని డిఫైన్ చేయాలి. ఈ బిల్లు ఎవరైతే సొంతింటి వాళ్లున్నారో వాళ్లకు భద్రత కలిగేలా ఉంది. అయితే భయాందోళనలు కలిగే చిన్న విషయం ఏమిటంటే అక్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేసేటప్పుడు గానీ, లేక తొలగించేటపుడు కాని వారి నుంచి పన్ను వసూలు చేసే విధానం గురించని అన్నారు. జరిమానా విధించే సమయంలో ప్రజలకు భయాందోళనలు కలుగకుండా అధికారులు ప్రవర్తించాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా వాళ్లకు మనోధైర్యాన్నిచ్చి, భద్రత కలిగేలా చేసే ప్రక్రియలో భాగంగా చేయాలని కోరుతూ ఈ బిల్లుకు మద్దతు తెలుపుతూ సభ్యులందరూ ఈ బిల్లును ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI MOHAMMED VIRASAT RASOOL KHAN: Sir, thank you for giving me time. There are a number of penalties introduced in this Bill like prosecution, 10% penalty for deviation and 20% and 30% penalties for deviations. Why these penalties are levied in the slum areas? The Congress Party says that they are for the poor people and do everything for the poor people. When that is the case, I do not understand why the Government is levying taxes on the poor people living in the slum areas. The persons who are living for the last 100 years are charged and the minute they do not pay taxes interest will be charged. My request is, you please stop levying tax in respect of the people living in the slum areas. Another thing is, there are so many corrections to be done in this Bill. Now, they say that if there is deviation of 10% you will be charged certain amount of penalty and if there is a deviation of 20% you will be charged certain amount of penalty and if there is deviation in respect of the unauthorized floors then 100% professional tax is levied as penalty. There are hundreds of people who will do violations and who will pay penalty. I want to know from the Hon'ble Minister why you are levying penalties in respect of poor people. I want to say that you do not levy penalty but you take action against the defaulters.

صاحب! یہ حیدرآباد کا ایک بہت اہم مسئلہ ہے، ذرا بولنے دیجئے ہم کو بھی، ہم نو بجے تک بھوکے پیاسے بیٹھے ہوئے ہیں۔ اس بل میں کہا جارہا ہے کہ اگر لوگ ٹیکس نہ دیں تو آپ essential services کو disconnect کردیں گے۔ اس کا مطلب کیا ہے؟ یہی ہے کہ جو آدمی ٹیکس نہیں دے گا، آپ اس کا پانی اور پاور کاٹ دیں گے۔۔۔ صاحب! ذرا لوگوں کو خاموش بٹھایئے، سب سو کر آ کر باتیں کرلیتے بیٹھے ہیں۔

MR. SPEAKER: It is not appropriate.

SRI MOHAMMED VIRASAT RASOOL KHAN: Sir, let them hear what I am saying.

کیا لگاتے کان کو؟ بہرا ہوں کیا میں؟ اسپیکر صاحب! ذرا سنئے مہربانی کرکے، آپ سے بہت امیدیں ہیں ہم لوگوں کو۔

جناب اسپیکر (MR.SPEAKER): ضرور، ضرور۔

SRI MOHAMMED VIRASAT RASOOL KHAN: Sir, the Clause in the Bill says that if the person does not pay tax then the essential services will be disconnected like water and electricity connections.

صاحب! یہ punishment تو میں نے دنیا میں کہیں نہیں دیکھا۔ اگر کوئی ٹیکس نہیں دیتا ہے تو آپ وارنٹ دیجئے۔ آپ اس کا سامان کھینچ کرلے جارہے ہیں، گھر میں گھس کر ٹی وی کھینچ کرلے جارہے ہیں، آپ ابھی تک یہی کررہے ہیں۔ آپ لوگوں کا پاور اور واٹر کاٹ دیں گے تو کیا ہوگا؟ میری سمجھ میں نہیں آرہا ہے۔ کئی کیسس ایسے ہیں جہاں ---

… tenant has to pay municipal tax, and in some cases the owner has to pay. Suppose the owner does not pay the tax, then why the tenant should suffer and pay the tax? Sir, I am asking the Government through you that in case the owner does not pay the tax why the tenant should pay the tax?

صاحب! آپ جاکر tenant کی building میں پاور اور واٹر کاٹ دیں گے۔ سب سے بڑی بات تو یہ ہے کہ Government buildings جیسے Commissioner of Police کی بلڈنگ، Director of Town Planning کی بلڈنگ، A.P.Legislative Council کی بلڈنگ، ایسی کئی buildings حکومت کی ہیں جو---

Contd.

ा.9.00

Without permission from the GHMC they are constructing the buildings.

صاحب! آج حکومت کی عمارتوں کے خلاف کوئی ایکشن نہیں لیا جاتا۔ آج کی تاریخ میں سرکاری عمارتوں سے exchequer کو دوسو کروڑ روپے آنے باقی ہیں۔ ریلوے والوں نے ٹیکس دینے سے انکار کردیا ہے، وہ لوگ صرف چیکس جاری کررہے ہیں۔ تو میں یہ پوچھنا چاہتا ہوں کہ اگر آپ خانگی لوگوں کا پاور اور پانی کاٹ رہے ہیں، تو کیا آپ کے GHMC Office والوں میں اتنی ہمت ہے کہ وہ سرکاری عمارتوں کا پاور اور واٹر بھی کاٹ دیں؟ وہاں پر جو آئی اے ایس آفسر ہوتا ہے، وہ یہاں کے آئی اے ایس آفسر کو بول دیتا ہے کہ خاموش بیٹھ جاؤ، کیا کاٹتے ہو؟ تو اس طرح سے سرکاری عمارتوں کی نہ لائٹ کٹتی اور نہ ہی پانی کٹتا۔ تو سوال یہ پیدا ہوتا ہے کہ---

This rule should apply to everybody and the Government buildings also.

صاحب! جب حکومت کے لوگ ٹیکس payment نہیں کر رہے ہیں تو آپ ان کا بھی پاور اور پانی کاٹ دیجئے۔ کیا یہاں منسٹر صاحب یہ تیقن دے سکتے ہیں کہ ٹیکس ادا نہ کرنے کی صورت میں وہ سرکاری عمارتوں کا پاور اور واٹر کاٹ دیں گے؟ صاحب! آپ سلم علاقوں میں ٹیکسس مت لگائیے۔ ایک بات تو یہ ہے۔ 2007ء سے BPS Regularization Scheme چل رہی ہے لیکن آج بھی ہزاروں درخواستیں municipalities اور corporations میں pending ہیں، ان کو مختلف وجوہات کی وجہ سے clear نہیں کیا گیا ہے۔ اب اگر آپ اس طرح سے 10%, 20% penalties لگائیں گے تو مشکل ہو جائے گی۔ میں آپ کے ذریعہ چیف منسٹر صاحب اور منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ آپ BPHC اسکیم پھر شروع کیجئے اور اس کے لئے ایک time limit دیجئے اور regularization کیجئے۔ صاحب! سب سے اہم بات تو یہ ہے کہ آپ prosecution کرتے بول رہے ہیں اور retrospective effect سے taxes بڑھاتے بول رہے ہیں۔ ابھی بھی لاکھوں لوگوں کو ٹیکس ادا کرنا ہے، ان کا کیا ہوگا؟ آپ کب سے ان پر یہ penalty لگانے والے ہیں؟ آپ کب ان کے خلاف prosecution کرنے والے ہیں؟ یہ data اس میں mention نہیں ہوا ہے۔ ہماری بلدیہ کے ملازمین کا structure دیکھا جائے تو ان کو promotion نہیں ملتا۔ وہ deputation پر آتے ہیں، دو تین سال مزے کر لیتے ہیں اور یہاں سے اپنے ڈپارٹمنٹ کو واپس چلے جاتے ہیں۔ اب دیر آے، درست آئے، بہت زمانہ کے بعد منسپل والوں کو اور منسٹر صاحب کو یہ خیال آیا کہ منسپل اسٹاف کا restructure کرنا ہے، ٹھیک ہے۔

It is a welcome sign. Sir, one minute Sir. I would like to bring to the kind notice of the Hon'ble Chief Minister with regard to Class IV employees working in the Medical Services. Sir, from the date of appointment till the date of retirement he will be in one hospital. The Government has no powers to transfer him. I have been requesting repeatedly to bring an amendment so as to enable the municipal employees to be transferred from one place to another. In the Municipal Administration Department the employees are transferred from one place like Vizag to Guntur and like that. Like that in Medical and Health Department also the Class IV employees have to be transferred from one hospital to another hospital. The Superintendent or the RMO of the hospital does not have powers to transfer the Class IV employees from Osmania Hospital to Gandhi Hospital.

صاحب! اس صورت حال کو درست کرنے ایک amendment لانا ضروری ہے۔

Sir, I want to say that the Officer should be made accountable.

صاحب! پبلک کروڑوں روپے ٹیکس آپ کو ادا کر رہی ہے، اس کے باوجود آج سڑکوں پر گڑھے نظر آ رہے ہیں، لوگ accidents میں گر کر مر رہے ہیں۔ کوئی پوچھنے والا نہیں۔ سڑکوں پر street lights برابر نہیں ہیں، کوئی پوچھنے والا نہیں ہے۔ آج درختوں کی بڑھی ہوئی شاخیں لائیٹ والے کاٹ رہے ہیں تو GHMC والے آ کر رکاوٹ پیدا کر رہے ہیں۔ اگر درختوں کی شاخیں برقی وائرس کو چھو رہی ہیں، اور لائیٹ والے ان کو کاٹنے آ رہے ہیں، تو بلدیہ والے ان کی کلہاڑی چھین رہے ہیں۔ یہ بہت اہم بات ہے صاحب۔

The Officer of the concerned area should be made accountable when proper works are not carried out and public is made to suffer in that area. The said Officers of that area should be made accountable and strict action should be taken against them.

صاحب! سلم علاقوں میں ٹیکس مت لگائیے بولئے۔ آپ جائیدادوں کو پچیس سال کے lease period پر دے رہے ہیں۔ پہلی بات تو یہ ہے کہ بلدیہ کی جائیدادیں کہاں ہیں؟ آپ اس lease period کو پانچ سال کیجئے، اس کے بعد اور تین یا پانچ سال کے لئے renew کیجئے، اور پھر licence بھی بڑھائیے۔ آپ straightaway پچیس سال کے لئے بلدیہ کی جائیدادوں کو دینے کی بات کہہ رہے ہیں۔ میں آپ سے اپیل کرتا ہوں کہ آپ پانچ سال کی لیز پر دیجئے، اس کے بعد آپ renew کرنا ہوتو renew کرسکتے، یا واپس لینا ہوتو واپس لے سکتے ہیں۔ اب سوال یہ ہے کہ منسٹر صاحب کو اردو نہیں آتی۔۔۔

جناب اسپیکر (MR.SPEAKER): مگر منسٹر صاحب آپ کی بات کو ٹھیک طریقہ سے سمجھ سکتے ہیں۔ آپ بیٹھئے، جو بھی آپ کی بات ہے، وہ پورے طریقہ سے سمجھ سکتے ہیں۔

جناب محمد وراثت رسول خان (Sri Mohd.Virasat Rasool Khan): صاحب! میں آپ سے بات کر رہا تھا، انہوں نے مائک کو کچھ کردیا۔ Please Sir, یہ ایک بہت اہم مسئلہ ہے۔

The Officers should be made accountable.
صاحب! حیدرآباد کی سڑکوں پر بہت سارے گڑھے ہیں۔ آپ کو تو سب معلوم ہے کہ لوگوں کا کیا حشر ہو رہا ہے۔ اگر امریکہ اور لندن وغیرہ میں کوئی کسی گڑھے میں گر کر زخمی ہو یا مر جائے تو وہ لوگ وہاں کی بلدیہ سے کروڑوں روپے وصول کرتے ہیں۔ ہمارے آفسرس کو آپ accountable بنائیے۔ اگر وہ غلطی کریں تو severe action should be taken against them.

శ్రీ మల్లాది విష్ణుః అధ్యక్షా, మునిసిపల్ మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్ నెం.4 మరియు 6 రెండింటినీ ఆహ్వానిస్తున్నాను. ఇందులో ఒక చిన్న అభ్యంతరకరమైన అంశమున్నది. ముఖ్యంగా స్థిరాస్తి లీజును 25 సంవత్సరాలకు పరిమితం చేయడమనే అంశం నగరపాలక సంస్థలలో కాని కార్పోరేషన్‌లలో కాని వివాదానికి చోటుచోసుకునే అవకాశం ఉన్నది. ఎందుకంటే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారందరూ అనేక సంవత్సరాల నుంచి 33 శాతం అద్దెను పెంచుతూ నగరపాలక సంస్థలకూ కార్పోరేషన్‌లకు చెల్లిస్తూ అలాగే చుట్టుపక్కల ప్రాంతాలకన్నా అద్దె ఎక్కువ చెల్లిస్తూ ఒక ల్యాండ్ మార్క్‌గా కార్పోరేషన్‌కు సంబంధించిన స్థిరాస్తికి సంబంధించిన దాంట్లో అనేక సంవత్సరాలుగా ఉంటున్నారు. ఇప్పుడు ఒక్కసారిగా వారిని ఖాళీ చేయాల్సిందిగా చెప్పడమన్నది చాలా అభ్యంతరకరమైనదిగా నేను భావిస్తున్నాను. ఇది నాకే కాదు నగరపాలక సంస్థలలో, కార్పోరేషన్ పరిధిలో ఉండే ఎమ్మెల్యేలందరికీ అభ్యంతరకరమైనదిగా పరిగణించాల్సిందిగా మీ ద్వారా మునిసిపల్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది కామన్ సర్వీస్, కామన్ రూల్స్ అనేవి కూడా నగరపాలక సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన అంశాన్ని కూడా ఈ బిల్లులో పొందుపర్చారు. అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఉద్యోగులు అనేక సంవత్సరాల నుంచి ఒకే దగ్గర పనిచేస్తున్నారు కాబట్టి సంబంధిత అంశం

కూడా ఈ బిల్లులోనే కవర్ అయ్యే విధంగా చూస్తే బాగుంటుంది. అంతే కాకుండా స్థిరాస్తి లీజుకు సంబంధించిన అంశాన్ని మంత్రి గారు మరొొక్కసారి పరిశీలించాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, ఇవ్వాళ మనముందున్న పరిపాలనా సవాళ్లు రెండు. పోలీసింగ్ ఎందుకంటే నగరీకరణ పెరిగిపోతుండటం వల్ల వ్యక్తులకు మానవ సంబంధాలు పూర్వం మాదిరిగా సాంఘికంగా కట్టుబాట్లు తగ్గిపోవడంచేత నేర పరిశోధన, పోలీసింగ్ ఒక పక్కన, రెండవది పెరుగుతున్న అవసరాలను తీర్చడం అనేవి పెద్ద సవాళ్లు. నగరాలలో పరిపాలన సౌలభ్యం కోసం మంచి ఉద్దేశంతో కొన్ని ప్రతిపాదనలు తీసుకొచ్చినందుకు నేను అభినందిస్తున్నాను. ఒక పక్క నగరాలలో రెవెన్యూ పెరుగుతున్నది. ఇరవై సంవత్సరాల క్రితం మునిసిపాలిటీలలో పనిచేసే ఉద్యోగులకు జీతాలివ్వడానికి నిధులుండేవి కావు. కానీ క్రమక్రమంగా నిధులకు లోటు లేదు. కానీ అవసరాలు పెరుగుతున్నాయి, అర్జెన్సీ పెరుగుతున్నది కాబట్టి దానిని తట్టుకొనేందుకు మౌలికమైన మార్పులు కావాలి. దీంట్లో కొన్ని సూచనలు చేస్తున్నాను. (1) సర్వీసెస్ ఏకీకృతం చేయడం మంచిదే కానీ అధ్యాపకులకు సంబంధించి ఏకీకృత సర్వీసు చేసినప్పుడు ఎంత గందరగోళం జరిగిందో మీరు గుర్తు చేసుకోండి. మళ్లీ లిటిగేషన్‌కి అవకాశం లేకుండా దయచేసి దీని అమలులో జాగ్రత్త పడాలి. (2) హైదరాబాద్ నగరంలో కూడా పనులు పెరుగుతున్నాయి కానీ సిబ్బంది మాత్రం పెరగడం లేదు. ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక్కొక్క సందర్భంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ కానీ సివిల్ ఇంజనీర్ కానీ ఒక్కరు మాత్రమే ఉన్నారు. చాలా తక్కువ సిబ్బంది ఉంటున్నారు. పనులు పెరిగాయి, జీతాలు చెల్లించడానికి నిధుల కొరత లేదు కాబట్టి వెంటనే అవసరమైన సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రా. 9.10

అధ్యక్షా, మూడవ అంశం. ఈ అంశాన్ని నేను చాలా బాధతో చెబుతున్నాను. నగరాల్లో పనుల్లో జాప్యం క్షమించరానంతగా ఉన్నది. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, దాదాపు 150 యేళ్ల క్రితం సర్ ఆర్థర్ కాటన్ దొర గోదావరి నది మీద వైనతేయం గోదావరి మీద ఒక కిలో మీటర్ నిడివి గల ఒక బ్రిడ్జిని ఆరు మాసాల కాలంలో నిర్మించాడు. ఈ విషయం ఉభయ గోదావరి జిల్లాల ప్రజాప్రతినిధులకు మరియు ప్రజానీకానికి తెలుసు. అదే విధంగా గోదావరి జిల్లాల శాసనసభ్యులకు అందరికీ పార్టీలకతీతంగా ఆ విషయం తెలుసు. ఒక అక్విడేట్‌ను ఆ నది మీద నీరు పోవడం కోసం ఆ వంతెన నిర్మాణాన్ని ఒక వర్కింగ్ సీజన్‌లో పూర్తి చేశారు. ఆనాడు అక్కడ రోడ్డు లేదు, రైలు లేదు, ఏం కావాలన్నా కూడా ఫెరీలో నదిలో తీసుకుపోవాలి. స్థానికంగా ఉన్న మట్టి నిర్మాణానికి పనికి రాదు. స్థానికంగా నైపుణ్యం కల్గినటువంటి పనివాళ్లు లేరు. ఆరు నెలల పాటు గోదావరిలో వరదలు ఉధృతంగా ఉంటాయి. మిగతా ఆరు మాసాల కాలం బ్యాక్ వాటర్ తన్నుకుంటుటాయి. ఇవన్నీ ఉన్న నేపథ్యంలో

ఒక ఆరు మాసాల వర్కింగ్ సీజన్‌లో 150 యేళ్ల క్రితం, ఆనాడు కాంక్రీట్ కూడా లేదు., స్టీల్ లేదు కేవలం లైవ్ మోటార్‌తో చేసే పనిని ఆరు మాసాల కాలంలో వంతెన నిర్మాణాన్ని పూర్తి చేస్తే, నేను ఇవాళ సవాలు చేస్తున్నాను. హైదరాబాద్ నగరంలో చిన్న నాలా మీద బ్రిడ్జి నిర్మించాలంటే నాలుగు సంవత్సరాలకు తక్కువ పట్టడం లేదు. ఏమైంది మన దగ్గర సాంకేతిక విజ్ఞానం లేకనా, డబ్బులు లేకనా, ప్రభుత్వానికి సంకల్పం లేకనా?

అధ్యక్షా, ఇది రాజకీయ ఇబ్బంది కాదు. పరిపాలనాపరంగా నగరాల్లో, పట్టణాల్లో మనం పూర్తిగా దిగజారిపోయాం. నేను 27 యేళ్ల క్రితం జిల్లా కలెక్టర్‌గా పనిచేశాను. ఆనాడు పనిచేస్తున్న తీరులో ఈనాడు పదవ వంతు కూడా పని జరగడం లేదు. పనులు నత్తనడకన నడుస్తున్నాయి. క్షమించడానికి వీలు లేదు. కాబట్టి పనులు వేగంగా జరిగేందుకు పద్ధతులను పూర్తిగా మార్చేందుకు దయచేసి చొరవ తీసుకోండి. రాజకీయపరంగా ప్రభుత్వానికి తప్పు లేదు గానీ పరిపాలనాపరంగా పాలనా యంత్రాంగం నిస్తేజమైపోయింది. పనులు చాలా మందకొడిగా నడుస్తున్నాయి. ప్రతి దానికి కాగితం మీద ప్రొసీజర్స్ బాగున్నాయి గానీ, లంచాలు ఆగడం లేదు కానీ, పనుల్లో మాత్రం చాలా జాప్యం జరుగుతోంది. అధికార యంత్రాంగం కూడా అందుబాటులో ఉంది. డబ్బులు మంజూరైనా కూడా పనులు నత్తనడకన నడుస్తున్నాయి. శరవేగంతో పనులు జరిగే విధంగా యంత్రాంగాన్ని సిద్ధం చేయండి. ప్రజలకు అవసరం ఉన్నా కూడా, రాజకీయ ఇబ్బంది లేకున్నా కూడా నగరాల్లో, పట్టణాల్లో పనులు చాలా అద్వాన్నంగా జరుగుతున్నాయి. తద్వారా ప్రజలకు చాలా పెద్దయెత్తున ఇబ్బందులు కల్గుతున్నాయి. పన్నులు కడుతున్నా కూడా పనులు జరగడం లేదని ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దయచేసి సమూలంగా ఆ పనులు జరిగే తీరును, ఆ ప్రొటోకాల్స్‌ను, ఆ ప్రొసెస్‌ను చాలా వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోకపోయినట్లైతే చాలా ఇబ్బందులను భవిష్యత్‌లో మనం ఎదుర్కోవాల్సి వస్తుంది. 150 యేళ్ల క్రితం సర్ ఆర్థర్ కాటన్ దొర చేసినంత వేగంగా మనం పనులను చేయలేకపోవచ్చు కానీ 25, 30 యేళ్ల క్రితం జరిగినటువంటి విధంగానైనా మనం పనులను చేస్తామనే నమ్మకం ప్రజలకు కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ పని చేస్తారని నేను భావిస్తున్నాను.

ఇక నాలుగవ అంశం. అధ్యక్షా, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కొరవడింది. హైదరాబాద్ నగరంలో ఈ మధ్య కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డుకు - హైటెక్ సిటీకి మధ్య ఒక రోడ్ ఓవర్ బ్రిడ్జి కట్టాలంటే డబ్బులున్నా కూడా ఐదేళ్లు అయిపోయి, అందరిచేత మనం తిట్లు తిన్నాం. చివరకు మొన్న ఆ నిర్మాణం పూర్తయింది. గౌరవ ముఖ్యమంత్రి గారు లేకపోతే మంత్రి గారు ఆ బ్రిడ్జిని ప్రారంభించారు. ఇది రాజకీయ సంకల్ప లోపం కాదు, నిధుల లేమి కారణం కాదు. నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది కానీ శాఖల మధ్య సమన్వయ లోపం పూర్తిగా అందులో కొట్టొచ్చినట్టుగా కనబడింది. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల్లో చూసినట్లైతే మునిసిపల్ కార్పొరేషన్‌కు వాటర్ సప్లై బోర్డ్‌కు, హెచ్.ఎం.డి.ఎ.కు కార్పొరేషన్‌కు ఏ రకంగా పొంతన లేకుండా, కుడి చెయ్యి ఎడమ చెయ్యికి సంబంధం లేకుండా పోతోంది. కాబట్టి కనీసం

వాటర్ సప్లై బోర్డ్‌లో డిస్ట్రిబ్యూషన్, వాటర్ సరఫరా గానీ, పెద్ద ప్రాజెక్టులను వాటర్ సప్లై బోర్డ్‌ను చేపట్టమనండి కానీ డిస్ట్రిబ్యూషన్ మాత్రం పూర్తిగా స్థానికంగా జరగవల్సిందే. డిస్ట్రిబ్యూషన్ పూర్తిగా జి.హెచ్.ఎం.సి.తో విలీనం చేసినట్లైతే తద్వారా నిధులు ఉండటమే గాకుండా సకాలంలో పనులు జరుగుతాయి. అదే విధంగా జవాబుదారీతనం ఉంటుంది. ఇవాళ ఎవరికీ ఏమి పొంతన లేకుండా పనుల్లో జాప్యం జరుగుతోంది. చివరకు మంచినీటి సరఫరాలో కూడా ప్రజానీకం ఇబ్బందులు పడుతోంది. కాబట్టి శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడవల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇవాళ నగరాలు సరిగా నడవాలంటే కొద్ది మంది పౌరులు చట్టానికి విరుద్ధంగా చేస్తున్న పనులను నిరోధించే శక్తి ప్రభుత్వ యంత్రాంగానికి ఉండాలి. ఎల్లకాలం ప్రభుత్వాన్ని తిడితే లాభం లేదు. హైదరాబాద్ నగరంలోని ఏ రోడ్ నైనా మీరు చూడండి. రోడ్‌కు ఇరువైపుల ఉండే ర్యాంప్ ఆరేడు అడుగుల ముందుకు వస్తున్నాయి. తద్వారా 14-15 అడుగుల స్థలాన్ని పూర్తిగా రోడ్ కోల్పోతుంది. ఆ తరువాత మాకు ట్రాఫిక్ ప్రాబ్లమ్ ఉందని ప్రజలు పిటిషన్స్‌తో ముందుకు వస్తారు. వెంటనే ఆక్రమణలను తొలగించి, పెనాల్టీ వేసే అధికారం అధికార యంత్రాంగానికి లేకపోయినట్లైతే, ఆదేశం ఇచ్చినా కూడా ఆక్రమణలను తొలగించనందుకు రోజుకు వందో, వెయ్యి రూపాయలలో పెనాల్టీ పడుతుందనే భయం లేకపోతే, ఎట్లా మీరు నగరాలను సరిగా నడుపుతారు? ఎంత కాలం మీరు భయంతో పరిపాలన చేస్తారు? అట్లాగే రోడ్ల మీదే కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ ఉంటుంది. కన్‌స్ట్రక్షన్ పూర్తయిన తరువాత మిగిలిన మెటీరియల్ అంతా కూడా డ్రైన్‌లో పడిన కారణంగా డ్రైన్ అంతా కూడా పూడికతో నిండిపోతుంది. మళ్లీ మర్నాడే డ్రైన్స్ అన్నీ పూడికతో నిండి ఉన్నాయి, తద్వారా దుర్వాసన వస్తున్నదనే నెపంతో ప్రజలు గొడవ చేస్తారు. దాన్ని అడ్డుకునే అధికారం మీకు లేకపోతే, డ్రైన్స్‌ను ఆక్రమించినందుకో, ఆ విధంగా కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ రోడ్డు మీద వేసినందుకుగాను సత్వరమే పెనాల్టీ వేసే అధికారం మీకు లేకపోతే, ఆ అధికారం ఉపయోగించకపోతే ఎట్లా మీరు పరిపాలన చేస్తారు? నగరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లక్షలాది మంది జనాభా పట్టణాలకు వస్తున్నారు. అవసరం కొద్ది కట్టడాలు వస్తున్నాయి కానీ ఆ కట్టడాలు క్రమబద్ధంగా లేకపోయినట్లైతే, అందరికీ అన్యాయం జరుగుతుంది. ముఖ్యంగా డ్రైన్ ఎంక్రోచ్‌మెంట్స్ గానీ, రోడ్లను బ్లాక్ చేయడం గానీ, రోడ్ల ఎంక్రోచ్‌మెంట్స్ గానీ, మంచినీళ్లను వృథా చేయడం గానీ జరిగినట్లైతే సత్వరమే పెనాల్టీ వేయాల్సిఉంది. చాలా సందర్భాల్లో మంచినీళ్లు లేక బీద జనం కన్నీళ్లు కారుస్తుంటే ఎన్నో చోట్ల మంచినీళ్లు వస్తున్నప్పుడు ఫుల్‌గా ట్యాప్స్ తిప్పి పట్టించుకోకుండా నీళ్లను రోడ్డు పైకి వదిలే సంఘటనను చూసినప్పుడు మనకు కన్నీళ్లు వస్తాయి. ఎక్కడో మనం గోదావరి నుంచి కృష్ణా నది నుంచి మంచినీటిని హైదరాబాద్ నగరానికి తీసుకువస్తున్నాం. అక్కడి నుంచి వేల కోట్ల రూపాయలతో నగరానికి తీసుకువచ్చి మంచినీళ్లు వరదలా రోడ్లపైకి వెళ్తుంటే పక్కింట్లో మంచినీళ్లు ఉండనటువంటి పరిస్థితి నెలకొంది. తప్పు జరిగిన వెంటనే పెనాల్టి విధించే స్థైర్యం కూడా చట్టానికి ఉండాలి, ఆ చట్టాన్ని

అమలు చేసే ఏర్పాటు  ప్రభుత్వానికి ఉండాలి. అప్పుడే మనం అధికారుల మీద గట్టిగా బెత్తం పట్టుకోవచ్చు. పనిచేయమని కోరవచ్చు. ఇవాళ పెనాల్టీస్ లేవు.

చివరిగా సర్వీస్ గ్యారెంటీస్, విషయంలో  డబ్బు కడితే  జరగాల్సిన చిన్న పనులకు కూడా ఇవాళ నెల, రెండు నెలల కాలం పడుతోంది. డబ్బు కట్టి వాటర్ కనెక్షన్ కావాలంటే కూడా నెలల తరబడి కాలయాపన జరుగుతోంది. వాటర్ కనెక్షన్ కావాలంటే కూడా  ఎమ్మెల్యే సిఫారస్ కావాలి, ఎం.పి. గారి నుంచి ఒక లెటర్ కావాలి, మంత్రి గారి నుంచి ఒక మాట కావాలి అనే ధోరణిని విడనాడాలి.  అధ్యక్షా, శరవేగంతో ఈ పనులవుతాయి అనే నమ్మకం కల్గేందుకు వీలుగా సర్వీస్ గ్యారెంటీస్ కూడా వచ్చేట్టుగా తరువాత సెషన్‌లో నైనా సరే బిల్లును సభ ముందు ప్రవేశపెట్టండి. కనీసం పట్టణ ప్రాంతాల్లోనైనా అమలుజరిగేట్టుగా బిల్లును సభలో ప్రవేశపెట్టండి. ఆలస్యమైతే ప్రజల్లో తప్పుంటే ఎట్లాగైతే  జరిమానా వేయవల్సిన అవసరముందని నేను భావిస్తున్నానో, ఏ విధంగా పెనాల్టి వేయమని మీకు  సిఫారస్ చేస్తున్నానో అదే విధంగా అధికార యంత్రాంగం ఆలస్యం చేసినట్లైతే ప్రతి రోజు ఆలస్యానికి  రూ. 250.00 లు జరిమాన వేస్తారు, ఆ పరిహారం వస్తుందనే విశ్వాసాన్ని పౌరునికి కల్పించండి. అప్పుడు పెరుగుతున్న నగరాల్లో మనం సేవలనందించగలం. ఇవాళ డబ్బుకు  నగరాల్లో పెద్దగా కొరత లేదు. ప్రజలు పన్నులు కట్టడానికి ముందుకు వస్తున్నారు. కానీ పనుల్లో మాత్రం చాలా జాప్యం జరుగుతోంది. చాలా అసమర్థత ఉంది. శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం కొరవడింది.  దాన్ని కూడా సవరించే ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. శ్రీధర కృష్ణా రెడ్డి: అధ్యక్షా, మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును స్వాగతిస్తూ, ఉమ్మడి సర్వీసులు గానీ అదే విధంగా భవనాలను ఎవరైతే నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తారో, వారికి పెనాల్టి విధించిన దానివల్ల, భవనాల్ని ప్లాన్ ప్రకారం నిర్మించుకుంటే నగరాలు, పట్టణాలు కూడా చూసేందుకు అందంగా ఉంటాయి. అదే విధంగా భవనాల్లో పార్కింగ్ ప్లేసెస్ తదితర వాటికి స్థలాన్ని వదులుకుంటారు కాబట్టి చాలా వరకు మంచి బిల్లును ఈరోజు మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు చట్టం ద్వారా తీసుకురావడం చాలా మంచి పరిణామమని ఈ సందర్భంగా నేను ఆ బిల్లును మరొకసారి స్వాగతిస్తూ, ప్రత్యేకంగా స్థిరాస్తి లీజ్ విషయంలో మాత్రం కొంత ఇబ్బంది ఉందని నేను భావిస్తున్నాను. ఎందువల్ల అంటే ఒక బిల్డింగ్‌ను మనం లీజ్‌కు ఇచ్చిన తరువాత వారు వేలంలో పాడుకుంటున్నారు. వేలం ద్వారా పాడుకున్న తరువాత వారు ప్రతి మూడు సంవత్సరాలకు లీజ్‌ను 33%, ఎందుకంటే ఈరోజున ప్రైవేట్‌లో కూడా 20% మాత్రమే రెంట్ పెంచుతున్నా కూడా, మునిసిపల్ బిల్డింగ్స్ పైన 33% చొప్పున ప్రతి మూడు సంవత్సరాలకు లీజ్‌ను పెంచుతున్నాం. అదే విధంగా వాళ్లు బిల్డింగ్‌ను ఎప్పుడైతే లీజ్‌కు తీసుకున్నారో, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే

కప్‌బోర్డ్స్ గానీ, ఏ.సి.లు గానీ, వారికి అవసరమైనటువంటి రూఫ్ సీలింగ్స్ వంటి పనులను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలను చేసుకుంటున్నారు. వ్యాపారాలు చేసిన తరువాత అనేక రకాల లైసెన్స్‌లను ప్రభుత్వం నుంచి తీసుకోవాల్సిన అవసరం వారికి ఉంది. అందుకు గాను బ్యాంక్ లోన్స్ కూడా తీసుకోవాల్సిన అవసరముంది. అంతేగాకుండా వాళ్లు ట్యాక్స్ రూపంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరముంది. వీటి అన్నింటి దృష్ట్యా ఇరవై సంవత్సరాల తరువాత బిల్డింగ్ ఖాళీ చేయమంటే, వ్యాపారస్తులు ఎక్కడికి వెళ్లాలి, ఆ పరిస్థితుల్లో వాళ్ల బిజినెస్ ఏం కావాలి? కాబట్టి ఆ అంశాన్ని ఒకసారి పునరాలోచించి, లీజ్ విషయంలో మాత్రం వాళ్లకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చేట్టుగా చట్టంలో ఒక సవరణ చేయాలని కోరుతూ, నేను ఈ సందర్భంగా గౌరవ మునిసిపల్ శాఖ మంత్రి గారిని, అదే విధంగా గౌరవ సభ్యులనందరినీ మరియు మిమ్మల్ని కోరుతూ, నేను కోరినట్టుగా బిల్లులో లీజ్‌కు సంబంధించి వారికే లీజ్‌కు ఇచ్చేట్టుగా చర్యలు తీసుకొనే విధంగా, ఒక సవరణ చే యవల్సిందిగా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. విజయ ప్రసాద్: థ్యాంక్యు స్పీకర్ సార్, అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు తెలియపర్చుకుంటూ, ప్రత్యేకంగా అర్బన్ డెవలప్‌మెంట్ స్థాయీ సంఘానికి మీ దయ వల్ల, గౌరవ ముఖ్యమంత్రి గారి దయ వల్ల చైర్మన్‌గా విధులు నిర్వహించిన భాగ్యం కల్గింది. స్థాయీ సంఘాలను ఏర్పాటు చేసి, అందులో గౌరవ సభ్యులనందరికి అవకాశాలు కల్పించి వాటికి చైర్మన్‌లుగా నియమింపచేసి, అన్ని పార్టీల సభ్యులను ఆ స్థాయీ సంఘాల సమావేశాల్లో పాల్గొనేటట్టు చేసి, ఈ సభలో మేం గెలిచిన తరువాత ఎన్నో అంశాలపై మాట్లాడాలని ఎంతో ఉత్సాహంగా సభలో అడుగుపెడితే శాసనసభ్యుడిగా ఎన్నికైన నాటి నుంచి ఈ రోజు వరకు సభలో ఏం జరుగుతున్నదనే విషయాన్ని మరల ప్రస్తావించాల్సిన అవసరం లేదు. అయితే శాసనసభ గౌరవ సభాపతిగా మీరు ఈ స్థాయీ సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో విషయాలను మేం తెలుసుకున్నాం.

రా.9.20.

అధ్యక్షా, స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేసి అన్ని పార్టీలనుండి సభ్యులను అందులో పాల్గొనేటట్లు చేసినందుకు మీకు, ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. స్టాండింగ్ కమిటీలద్వారా ఎన్నో లోపాలను గుర్తించి ఆమేరకు చర్చలు చేపట్టి సభ్యుల సలహాలు, సూచనలు పొందడం జరిగింది. అవన్నీ సభముందు తద్వారా పెట్టడం జరిగింది. అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి మన రాష్ట్రంలో వేగవంతంగా పెరుగుతున్న జనాభా దృష్ట్యా అందుకు తగినట్లుగా మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉన్నది. లోపాలను సవరిస్తూ తగినన్ని నిధులు సమకూర్చుకోవల్సిన అవసరం కూడా ఉన్నది. అంతేగాక కేటాయించిన

నిధులు సక్రమంగా వినియోగించబడే విధంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది, ఆవిధంగా కృషి చేయాల్సిందిగా నేను మీద్వారా సభ్యులందరిని కోరుతున్నాను.

అధ్యక్షా, మీరు అప్పగించిన బాధ్యతను మా బాధ్యతగా స్వీకరించి కమిటీ సభ్యులు, అధికారుల సహకారంతో నిర్వహించడం జరిగింది. మా మనవి ఏమనగా, స్టాండింగ్ కమిటీ సిఫారసులపై వివరణాత్మకంగా ఒక సారి సభలో మాట్లాడే అవకాశం ఆయా కమిటీ సభ్యులకు కల్పించి తద్వారా స్టాండింగ్ కమిటీల తీర్పుపై రాష్ట్ర ప్రజానీకానికి తెలియపరచేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రత్యేకించి ఈరోజు మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్‌లో పొందుపరచిన ఒకటి, రెండు విషయాలను మీ ముందుకు తీసుకురావాలనుకుంటున్నాను. ప్రధానంగా అర్బన్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఉన్న మున్సిపల్ ఏరియాల్లో కొన్నిచోట్ల పురాతన భవనాలు ఉంటాయి, ఇదివరకే చేపట్టిన భవన నిర్మాణాలను ప్రస్తుతం పెరుగుతున్న వారి అవసరాలు పెరుగుదల, కుటుంబ సభ్యుల పెరుగుదల దృష్ట్యా మరొక భవనం నిర్మించుకోడానికి వేరొక స్థలం దొరకనందున లేదా కొనుగోలు శక్తి లేని కుటుంబాలవారు అదే భవనంపై మరొక భవనం నిర్మించుకొని నివసిస్తున్నటువంటి నగరాలలోని పేద కుటుంబాల వారికి క్రొత్తగా ప్రవేశ పెడుతున్న ఈ బిల్ ద్వారా ఆయా భవనాల యజమానులపై ఎటువంటి అదనపు ఆర్థిక బారం పడకుండా ఉండే విధంగానూ, స్థానిక మున్సిపల్ అధికారులనుండి ఆయా పేద కుటుంబాల వారికి ఏవిధమైన ఇబ్బందులు ఏర్పడకుండా ఉండే విధంగాను మున్సిపల్ బిల్ రూపొందించాలని, ఆవిధంగా అధికారులకు ఆదేశాలు జారీచేయాలనీ మీద్వారా మునిసిపల్ అడ్మిన్‌స్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మల్లేష్ గారు..

శ్రీ జి.మల్లేష్: అధ్యక్షా, నగరాలకు, మున్సిపాలిటీలకు సంబంధించిన అంశాలపైన మున్సిపల్ మంత్రిగారు ఏదైతే బిల్ ప్రవేశ పెట్టారో, దానిద్వారా ప్రజలపై బారం పడే అవకాశం ఉంది. ఏదోరకంగా మొండి బకాయిలను వసూలు చేసుకునేది ఒక విధానం కాగా, అనధికారిక భవన నిర్మాణాలను క్రమబద్దీకరిస్తూ, వారినుండి అపరాధ రుసుము వసూలు చేయుటద్వారా ఆయా భవనాలకు శాఖాపరమైన అనుమతులు మంజూరు ఉత్తర్వులు అందజేయడమనేది రెండవది. దీనిలో వివిధ పద్ధతులద్వారా ప్రభుత్వానికి రావల్సిన సొమ్ము రాబట్టుకోవడం ప్రధానంగా కనిపిస్తోంది. ఈ విషయం మంత్రిగారికి కూడా తెలుసు, పెనాల్టీ వసూళ్లకు సంబంధించిన విషయాలు గమనిస్తే ఎక్కడైతే మున్సిపాలిటీకి తాము చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడంలేదో, వారి జోలికి

వెళ్లకుండా, ఎవ్వరైతే పేదవారై ఉండి తాము చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేక భయపడుతుంటారో వారిపైనే మున్సిపల్ అధికారుల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది.

మా మంత్రిగారు, ఈ శాఖకు సూటబుల్ మంత్రిగారు. వారు మచ్చిన తరువాత కొన్ని ప్రయోగాత్మకమైన టువంటి పనులు కొన్ని మున్సిపాల్టీలో జరుగుతున్నాయి. అయినప్పటికీ బద్ధకస్తులైన టువంటి, కదిలించినా.. కదలని టువంటి కొంతమంది అధికారులవల్ల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఒక రకంగా విఫలమవుతోందనే విషయం చెప్పవలసిన టువంటి అవసరం ఉంది. నేడు ఏ కొద్దిపాటి మర్షానికైనా హైదరాబాద్ పట్టణంలో రోడ్లన్నీ జలమయ్యమైపోతున్నాయి. ఆ వర్షపు నీటితో మంత్రిగారి కారు కూడా కదలలేని టువంటి పరిస్థితి ఏర్పడుతోంది. అందుకు మీ దగ్గర అనేకమంది నిపుణులు ఉన్నారు. వారిద్వారా సమస్యల నివారణకు తగు విధమైన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉన్నది. అదే విధంగా విశాఖపట్నం కావచ్చు, విజయవాడ కావచ్చు, అనాథరైజ్డ్ కట్టడాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. హైదరాబాద్‌లో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది. భూమి విలువ అమితంగా పెరిగింది, ఈ నేపథ్యంలో మున్సిపాల్టీల్లో ఉన్న స్థిరాస్తుల ట్యాక్స్ కావచ్చు, నీటికుళాయి ట్యాక్స్ కావచ్చు, విద్యుత్ ఛార్జీలు కావచ్చు ప్రతిఒక్కటీ పెరిగిపోతున్నవి. వీటన్నింటినీ కట్టుకోలేని పేదవారిపై అధికారుల ప్రతాపం చూపిస్తున్నారు, కానీ నగరాల్లో ఉన్న పెద్ద పెద్ద భవనాల యజమానుల జోలికి వెళ్లడం లేదు. దీనిపై కొంత ఆలోచించి మరింత పరిపుష్టికరంగా చేసి, అవసరం అని భావిస్తే సెలెక్ట్ కమిటీకి పంపించే ప్రయత్నం చేయాలని తమద్వారా కోరుతున్నాను. మరో ముఖ్య విషయాన్ని మునిసిపల్ మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తమద్వారా తీసుకువస్తున్నాను. ఆదిలాబాద్, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల మున్సిపల్ పట్టణాల్లో త్రాగునీటికి సంబంధించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఆయా, మున్సిపాల్టీస్‌కు విడి, విడిగా పైప్‌లైన్స్ ఏర్పాటు చేయాలనే బృహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగింది. పైప్‌లైన్ వేశారు కానీ మరి కొంతమేరకు పనులు పెండింగ్ ఉన్నందున ప్రస్తుతం సంవత్సరంలో ఆయా పట్టణాల్లోని ప్రజలు బోర్లు కూడా ఎండిపోయి త్రాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్సిపల్ శాఖా మంత్రిగారు దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సమస్య పరిష్కారించాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మున్సిపల్ శాఖా మంత్రిగారు ...

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఈ సవరణలు అవసర్మమైనవే, మరియు సమర్థనీయ్యమైన సవరణలు. సవరణల తోపాటు, మున్సిపాల్టీల్లో, కార్పోరేషన్స్‌లో కొన్ని కొన్ని విభాగాల్లో ఉన్న ఇబ్బందులు తద్వారా ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులు కూడా గౌరవ సభ్యులు తెలియపర్చడం జరిగింది. గౌరవ సభ్యులు తెలియపరచిన విషయాలు సంపూర్ణంగా నోట్

చేసుకోవడం కుడా జరిగింది. వాట్నిపై స్పందించడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు బిపిఎస్ స్కీమ్ గురించి మాట్లాడుతూ గడువు పొడిగించాలనీ, మరొక అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ స్కీమ్ గురించి ఎలాంటి ప్రతిపాదనలు తిరిగి తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి ప్రస్తుతానికి లేదు. బిపిఎస్ స్కీమ్ ప్రవేశ పెట్టేటప్పుడు 2007 సంవత్సరం తుది గడుపు పెట్టి తీసుకురావడం జరిగింది. దీన్నిపై కొంతమంది న్యాయస్థానాన్ని ఆశ్రయించగా [illegible]. అని చెప్పి మనం కోర్టుకు స్పష్టంగా అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. దీన్నిపై సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయం కూడా పరిశీలించే ప్రయత్నం చేస్తామని తద్వారా మనవి చేస్తున్నాను. కానీ వాస్తవానికి ఈ బిపిఎస్‌లో ఉన్న ఇబ్బందులను కూడా సభ ద్వారా సభ్యులందరి దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

రా.9.30

అధ్యక్షా, సర్వీస్ రూల్సుకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన, ఉద్యోగస్తుల పైన తీసుకునే చర్యలను ¼ల్లులో పొందుపరిస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. సిటిజన్స్ ఛార్టర్‌లను ప్రవేశపెట్టి ప్రజలకు సంబంధించిన సుమారు 20 అంశాలను మనం దాంట్లో తీసుకుని వచ్చి టైమ్ బౌండ్ విధించాం. వచ్చిన ఫిర్యాదులపై ఎన్ని రోజుల్లోపల సంబంధిత సమస్యలను పరిష్కరించాలో తెలపడం జరిగింది. మన రాష్ట్రంలో సదరు ప్రక్రియను మొదటిసారి ప్రవేశపెట్టాం. అన్ని మున్సిపాల్టీల్లో, కార్పోరేషన్‌లలో సదరు సిటిజన్స్ ఛార్టర్‌లను ప్రవేశపెట్టమని సమాచారం ఇవ్వడం జరిగింది. ప్రకటించిన సేవల్లో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఎవరెవరికి ఫిర్యాదు చేయాలో, ఎన్ని రోజుల్లో పరిష్కారం చేయాలో కూడా అందులో నిర్దేశించాం. ఫిర్యాదులో పేర్కొన్న సమస్యను పరిష్కరించని అధికారులపై తీసుకునే చర్యలు, అందుకు వారికి విధించే ఫీజులను కూడా అందులో పొందుపర్చామనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

అద్యక్షా, పన్నులకు సంబంధించి పేద వారు నివశించే స్లమ్ ఏరియాల్లో వారికి పన్నులు లేకుండా చేయాలని, కడుతున్న కట్టడాలకు ఎలాంటి పెనాల్టీలు విధించవద్దని గౌరవ సభ్యులు కొంత మంది సూచించడం జరిగింది. పెనాల్టీలు అనేవి అక్రమ కట్టడాలు ఎక్కడున్నా కూడా వాటిని ఒకే విధంగా పరిగణించాలి కాని, చట్టంలో వారు చెప్పినట్లుగా బైఫర్‌కేట్ చేస్తూ చర్యలు తీసుకోలేమనే విషయాన్ని గౌరవ సభ్యులందరూ గమనించాలని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. హైదరాబాదు జిహెచ్‌ఎంసి పరిధిలో గతంలో స్లమ్ ఏరియాలుగా గుర్తించబడిన ప్రాంతాల్లో అనేక భవనాలు అనుమతులు లేకుండా నిర్మిస్తున్నా కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని పేదవారు ఉన్న ప్రాంతంలో కొంత వెసులుబాటు కల్పించాలని 300 స్క్వేర్ మీటర్‌ల వరకు ఉండే సెట్ బ్యాక్స్‌ల జోలికి పోలేదు. వాళ్లకు ఉన్నటువంటి విస్తీర్ణం చాలా తక్కువ కాబట్టి, వారికున్న సెట్ బ్యాక్స్‌లతో సంబంధం లేకుండా ఉన్న స్థలాన్ని

సంపూర్ణంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సదరు నిర్ణయం తీసుకుందని, ఆ విధమైన ఆదేశాలు ఇప్పటికీ అమల్లో ఉన్నాయనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యుల దష్టికి తీసుకువస్తున్నాను. పన్నులు పూర్తి స్థాయిలో చెల్లించనప్పుడు పదే పదే డిమాండు నోటీసులు ఇచ్చినా, ఏ రకంగా లేకపోయినప్పటికీ ముఖ్యంగా అన్ని లోకల్ బాడీలు కూడా వాటికి స్వయంగా వచ్చేటువంటి ఆదాయ వనరుల ద్వారానే వాటి యొక్క అభివృద్ధి కార్యక్రమాలు కాని, జీతభత్యాలు కాని ఇతరత్రా కార్యక్రమాలు కాని, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన నిధులు కాని తదితరాలను సమకూర్చుకునే కార్యక్రమం అది. అందుకనే మనం ఆ విధంగా డిఫరెన్షియేట్ చేయలేం కాబట్టి పేద వారికి, ఎవరైతే స్థలాన్ని కొనుగోలు చేసుకోలేక పోతున్నారో వారికి సదరు సెట్ బ్యాక్ రిలాక్సేషన్‌ల ద్వారా వెసులుబాటులు కల్పిస్తున్నాం అధ్యక్షా. ఎస్సెన్షియల్ సర్వీసులను మనం ఎందుకు తొలగించాల్సి వచ్చిందంటే పదే పదే ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికి, దీన్ని ఆసరాగా తీసుకుని ఎలాంటి ప్రాంతానికి చెందిన వారైనా సరే చాలా మంది పన్నులు ఎగవేసే ఆలోచనతో ఉన్నారు కాబట్టి. వారికి కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాబట్టి ఆ ప్రక్రియలో భాగంగానే వీటన్నింటినీ పన్ను పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ప్రత్యేకించి అక్కడున్న స్ట్రక్చర్‌లకు పన్ను విధించే కార్యక్రమం చేస్తున్నాం. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు సహృదయంతో అర్థం చేసుకోవాలని మనవి చేసుకుంటున్నాను. అలాగే షాపులకు ఉండే 25 సంవత్సరాల కాలం లీజు అనేది నిజానికి మున్సిపల్ యాక్టులో ఉంది. చాలా మంది సభ్యులు ఆ విధంగా ఉండడం వలన సదరు షాపుల మీద పెట్టుబడి పెట్టుకుని కుటుంబాలు జీవనం సాగించే వారికి ఇబ్బందులు కలుగుతాయని చెప్పడం జరిగింది. అయితే మిగతా కార్పోరేషన్‌లలో సదరు 25 సంవత్సరాల లీజు కాలం లేకపోవడం వలన అది అనేక ప్రాంతాల్లో 99 సంవత్సరాలకు, లేకపోతే 50, 60 సంవత్సరాలకు విచ్చలవిడి కార్యక్రమం క్రింద మారుతుండటం వలన, ఈ విషయంలో కొంత మంది కోర్టుని ఆశ్రయించినప్పుడు కోర్టు కూడా కొంత పరిధిని విధించి 25 సంవత్సరాలకు మించి లీజుకు ఇచ్చేందుకు మీకున్న చట్ట పరిధిలో కరెక్ట్ కాదని, ఈ విషయమై పునరాలోచన చేయాల్సిందిగా పేర్కొనగా కొన్ని కేసుల్లో ప్రత్యేకంగా చర్యలు తీసుకున్న తర్వాత మున్సిపల్ యాక్టులో ఉన్నటువంటి 25 సంవత్సరాల లీజు కాలాన్నే కార్పోరేషన్‌లలో కూడా తీసుకురావడం జరిగింది. లీజు వలన కలిగే ఉపయోగం ఒక జనరేషన్‌లో ఒక కుటుంబానికి, ఒక తరానికే ఉండాలి, మిగతా కుటుంబాలకు సంబంధించిన వారికి కూడా ఈ అవకాశం లభించాలనే ఆలోచనతోనే దీన్ని ప్రవేశపెట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ విషయంలో గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కేబినెట్‌లో కూడా ఈ విషయం మీద సహచర మంత్రివర్యులు చర్చను చేపట్టారని, దీని మీద ఒక ప్రక్రియ కూడా మొదలైందని, ఫైనల్ అవుట్‌కమ్ వచ్చిన తర్వాత దాని మీద తీసుకునే నిర్ణయాన్ని తెలియపరచడం జరుగుతుందని, చట్టాల్లో కూడా దానికనుగుణంగా మార్పులు చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, జిహెచ్ఎంసికి సంబంధించి చాలా పనుల్లో జాప్యం జరుగుతోందని కొందరు సభ్యులు అన్నారు. వారితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. కానీ, కొన్ని పనులు వేగవంతంగానే జరుగుతున్నాయి, మరికొన్ని పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. దీనికి ప్రధానమైన కారణం గత దశాబ్ద కాలంగా నియామకాలు చేపట్టకపోవడమే. మొట్టమొదటి సారిగా ఈ విషయాన్ని గమనించి, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు జిహెచ్ఎంసికి 2607 పోస్టులను మంజూరు చేశారు. దీనికి సంబంధించిన నియామక ప్రక్రియను ఎపిపిఎస్సి ద్వారా చేపడుతున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియచేస్తున్నాను. అలాగే రాష్ట్రంలో మొదటిసారిగా రివైజ్డ్ స్టాఫింగ్ ప్యాట్రన్‌కు గౌరవ ముఖ్యమంత్రిగారు అనుమతిని ఇచ్చారు. పెద్దలు జయప్రకాశ్ నారాయణ్‌గారు చెప్పినట్లుగా ఇంజనీరింగ్ విభాగంలో ఆలస్యం జరుగుతున్న మాట, పనులకు సంబంధించి టెండర్‌లను పిలిచే సమయంలోనే సంబంధిత అనుమతులు ముందుగా తీసుకోకపోవడం వలన, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రైల్వేలకు, నేషనల్ హైవేలకు సంబంధించి ఇతరత్రా కొన్ని అనుమతులు లభించడంలో జాప్యం జరిగినమాట, జరుగుతున్న మాట కూడా వాస్తవమేనని మనవి చేస్తున్నాను. జిహెచ్ఎంసిలో నియామక ప్రక్రియ సరైన సమయంలో చేపట్టలేకపోవడం వలన ఏఇల కొరత, పెరుగుతున్న పట్టణ విస్తీర్ణానికి అనుగుణంగా సిబ్బంది లేకపోవడం వలన, దానికనుగుణంగా ప్రతి సంవత్సరం ఎక్కువ శాతంలో ఉద్యోగులు రిటైరైవుతున్నందున, పై వాటన్నింటి విషయంలో గతంలో ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోనందున ప్రస్తుతం పలు రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్నాం. వాటిని అధిగమించేందుకు కొత్త నియామకాలు చేపట్టి సదరు సమస్యలను అధిగమిస్తామని, త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు సదరు నియామకాలు ఉపయోగపడతాయని తెలియచేస్తున్నాను. ఇతర మున్సిపాల్టీల్లో కాని, కార్పోరేషన్‌లలో కాని, సుమారుగా 4048 పోస్టులను మూడు విడతలలో భర్తీ చేసుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు అనుమతిని ఇచ్చారు. దీంతో కొంత నియామక ప్రక్రియ మొదలై ఎపిపిఎస్సి ద్వారా ఒకటి, రెండు బ్యాచ్‌లను కూడా మొదటి విడతగా రావడం జరిగింది. దీనికి సంబంధించి టౌన్ ప్లానింగ్ సిబ్బందిని, ఏఇలను నియమించుకున్నాం. అలాగే మున్సిపాల్టీల్లో అకౌంటబిలిటీ ఉండాలని డబుల్ ఎంట్రీ అకౌంటింగ్ సిస్టమ్ ప్రవేశపెట్టాం. దీని కోసం మొట్టమొదటి సారిగా ఈ రాష్ట్రంలో అకౌంటెన్సీ విభాగంలో నియామకాలు కూడా జరుపుతున్నాం. గతంలో మున్సిపల్ అకౌంట్స్ సక్రమంగా ఉండేవి కాదు. ఆ సమస్యని అధిగమించేందుకు ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు నియామక ప్రక్రియ మొదలై, ఇటీవల మొదటి విడతగా కొంత మంది అభ్యర్థులను నియమించుకోవడం, వారు విధుల్లో చేరడం కూడా జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, పై కార్యక్రమాలన్నింటిని కూడా ఏదైతే మున్సిపల్ కార్పోరేషన్ యాక్టుకు సంబంధించి బిల్ నం.12లో చూపిస్తున్నామో, దీంట్లో జిహెచ్ఎంసి, జివిఎంసి, విఎంసిలే కాకుండా మిగతా

కార్పొరేషన్‌లకు సంబంధించి యూనిఫెడ్ సర్వీస్ రూల్సును తీసుకువస్తున్నాం. అలాగే జిహెచ్‌ఎంసిలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు వచ్చినప్పుడు డ్రైనేజీలు పొంగిపోయి రోడ్ల మీదకు వస్తున్నాయి. ఎందుకంటే కొన్ని ప్రాంతాల్లో ఎప్పుడో నిర్మించినటువంటి ప్రధాన డ్రైనేజీ వ్యవస్థను మనం మార్పు చేయాల్సిన అవసరం ఉంది.

రా.9.40

మనకున్న డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుచుకోవటానికి కార్యక్రమాలు మొదలుపెట్టినా అక్కడక్కడ నాలాల మీద వుండే ఎన్‌క్రోచ్‌మెంట్ల వలన సమస్యలు వస్తున్నాయి. ఈ డ్రైనేజీల మీద అనధికారికంగా నిర్మించిన కట్టడాల వలన కొంత పనిని వేగవంతంగా ముందుకు పోనివ్వకుండా నిరోధిస్తున్నాయి. ఈ విషయం గౌరవ సభ్యులందరికీ తెలిసిందే. అన్ని పార్టీల సహకారం తీసుకుని ఇటీవలే ఈ పనులను మరింత వేగవంతం చేసేందుకు, వర్షాకాలంలో నాలాలు పొంగి పొర్లకుండా, లోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాం. ఇప్పటికే కొంతమేరకు పనుల్లో పురోగతిని సాధిస్తున్నాము. కొన్ని ప్రాంతాల్లో లీగల్ కేసులు పెండింగిలో వున్నాయి. వీటికి సంబంధించి స్టే ఆర్డర్స్‌ను తీసుకురావడం జరిగింది. వీటిని కూడా కోర్టుల్లో సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో 2011-12 సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.600 కోట్లతో కేపిటల్ వర్క్సని పూర్తి చేయడం జరిగింది. అలాగే 2012-13 సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.800 కోట్లతో కేపిటల్ వర్క్సను పూర్తి చేయడం జరిగింది. అలాగే జి.హెచ్.ఎమ్.సి. స్పెషల్ వర్క్సకి సి.ఒ.పి.-11 కింద రూ.260 కోట్లతో పనులను చేపట్టి పూర్తి చేశాము. ఇంకా చేయవలసిన పనులు వున్నాయి. కేవలం వీటితోనే కార్యక్రమాలు అయిపోయినట్టుగా కాకుండా ఎంత మేరకైనా ఖర్చు పెట్టి భాగ్యనగరంలో సరైన సౌకర్యాలని, మెరుగైన రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకోసం రోడ్లను మెరుగుపర్చటానికి ఒక వైపు చేస్తూనే వున్నాం. అధ్యక్షా తమకు తెలియని విషయం కాదు. ఈ హైదరాబాద్‌లో చాలా మెయిన్ రోడ్లు రోడ్లు మరియు భవనాల శాఖ కంట్రోల్‌లో వున్నాయి. కొన్ని రోడ్లు నేషనల్ హైవే పరిధిలో వున్నాయి. వీటిని కూడా జి.హెచ్.ఎమ్.సి. పరిధిలోకి తీసుకొచ్చి, మెయింటెనెన్స్‌ని జి.హెచ్.ఎమ్.సి. చేసే విధంగా సంబంధిత శాఖాధికారులతో చర్చిస్తున్నామని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రాష్ట్రంలో ఇంతవరకు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. ఫేజ్-1 కింద 253 ప్రాజెక్ట్సని రూ.12,000 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగింది. దీనికి సంబంధించి 145 ప్రాజెక్టలను పూర్తి చేశాం. అధ్యక్షా తమరికి కూడా తెలుసు. ఇటీవల తెనాలిలో వర్క్ ప్రోగ్రెస్‌లో కొంచెం ఇబ్బందులున్నాయన్నప్పుడు తమరి పర్యవేక్షణలో సంబంధిత అధికారులందరూ కూర్చొని వాటిని త్వరితగతిన పరిష్కరించడం జరిగింది. రైల్వే అనుమతుల కోసం తమరు కూడా ప్రయత్నం చేశారు. అలాగే ఇరిగేషన్ శాఖ అనుమతుల కోసం కూడా తమరు ప్రయత్నం చేశారు. ఇప్పుడు ఆ పనులను పూర్తి

చేసి తెనాలి పట్టణానికి నీళ్లు అందిస్తున్నామనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే మిగతా పట్టణాల్లో ఈ ప్రాజెక్ట్స్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎప్పటికప్పుడు పెద్దలు పర్సనల్‌గా సదరు విషయంలో రైల్వే మంత్రిగారిని కలవడం జరుగుతుంది. వీటన్నిటిని కూడా 2014 మార్చి నాటికి పూర్తి చేసేటట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నామని మీ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. అధ్యక్షా వాస్తవమే. ప్రభుత్వ భవనాలకి సంబంధించి టాక్స్‌లు వసూలు చేయటం లేదు, అదే వేరే చోటైతే టాక్స్‌లు కోసం పెనాల్టీలు, కోర్టు కేసులు అని. ప్రభుత్వ భవనాలకి సంబంధించిన వాటిపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని అంటున్నారు. ప్రభుత్వ భవనాలకు సంబంధించి పన్ను వసూలు ప్రతీ సంవత్సరం రూ.72 కోట్లు. దీనికి సంబంధించి బడ్జెట్ ప్రొవిజన్‌లో రూ. 40 కోట్లు చూపిస్తున్నాము. అలాగే జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. గానీ, రాజీవ్ ఆవాస్ యోజన లాంటి పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు నిధులను ఈ ప్రాజెక్ట్‌లపై పెడుతోంది. ఏదైనా ఒక స్కీమ్ జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో చేస్తున్నామంటే కేంద్రం నుంచి వచ్చే నిధులే కాకుండా లోకల్ బాడీస్‌లో ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం వాటా లోటు లేకుండా "మీకివ్వవలసిన బకాయిలు మాత్రమే ఇస్తామనే పదం " ఎక్కడా లేకుండా ఎంత మేరకు అవసరముందో దానికి రాష్ట్ర ప్రభుత్వం సపోర్ట్ చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోపర్టీస్ మీద రావలసిన బకాయిలు రూ.550 కోట్లు. వాటిని వసూలు చేసేందుకు మా అధికారులందరూ ప్రయత్నం చేస్తున్నారు. ఈ నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో కొంత మేరకు రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాము. పురాతన భవనాలకు అడిషనల్ ఫ్లోర్స్‌ను వేసుకోవద్దని మేము అనటం లేదు. దయచేసి మీరు పర్మిషన్‌కు అప్లై చేయండి. అడిషనల్ ఫ్లోర్స్‌కి పర్మిషన్ తీసుకుని, మున్సిపల్ చట్టానికి అనుగుణంగా, మేము నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా వుంటే ఖచ్చితంగా పర్మిషన్ ఇచ్చేందుకు జాప్యం లేకుండా కార్యక్రమాన్ని చేపడతాం. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తాము. దీని కోసమే సిటిజన్ చార్ట్ కార్యక్రమాన్ని జోడించడం జరిగిందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. మీరు కోర్టు కేసులు అంటున్నారు. కోర్టుల్లో ఇవన్నీ పరిష్కారమయ్యేది ఎప్పుడు? ప్రాపర్టీ టాక్స్‌లు వసూలు చేసేది ఎప్పుడని కొంత మంది గౌరవ సభ్యులు లేవనెత్తారు. సభ్యులకు తమ ద్వారా తెలియజేసేదేమంటే ప్రాపర్టీ టాక్స్ వసూళ్లను త్వరితగతిన పరిష్కరించే దిశగా ఒక ట్రిబ్యునల్ ఏర్పాటుకై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ ట్రిబ్యునల్ ద్వారా సివిల్ కోర్ట్‌లో ఏవైతే పెండింగ్‌లో వున్నాయో వాటిని త్వరితగతిన పరిష్కరించుకుని తద్వారా జరిగే జాప్యాన్ని నివారించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. లీజు విషయాలు కానివ్వండి, బి.పి.ఎస్. విషయాలు కానివ్వండి ఇవి చట్ట పరిధిలో ఎంత మేరకు వీలుందో అంత మేరకు అన్నీ అధ్యయనం చేసిన తర్వాతనే ఈ విషయాలన్నిటినీ కూడా గౌరవ సభ్యుల దృష్టికి ఈ బిల్లు ద్వారా కొన్ని విషయాలను, మరి కొన్ని విషయాలను తమ ద్వారా కూడా తెలియపరచడం జరుగుతుంది. జి.హెచ్.ఎం.సి., జి.వి.ఎం.సి, వి.ఎం.సి. కార్పోరేషన్లలో కాకుండా పని చేస్తున్న ఉద్యోగస్తులందరికి కూడా యూనిఫైడ్ సర్వీస్ తీసుకురావడం

జరిగింది, వారికి కూడా బెటర్ ప్రమోషన్లు వచ్చే విధానం ఉండాలి. వారు కూడా ఎప్పుడూ మేనేజర్ల కిందనే రిటైర్ కాకుండా కొన్ని మునిసిపాలిటీల్లో కమీషనర్లుగా పదోన్నతి పొందాలనే ఆలోచనతో, అలాగే ఒకే చోట ఉండటం వలన విషయ పరిజ్ఞానం సంపూర్ణంగా ఉండదు. ప్రదేశాలు మారుతున్నప్పుడు అక్కడ జరుగుతున్న డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ గానీ, యితర యాక్టివిటీస్‌ను గానీ యితర ప్రాంతాలకు విస్తరించడానికి బాగుంటుందనే ఆలోచనతో యూనిఫైడ్ సర్వీస్‌ను తీసుకురావడం జరిగింది. జి.హెచ్.ఎం.సి., జి.వి.ఎం.సి, వి.ఎం.సి. కార్పోరేషన్లలో మరియు మునిసిపాలిటీల్లో బిల్లు నెం. 12 ను తీసుకురావడానికి ప్రధానమైన కారణం ఇక్కడ జరుగుతున్న కొన్ని జాప్యాలు ఏవైతే వున్నాయో వాటిని అధిగమించి గత చట్టంలో ఎక్కడైతో లూప్‌హోల్స్ వున్నాయో వాటన్నిటినీ సవరించి మునిసిపాలిటీల్లోనూ, కార్పోరేషన్లలోనూ, అన్నిటిలో ఏకరీతి విధానాలు వుండేలా కొన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని చేయడం జరిగింది. దీనిని దయచేసి సభ్యులు లేవనెత్తిన అంశాలు జి.హెచ్.ఎం.సి.కి సంబంధించి కానీ, యితర ప్రాంతాలకు సంబంధించి కానీ పనులు వేగవంతం చేసే కార్యక్రమంలో కానీ, లేదా మరింత మెరుగైన పౌర సేవలు అందించే కార్యక్రమం కానీ తప్పకుండా ఈ ప్రభుత్వం చేపడుతుంది. మీరిచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటానని మనవి చేసుకుంటూ దయచేసి ఈ రెండు బిల్స్‌ని సభ్యులందరూ కూడా ఆమోదించాలని మనవి చేసుకుంటున్నాను.

SRI AHMAD BIN ABDULLAH BALALA: Speaker Sir, I would like to say a few words on Bill No.12, dealing with bringing in staff under Sub-ordinate Services. Sir, through you, my humble request to the Minister is, first, the eligible employees may be given the promotions, because, after the new policy would come into vogue, the promotion of staff will be calculated on a different footing. There is every possibility that the existing Staff may not get the required justice. Therefore, my request is that all the eligible staff, especially; those nearing the age of retirement will be given preferential promotion, before initiating the new policy.

Sir, one more thing, on which I request clarification from the Hon'ble Minsiter. Employee’s place of employment and period of working were not mentioned here. I think they should be specified as per the service rules. So, those particulars should be included. Sir, all I request the Hon'ble Minister, through you, is that justice should be done to the employees.

DR. JAYA PRAKASH NARAYAN: Sir, one simple issue. Taxes due to the Local Governments should not be shown as State’s Share to the Centrally Sponsored Schemes. మంత్రిగారూ, మేము ట్యాక్స్‌లు ఇవ్వట్లేదు కరెక్టే. వేరే రకంగా షేర్స్ ఇస్తామంటున్నాము. That is your constitutional duty. The Local Governments are also a part of Andhra Pradesh. They are part of this State. They are not in Pakistan or in some heaven. కాబట్టి సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కి మీరు ఇవ్వాల్సిన స్టేట్ షేర్‌ని ట్యాక్స్

రూపంలో ఇస్తామనడం it is absolutely Constitutionally improper thing. దీనికి అనుబంధమైన అంశం ఏమంటే అధ్యక్షా బెంగుళూరు కార్పోరేషన్‌ను చూసినట్టయితే దాదాపుగా రూ.3500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆ కార్పోరేషన్‌కి నిధులు ఇస్తుంది, over and above the local taxes are being collected. హైదరాబాద్ నగర కార్పోరేషన్ సంవత్సరానికి రూ.70 కోట్లు ఇస్తుంది. This is hardly sufficient. అందుచేత మీరు ఈ వంకలు పెట్టొద్దు. Cities are growing organisms and they need help from the Government.

రా.9.50

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, ప్రస్తుతం ఉన్నటువంటి సిబ్బందికి పదోన్నతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని నేననుకుంటున్నాను. శ్రీ బలాల చేసిన సూచనలను తప్పకుండా పరిశీలించి ఎక్కడా కూడా అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోబడతాయి. రెండవది, మునిసిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం తరపునే కాకుండా, అవసరమున్నచోట రాష్ట్ర ప్రభుత్వం కూడా ఖచ్చితముగా సహకారం అందిస్తూనే ఉంది. జలమండలికి అవసరమున్న డబ్బులు ఇస్తూనే ఉన్నాము. మునిసిపాలిటీల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కూడా వెనకడుగు వేయడం లేదు. JNNURM కు సంబంధించి రూ.4,500 కోట్లు గ్రాంటు ఇవ్వడం జరిగితే, అందులో GHMC కి రూ.2000 కోట్లు, Water Board కు రూ.2000 కోట్లు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైనచోట, అవసరమైనంత మేరకు ఖచ్చితంగా ముందుండి బాధ్యతను తీసుకుంటుంది. లోకల్ బాడీస్‌లో అన్ని అధికారాలను ధారాదత్తం చేసినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం తన యొక్క కార్యక్రమాలలో హైదరాబాద్, ఇతర మునిసిపాలిటీలలో అభివృద్ధి చర్యలకు సంబంధించి డా.జయ ప్రకాష్ నారాయణ్ గారు చేసిన సూచనలు ఖచ్చితంగా పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. We will try to rise up to the occasion.

MR. SPEAKER: Now, I will take up the bills for Consideration.

Now, the question is:

“That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2012 (LA Bill No.12 of 2012) be taken into Consideration.”

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER: Now, I will put the Clauses to vote.

“There are no amendments to Clauses-2 to 7, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"Clauses-2 to 7, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 to 7, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I request the Minister to move the Bill for Passing.

SRI M MAHEEDHAR REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2012 (LA Bill No. 12 of 2012) be Passed."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2012 (LA Bill No. 12 of 2012) be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed

Mr. SPEAKER : Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2013 (LA BILL No. 4 of 2013) be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Considered.

MR. SPEAKER: Now, I will put the Clauses to vote.

"There are no amendments to Clause-2, Clause-1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the question is:

"Clause-2, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I will ask the Minister to move the Bill for Passing.

Sri M MAHEEDHAR REDDY: Sir, I beg to move:

“That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2013 (LA BILL No. 4 of 2013) be Passed.”

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2013 (LA BILL No.4 of 2013) be Passed.”

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2013, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తి సాధకుల నమోదు (సవరణ) బిల్లు

**(ఎల్.ఎ.బిల్లు నెం.5/2013) (ఆమోదించబడినది)**

MR. SPEAKER: Now, I request the Minister for Medical Education to move LA Bill No. 5 of 2013.

SRI KONDRU MURALI MOHAN: Sir, I beg to move:

“That the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2013, (LA BILL No.5 of 2013) be taken into Consideration.”

MR. SPEAKER: Motion moved. Now, discussion on the Bill. I request the Minister for Medical Education to explain the salient features of the Bill.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, ఇది చాలా చిన్న సవరణ. మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఎంబిబిఎస్ తరువాత ఒక సంవత్సరం రూరల్ మెడికల్ సర్వీసెస్ చేసిన వారు మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హులు. అలాగే PG and Super Specialty పొందిన వారు ఒక సంవత్సరం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేసినచో వారు కూడా రిజిస్ట్రేషన్‌కు అర్హులు. విదేశాలలో డిగ్రీ పొందిన వారు ఆంధ్రప్రదేశ్‌లో internship పొందుటకు A.P. Medical Council లో Provisional

Registration పొందాలి. Indian Medical Council Act, 1956లోని Schedule-1 క్రింద వచ్చే medical qualification పొందినవారు ఆంధ్రప్రదేశ్‌లో approved institutions లో ఉద్యోగం చేయుటకు Provisional Medical Registration పొందాలి. విదేశాలలో డిగ్రీ పొంది ఆంధ్రప్రదేశ్‌లో provisional registration-ship పూర్తి చేసిన వారు IMC Act ప్రకారం schedule-1 లో ఉండి provisional registration లో ఉండి employment period పూర్తి చేసిన వారు permanent registration కు అర్హులు అవుతారు.

అధ్యక్షా, అర్హతలేని వైద్యులు, ఆధునిక వైద్య విధానాలు, శాస్త్రీయ విధానాలతో సంబంధంలేని డాక్టర్లు, అట్టి ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, సంస్థలను inspect చేయుటకు, ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులతో ఒక కమిటీ వేయుటకు ప్రభుత్వం అనుమతిస్తుంది. అనైతిక చర్యలకు పాల్పడి Council Registration నుండి తొలగింప బడిన వైద్యులు ప్రాక్టీస్ కొనసాగించినట్లైతే అట్టివారి ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, సంస్థలను inspect చేయుటకు, కమిటీలు వేయుటకు కౌన్సిల్‌ను ప్రభుత్వ అనుమతిస్తుంది.

**(గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

అధ్యక్షా, మన రాష్ట్రంలో 1709 PHC లు, 309 CHC లు, 94 ఏరియా ఆసుపత్రులు, డిఎంఇ క్రింద 11 గవర్నమెంట్ కాలేజెస్, 4 రిమ్స్ మొదలగు వాటన్నింటినీ ప్రభుత్వం నిర్వహిస్తుంది. రాష్ట్రంలో 45,972 total bed strength ఉంది. 10,361 మంది డాక్టర్స్ ఉన్నప్పటికీ చాలా కొరత ఉంది. UG, PG, Super Speciality చేసిన డాక్టర్లు ఒక సంవత్సరం పాటు గ్రామీణ ప్రాంతాల్లో పని చేయాలని ఈ సవరణను తీసుకు రావడం జరుగుతోంది. దీనివల్ల వైద్యులు అందుబాటులోనికి వచ్చి రాష్ట్రంలో ప్రజలందరికీ కూడా తప్పనిసరిగా వైద్యం అందే పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశము. గౌరవ సభ్యులందరూ ఈ బిల్లును ఆమోదించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఉగ్ర నరసింహా రెడ్డి (కనిగిరి)ః థ్యాంక్యూ సర్. రూరల్ మెడికల్ సర్వీస్ గురించి తీసుకున్న నిర్ణయాన్ని మేమందరం స్వాగతిస్తున్నాము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం మొదలగు వాటికి ఎక్కువగా డబ్బులు ఖర్చు పెడుతూ ఉన్నాయి. కానీ, డాక్టర్లకు ఖర్చు పెట్టే విషయంలో చిన్న చూపు చూడడం జరుగుతోంది. ఎంబిబిఎస్ పూర్తి చేసే సరికి వారికి 25 సంవత్సరాల వయస్సు, పిజి పూర్తి చేసే సరికి 30 సంవత్సరాల వయస్సు రావడంతో పాటు, ఎక్కువగా డబ్బు ఖర్చవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లు తప్పనిసరిగా అవసరం. ఏ విధంగానైతే మిలటరీకి రాయితీలు ఇస్తున్నామో, అదే విధంగా

డాక్టర్లకు కూడా incentives ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడాన్ని ప్రోత్సహించాలి. ఒక్క డాక్టరును తయారుచేయడానికి ప్రభుత్వం సుమారు రూ.25 లక్షల వరకూ ఖర్చు పెడుతూ, డాక్టర్ల జీతాల విషయంలో మాత్రం తక్కువ మోతాదులో ఇస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా క్రొత్తగా వచ్చే పి.జి. పూర్తి చేసిన డాక్టర్లను పట్టణ, నగర ప్రాంతాల్లో ఉన్న PHC, CHC లలో నియమించాలని కోరుకుంటూ ఈ సవరణకు మేమందరం మద్దతు తెలుపుతున్నాము.

రా.10.00

డాక్టర్ జయప్రకాశ్ నారాయణః అధ్యక్షా, మంచి ఉద్దేశంతో బిల్లును ఆహ్వానిస్తున్నాం. కేవలం మూడు సూచనలు చేయదలచాను. మొదటిది, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా విద్యార్థులు బలమైన పోటీతో ఆరున్నర సంవత్సరాల మెడిసిన్ చేస్తున్నప్పుడు కూడా తల్లిదండ్రుల మీద ఆధారపడడం బాగుండదు. రెమ్యునరేషన్ సౌకర్యంగా ఉంచండి. మెడికల్ కళాశాల ప్రిన్సిపాళ్ళకు, హాస్పిటల్ సూపరింటెండెంట్లకు రూ.25,000/-, రూ.30,000/- జీతం ఇస్తున్నారు, ఇంతకంటే సిగ్గుచేటు లేదు. ఇది ఈ మధ్య కాలంలో పెరిగింది. కాబట్టి సౌకర్యవంతమైన రెమ్యునరేషన్ ఇస్తే వారి నుంచి మంచి సేవలు పొందవచ్చు. ప్రతి సంవత్సరం 5500 మంది అండర్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి హౌస్ సర్జన్‌లు వస్తారు. 1700 పీహెచ్‌సీలు ఉన్నాయి, వారందరూ గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయాలు అందించడం కోసం ఒక్కొక్క పీహెచ్‌సీలను ఇద్దరు చొప్పున పంపినా 3400 మంది సరిపోతారు. మిగిలిన వారిని దయచేసి సీహెచ్‌సీలలోను, ఏరియా హాస్పిటల్స్‌లోను, ఆరు నెలలు పిహెచ్‌సిల్లోను, ఆరు నెలలు సిహెచ్‌సీలలోను పెడితే నిజంగా ఉపయోగముంటుంది. చివరిది, ఈ రోజులల్లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌కు చాలా గిరాకీ ఉంది, ఇబ్బంది కూడా ఉన్నది. దీనికి అక్రమంగా గాని, సక్రమంగా గాని ప్రయివేట్ కాలేజీలు ఒక కోటి, కోటిన్నర రూపాయలు అడుగుతున్నారు. అండర్ గ్రాడ్యుయేషన్ చేసినపుడు ఒక స్పెషలైజేషన్ చేసే అవకాశం ఉండాలి. దానికి పీజీ సీటు కాకుండా విదేశాలల్లో బ్రిటన్ లాంటి దేశాలల్లో ఫెలోషిప్‌కు ఏర్పాటు చేశారు. అక్కడ ఎంట్రన్స్, అడ్మిషన్లు కూడా లేవు. అక్రెడిటేషన్ హాస్పిటలలో ఎఫ్ఆర్‌సీపి, ఎఫ్ఆర్‌సీఎస్ మూడు నాలుగేళ్ళు పనిచేస్తే పరీక్ష రాయవచ్చు. మన దేశంలో కూడా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు డిఎన్‌బీని ఏర్పాటు చేసారు. ఈ పరీక్ష పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌కు సమానమైనప్పటికీ సరైన గుర్తింపు, గౌరవం ఇవ్వడం లేదు. డిఎన్‌బీలో శిక్షణ పొందిన వారు మామూలు పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ కన్నా మంచి ప్రమాణం, నైపుణ్యం కలవారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పరపతిని ఉపయోగించి, మెడికల్ కౌన్సిల్ మీద ఒత్తిడి తీసుకొని వచ్చి డిఎన్‌బీ సిస్టమ్‌లో అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన, అర్హత, ఆసక్తి ఉన్న వారికి కూడా అవకాశం ఉండేటట్లు పరిస్థితిని ప్రతి ఒక్కరికీ కల్పించి అమలు చేస్తే పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌కు గిరాకీ తగ్గుతుంది. ఒకసారి మెడిసిన్‌లో చేరినవారు మంచి ప్రమాణాలతో విద్యనభ్యసిస్తారు. వారు వైద్యులుగా ప్రజలకు మంచి సేవలు చేస్తారని ఆశిస్తూ ఈ బిల్లును స్వాగతిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! یہ ایک بہت اچھی بات ہے کہ آج آپ ڈاکٹرس کا registration تو کر رہے ہیں، لیکن qualified Doctors صرف cities اور towns میں دکھائی دیتے ہیں۔ آپ اگر یہاں سے ہٹ کر villages اور rural areas میں چلے جائیں تو وہاں پر زیادہ تر RMPs دکھائی دیتے ہیں، ان کو کوئی check نہیں کر رہا ہے۔ آپ ان کا بھی registration کیجئے، ان کا knowledge بھی check کیجئے۔ وہ بغیر کسی knowledge کے villages میں علاج کر رہے ہیں، ان کی لاپرواہی کی وجہ سے کئی غریب لوگوں کی زندگیاں خطرہ میں پڑ رہی ہیں۔ آپ ڈاکٹرس کا registration کر رہے ہیں، اچھی بات ہے، ساتھ ہی ساتھ rural areas اور villages میں جو RMPs بیٹھ کر ڈاکٹرس کی ذمہ داری نبھا رہے ہیں، آپ چیک کیجئے کہ آیا ان کو proper knowledge بھی ہے یا نہیں، یا وہ ویسے ہی خالی مریضوں کا علاج کر رہے ہیں۔ صاحب! آج گورنمنٹ ڈاکٹرس کا تو یہ حال ہو گیا ہے کہ وہ سرکاری دواخانوں سے زیادہ private practice میں interested ہیں، تو اس پر بھی آپ پابندی لگائیے کہ جو گورنمنٹ ڈاکٹرس ہیں، وہ private practice نہیں کرنا۔ اس کے ساتھ ہی ساتھ سرکاری دواخانوں میں آپ medical staff اور Government Doctors کی attendance کو bio-metric کیجئے، وہ بھی آپ اس میں شامل کیجئے، کیونکہ وہ لوگ جب چاہے، آ رہے ہیں، اور جب چاہے چلے جا رہے ہیں، اس پر بھی عمل آوری ہونا چاہئے، یہ ہمارا suggestion ہیں، شکریہ۔

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, గౌరవసభ్యులందరూ కూడా ఈ బిల్లును ఆమోదిస్తున్నారు. ముఖ్యంగా ఈ బిల్లు సవరణ తీసుకోరావడానికి, మన రాష్ట్ర జనాభా 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు, కానీ వైద్యులు 80 శాతం మంది పట్టణాలలో ఉంటున్నారు. దీనివల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. దీని దృష్ట్యా ఈ సవరణను తీసుకురావడం జరిగింది. గౌరవసభ్యులు శ్రీ ఉగ్ర నరసింహా రెడ్డి గారు, డాక్టర్ జయప్రకాశ్ నారాయణ గారు, శ్రీ బలాల గారు చెప్పిన విధంగా ప్రోత్సాహకాల గురించి మరొకసారి ఆలోచిస్తాము. గౌరవ సభ్యులు శ్రీ బలాల గారు కోరిన విధంగా అన్ని పిహెచ్‌సీ, వైద్యశాలల్లో హాజరు నమోదుకు బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టమని అధికారులను ఆదేశించాము. వారు ఆ పనిలో ఉన్నారు. అలాగే రెమ్యునరేషన్లు పెంచడానికి నిర్ణయం తీసుకుంటాము. గౌరవసభ్యులు ఇచ్చిన అన్ని సలహాలను స్వీకరిస్తామని గౌరవసభ్యులను తెలియజేసుకుంటూ ఈ సవరణ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Now the question is:

"That the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2013 (LA Bill No. 5 of 2013) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2-6, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2-6, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2-6, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONDRU MURALI MOHAN (MINISTER FOR MEDICAL EDUCATION) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2013 (LA Bill No. 5 of 2013) be passed".

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2013 (LA Bill No. 5 of 2013) be passed"

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**2013, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల మరియు అనుసూచిత జాతుల కమీషన్ (సవరణ) బిల్లు**

**(ఎల్.ఎ.బిల్లు నెం.10/2013)**

**మరియు**

**2013, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జాతుల కమీషన్ బిల్లు**

**(ఆమోదించబడినవి)**

MR.DEPUTY SPEAKER: Let us club the two bills, The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2013 and The Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013.

SRI P.BALARAJU (MINISTER FOR TRIBAL WELFARE): Sir, I beg to move:

“That The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2013 be taken into consideration.”

MR.DEPUTY SPEAKER: Motion moved.

SRI P.BALARAJU (MINISTER FOR TRIBAL WELFARE): Sir, I beg to move:

“That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. I request the Hon’ble Minister to explain salient features of the Bills.

శ్రీ పి. బాలరాజుః అధ్యక్షా, రాష్ట్రంలో సుమారుగా 59 లక్షల మంది గిరిజనుల కోరికను గౌరవ ముఖ్యమంత్రి గారు అనతికాలంలోనే ప్రత్యేకంగా షెడ్యూలు తెగల వారి కోసం 2003 ఎస్‌సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపి ఈ నిర్ణయం తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవసభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సవరణ బిల్లులో షెడ్యూలు తెగల కోసం ప్రత్యేకంగా కమీషన్‌ను ఏర్పాటు చేయడం వలన, ఆదిమ గిరిజనుల హక్కులను కాపాడడానికి, ప్రత్యేక కమీషన్ ద్వారా వారికి రక్షణ కలగజేయడానికి ఈ కమీషన్ ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేస్తున్నాను.

రా.10.10

10.3.2010న 102వ ట్రైబల్ అడ్వైజరీ కమీషన్ సమావేశాల్లో విడిగా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి సదరు నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగింది. కమీషన్‌కి సివిల్ కోర్ట్‌కి ఉన్నటువంటి అధికారాలు పూర్తిగా ఉంటాయి. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల నుండి సమాచారాన్ని తెప్పించుకొని వారిని ప్రశ్నించే అధికారం ఈ కమీషన్‌కి ఉంటుంది. ఈ కమీషన్‌లో ఒక సమర్థవంతమైన గిరిజనుడిని అధ్యక్షుడిగా నియమించే అవకాశం ఉంది. కమీషన్ ఛైర్మన్‌తోబాటు ఐదుగురు సభ్యులను నియమించే అవకాశం ఇందులో పొందుపరచడం జరిగింది. ప్రత్యేకించి ఐదుగురిలో, ఇద్దరు మహిళలను ఎంపిక చేయడం, పిటిజి తెగల నుండి ఒకరిని, మైదాన ప్రాంతం నుండి ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుంది. షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగం కల్పించిన రక్షణ విషయంలో పర్యవేక్షణ , అందుకు సంబంధించి ప్రశ్నించే అధికారాలు ఈ కమీషన్ కలిగి ఉంటాయి. గిరిజనుల హక్కుల రక్షణకి భంగం కలిగించే ఏ నిర్ణయమయినా విచారణ జరిపి తగు చర్యలు తీసుకొనే అధికారం ఈ కమీషన్‌కి ఉంటాయి. ఎక్కడయినా, గిరిజనుల హక్కులకు, వారి రక్షణకి భంగం వాటిల్లితే ఆ విషయాన్ని అధ్యయనం చేసే అధికారం కూడా ఈ కమీషన్‌కి ఉంటుంది. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు సంబంధించిన సర్వ హక్కులు, అటవి ఉత్పత్తుల విషయంలో సదరు భూములకు కూడా రక్షణ కల్పించే విషయంలో ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకొనే పూర్తి స్థాయి అధికారాలు ఈ

కమీషన్‌కి ఉంటాయి. ఈ శాసన సభలో ఈ కమీషన్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికి అవకాశం కలిగింది. చారిత్రాత్మకమైన చట్టాన్ని తయారుచేయడంలో గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించాలని కోరుతున్నాను. బంగారు తల్లిలాంటి గొప్ప చట్టం, తీసుకురావడం జరిగింది. ప్రత్యేకించి ఎస్‌టి కమీషన్‌ను విడిగా ఏర్పాటు చేయడానికి చట్టం తీసుకువచ్చినందుకుగాను రాష్ట్రంలోని యావత్ గిరిజనుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలను గౌరవ ముఖ్యమంత్రిగారికి సభ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ చట్టం వల్ల ప్రత్యేకించి ఆదివాసి గిరిజనుల కోసం కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు సహకరించిన గౌరవసభ్యులందరికి ప్రత్యేకించి మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎస్‌టి కమీషన్‌ని ఏర్పాటు చేయడానికి తీసుకొన్న బిల్లును ఆమోదిస్తారని తమ ద్వారా సభ్యులందరికి తెలియచేస్తున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! آج ایس سی، ایس ٹی کمشنریٹ کے لئے جو بل لایا گیا، ہم اس کا خیرمقدم کرتے ہیں، لیکن ساتھ ہی ساتھ آج پھر ایک بار حکومت کی نیت پر سوالیہ نشان پیدا ہو چکا ہے، کیونکہ گزشتہ جب ایس سی، ایس ٹی سب پلان بل آیا تھا تب محترم چیف منسٹر صاحب نے Minorities Commissionerate کا اعلان کیا تھا۔ Minorities Commissionerate کا صرف اعلان کیا گیا، لیکن اس کے بعد اس کے اندر کسی قسم کی کوئی پیش رفت نہیں ہوئی۔ صاحب! جب آپ یہ جانتے ہیں کہ ایس سیز اور ایس ٹیز کے ساتھ ناانصافیاں ہوئی ہیں، اور ان کو ان چیزوں کی ضرورت ہے، اس کو تسلیم کرتے ہوئے آپ ایس سی، ایس ٹی سب پلان لے کر آئے۔ تو ہمارا مطالبہ یہ تھا کہ ساتھ ہی ساتھ بی سیز سب پلان اور Minorities Sub Plan بھی لایا جائے۔ تو چیف منسٹر صاحب نے اس وقت Minorities Commissionerate کا اعلان تو کر دیا تھا۔ آپ آج اگر وہی seriousness اقلیتی کمشنریٹ کے تعلق سے بھی دکھاتے تو آج Minorities Commissionerate کا بھی بل لے کر آ سکتے تھے۔ Minorities Commissionerate کو آج تک کوئی بلڈنگ provide نہیں کی گئی، آج تک اس کے لئے اسٹاف نہیں دیا گیا، صرف deputation کے اوپر ادھر سے ادھر آفسرس کو ڈالا جا رہا ہے۔ ہم یہ کہہ رہے ہیں کہ ہم اس بل کا خیرمقدم کرتے ہیں، لیکن ساتھ ہی ساتھ اقلیتوں کے لئے بھی یہی سنجیدگی ہونی چاہئے، جبکہ یہی seriousness اقلیتوں کے لئے نہیں ہے۔ تو میں آپ کے ذریعہ سی ایم صاحب سے اور حکومت سے یہ کہنا چاہوں گا کہ یہ seriousness اقلیتوں کے تعلق سے بھی دکھا کر یہاں پر نئے recruitments کے لئے احکامات جاری کیجئے اور ایک نئی بلڈنگ دیجئے اور deputation پر اسٹاف مت دیجئے۔ اگر آپ ایسا کریں تو یہ آپ کی طرف سے صحیح انصاف ہوگا، اور صحیح justice ہوگی۔

جناب سید محمد احمد اللہ (Sri Syed Mohammad Ahamadullah): صاحب! 1977ء سے Minorities Commissionerate کی فائل running تھی۔ ہمارے great Chief Minister saheb نے announcement کیا، announcement کرکے آفس allotment کر دیا۔ Minorities Commissionerate کا کام چل رہا ہے۔ اس کے لئے 69 posts منظور کئے گئے، مزید اور تھوڑے posts آنے والے ہیں۔ ہمارے بلعلہ صاحب کو معلوم نہیں ہے۔ آج تک کسی چیف منسٹر نے اقلیتوں کے لئے 1,027 کروڑ روپئے کا بجٹ نہیں دیا جو ہمارے great Chief Minister saheb نے اب دیا ہے۔ کمشنریٹ کا کام چل رہا ہے، ایک ہفتہ یا دس دن میں وہاں پر سب appointments ہو جائیں گے۔ کرن کمار ریڈی صاحب جو بات بولتے ہیں، کرکے دکھانے والے great Chief Minister ہیں۔

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): صاحب! آپ دیکھئے، صرف سی ایم صاحب کی تعریف کرنے سے کچھ ہونے والا نہیں ہے۔ چیف منسٹر صاحب کو بولنے دیجئے، recruitment orders دئے جانے والے ہیں، یہ بات چیف منسٹر صاحب کو بولنا چاہئے۔ منسٹر صاحب کو اقلیتوں کے بارے میں کچھ نہیں معلوم، وہ صرف سی ایم صاحب کی زیادہ تعریف کرتے ہیں، اس سے کچھ حاصل ہونے والا نہیں ہے۔

جناب این کرن کمار ریڈی (Sri N.Kiran Kumar Reddy): Minorities Commissionerate ابھی existing ہے، operational ہے۔ وہاں پر صرف posts کو fill up کیا جانا ہے۔ آفسرس کے appointments جلدی کئے جائیں گے۔ اس سے پہلے صرف ایس سیز اور ایس ٹیز کے بارے میں بات کی جا رہی تھی۔ اب ایس سیز اور ایس ٹیز کے لئے علحدہ کمشنریٹ کا قیام عمل میں آرہا ہے، اور جہاں تک Minorities Commissionerate کی بات ہے، تو وہ already existing اور functioning ہے۔

శ్రీ పి. బాలరాజు ః అధ్యక్షా, ఇటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు ఎన్నోసార్లు గుర్తు చేసుకునే విధంగా ఉంటాయి. మరొకసారి ఈ ప్రత్యేకమైన ఎస్‌టి కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి దోహదపడిన గౌరవ సభ్యులందరికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2013 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2-7, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2-7, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2-7, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P.BALARAJU (MINISTER FOR TRIBAL WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2013 be passed".

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2013 be passed".

(PAUSE)

. The motion was adopted and the Bill was passed.

MR.DEPUTY SPEAKER: Now, the question is:
"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2-8, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2-8, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2-8, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

రా.10.20

SRI P.BALARAJU (MINISTER FOR TRIBAL WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013 be passed".

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Tribes Bill, 2013 be passed".

(PAUSE)

. The motion was adopted and the Bill was passed.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 10.22 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 20th June, 2013 )